


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-5-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 108 పేజీలు: 10+4 వెల: 6.50


అమ్మ చావులో.. ఆస్తి పంచాయితీ

కెఎ పాల్‌పై చీటింగ్ కేసు నమోదు

6లో

డిల్లీ లిక్కర్ స్కాంలో

# కుట్రదారు కేజ్రీవాల్



## ఆమ్ ఆద్మీపార్టీని కూడా నిందితునిగా చేర్చిన ఇడి

## రౌస్ అవెన్యూ కోర్టులో ఎనిమిదవ ఛార్జిషీట్ దాఖలు

**న్యూఢిల్లీ, మే 17:** ప్రకంపనలు సృష్టిస్తున్న ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆమ్ ఆద్మీపార్టీని నిందితునిగా చేరుస్తూ ఛార్జిషీటును దాఖలుచేసారు. ఇప్పటివరకూ ఈ కేసులో 18 మందిని అరెస్టు చేసిన ఇడి ఎనిమిదవ ఛార్జిషీటను దాఖలు చేసింది. అంతేకాకుండా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను లిక్కర్‌కేసులో మొదటి నిందితునిగా చేరుస్తూ ఛార్జిషీట్‌లో పేర్కొంది. మనీలాండరింగ్ నిరోధక చట్టం సెక్షన్లకింద నిందితుడిపై అభియోగాలు నమోదుకు తమకు ఆధారాలున్నాయన్నారు. 55 ఏళ్ల కేజ్రీవాల్‌ను గత మార్చి 21వ తేదీన ఆయన అధికారిక నివాసంనుంచే అరెస్టుచేసింది. జైలులో ఉన్న కేజ్రీవాల్‌కు తాత్కాలికబెయిల్ మంజూరయింది. గతవారంలోనే ఇదే తరహా ఫిర్యాదును ఏజెన్సీ అధికారులు బిఆర్ఎస్ నేత, తెలంగాణ మాజీ సిఎం కెచంద్రశేఖరరావుకుమార్తె కె కవిత మరో నలుగురిపై దాఖలుచేసింది. ఈకేసులో ఢిల్లీ సిఎం కింగ్‌పిన్‌గా ఉన్నారని, కీలక కుట్రదారు దని ఇడి వాదిస్తోంది. ఢిల్లీ మంత్రులు, ఆప్‌నేతలు, ఇతర వ్యక్తులతో కుమ్మక్క >>2

# 'మాఫీ' విధివిధానాలు రెడీ!

## ఆగస్టు 15కల్లా రైతు రుణమాఫీ చేసేందుకు నిర్దిష్ట చర్యలు

## రాష్ట్ర ఆదాయం, వనరుల పెంపుపై కసరత్తు

## మేడిగడ్డ, అన్నారం మరమ్మతులపై చర్చ

## రాష్ట్ర కేబినెట్ నేడు భేటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే17:** రాష్ట్ర కేబినెట్ సమావేశం శనివారం సచివాలయంలో జరగనుంది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. ప్రభుత్వ శాఖలు వివిధ అంశాలపై వివరాలను అధికారులు సిద్ధం చేస్తున్నాయి. సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి పదేళ్లు పూర్తి కానున్నందున పునర్విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలపై చర్చించనున్నారు. పునర్విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10లోని వందకు పైగా ఆస్తుల విభజన అంశాలతో పాటు హైదరాబాద్‌లో ఏపికి కేటాయించిన భవనాల స్వాధీనం,బకాయిల వివాదాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. వీటికి సంబంధించిన వివరాలతో నివేదిక తయారు చేస్తున్న ఆర్థిక శాఖ శనివారంనాడు కేబినెట్ ముందు పెట్టనుంది. ఏపీతో చర్చించేందుకు కమిటీ ఏర్పాటు చేసి కొన్ని అంశాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. విభజన చట్టంలోని హెడ్ క్వార్టర్స్ అనే పదానికి రెండు రాష్ట్రాలు భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కేవలం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని మాత్రమే హెడ్ క్వార్టర్స్‌గా పరిగణించాలని తెలంగాణ అంటుండగా.... హైదరాబాద్‌లోని సదరు కార్పొరేషన్ అన్ని కార్యాలయాలు, భవనాలను హెడ్ క్వార్టర్స్‌గా పరిగణించాలని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. ఈ వివాదాన్ని ముగించేందుకు కేంద్ర ప్రభుత్వం హెడ్ క్వార్టర్స్ అన్న పదానికి స్పష్టతనిస్తూ తెలంగాణ వాదనను సమర్థించగా, ఏపీ దీన్ని అంగీకరించలేదు. ఇలా రెండు రాష్ట్రాల మధ్య వివిధ అంశాలకు సంబంధించిన భిన్నమైన అభిప్రాయాలు ఉండటంతో అవి అపరిష్కృతంగానే ఉండిపోయాయి. వీటిపైనే శనివారం జరగనున్న భేటీలో చర్చించనున్నారు.

**రైతు రుణమాఫీపై స్పెషల్ ఫోకస్..**

రైతు రుణమాఫీపై కూడా మంత్రి మండలి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఇటీవల ఎన్నికల సందర్భంలో ప్రజలకు హామీ ఇచ్చినందున, ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేసి తీరాల్సి ఉందేనని సిఎం చెబుతున్న నేపథ్యంలో దాని కోసం నిధుల సమీకరణ,ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై మంత్రి >>2



## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దండె విఠల్‌కు

# సుప్రీంలో ఊరట

## ఎన్నిక చెల్లదన్న హైకోర్టు తీర్పుపై స్టే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మే17:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దండె విఠల్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఎమ్మెల్సీగా ఆయన ఎన్నిక చెల్లదని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. పిటీషన్‌పై విచారణను జూలైకి వాయిదా వేసింది. ఆదిలాబాద్ స్థానిక సంస్థల నియోజక వర్గం నుంచి బిఆర్ఎస్ ఎమ్మెల్సీగా 2022లో దండె విఠల్ ఎన్నికయ్యారు. అయితే, తాను నామినేషన్ ఉపసంహరించుకో లేదని, తనసంతకాల ఫోర్జరీచేశారని కాంగ్రెస్ >>2

## జూరాలకు నీరు

# విడుదల చేసిన కర్ణాటక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే17:** ఎండాకాలంలో జూరాల ప్రాజెక్టులో నీరు లేకపోవడంతో అక్కడి ప్రజలు సాగు,తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తితో కర్ణాటక ప్రభుత్వం నీటిని విడుదల చేసింది. నారాయణపూర్ డ్యాం నుంచి నీటిని విడుదల చేయడానికి కర్ణాటక ప్రభుత్వం ముందుకు వచ్చింది. దీంతో నారాయణపూర్ డ్యాం నుంచి నీటిని విడుదల చేసింది. ప్రస్తుతం 1.9 టిఎంసీల నీరు జూరాల ప్రాజెక్టుకు చేరుకుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు నీటి కొరత ఏర్పడింది. >>2

# వేసవి వానకు రైతు విలవిల



అకాల వర్షంతో హుస్నాబాద్ మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యం

## కల్లాల్లో నానిపోయిన వరి

## కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోతున్న ధాన్యం

## ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్

## పలు జిల్లాల్లో రోడ్డెక్కుతున్న అన్నదాతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే17:** ఈదురు గాలులతో కూడిన వానలకు పొలంలో చేతికొచ్చే దశలో ఉన్న వరిపైరు నేలవాలింది. కొనుగోళ్ల కేంద్రాల్లో అమ్మకానికి తెచ్చిన ధాన్యం తడిసి ముద్దయింది. అకాల వర్షాలు రైతులకు కన్నీళ్లు మిగిల్చాయి. ఆరుగాలం కష్టం వరద పాలైందని అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేయాలంటూ పలు ప్రాంతాల్లో రైతులు రోడెక్కి నిరసన తెలిపారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ధాన్యం తడిసి ముద్దయింది. రెండువేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉందని తేమ పేరుతో నిర్వాహకులు కొర్రీలు పెడుతున్నారని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం కనికరించి కొనుగోళ్ల తొందరగా పూర్తి చేయాలని వేడుకుంటున్నారు.

పెద్దపల్లి జిల్లా మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లో ధాన్యం నీళ్లలో తడిసపోయింది. రైతులు కవర్లుకప్పినప్పటికీ లాభం లేకుండా పోయింది. తడిసిన ధాన్యాన్ని తరుగు, కోత లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ధాన్యం వెంటనే కొనాలనే డిమాండ్‌తో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరులో రైతులు రాస్తారోకో నిర్వహించారు. రాకపోకలకు గంటలపాటు అంతరాయం కలిగింది. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా రామాయంపేటలో రైతులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. నెల రోజులవుతున్నా వడ్లుకొనే నాథుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాస్తా రోకోతో >>2

~~TS~~ - TG

# టిఎస్ కాదు.. టిజి

## ఇక అన్ని ఆధికారిక వ్యవహారాలకు అదే

## టిజిపిఎస్సీ, టిజిఆర్టీసిగా మార్పు చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం, ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే17:** తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు వాహనాల రిజిస్ట్రేషన్‌కు మాత్రమే పరిమితమైన టిజి నిబంధన ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆధికారిక వ్యవహారాలకూ వర్తింపజేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణం ఇది అమల్లోకి వస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపైన టిఎస్ అబ్రివేషన్ స్థానంలో అధికారికంగా టిజి అని మార్చుకునేలా మే 31వ తేదీని డెడ్‌లైన్‌గా విధించారు. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటికీ ఇది వర్తిస్తుందని ఆమె స్పష్టం చేశారు. వెబ్‌సైట్లతో పాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు,రిపోర్టులలో ఇకపైన 'టిజి' పదాన్నే(అబ్రివేషన్) వినియోగించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం టిజి అనే అబ్రివేషన్‌ను అధికారికంగా గుర్తించడంతో ఈ మార్పును అన్ని విభాగాలుగా అమల్లోకి తెచ్చేలా ఆయా డిపార్ట్‌మెంట్ల కార్యదర్శులు, హెచ్‌ఓడీలు పర్యవేక్షించాలని సిఎస్ పేర్కొన్నారు. 'టిజి' అనే అబ్రివేషన్‌ను ఇకపైన అధికారికంగా వినియోగించాలని,రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి కలిగిన (అటానమస్) సంస్థలు ఈ మార్పును కార్యాచరణలో పెట్టాలని ఆదేశించారు. అధికారులు వాడే లెటర్‌హెడ్స్, రిపోర్టులు, నోటిఫికేషన్లు,నేమ్ బోర్డులు,వెబ్‌సైట్‌లు, ఇతర అన్ని రకాల వినియోగంలో ఈ మార్పును చేపట్టాలని స్పష్టం చేశారు. దీంతో ఇప్పటి వరకూ టిఎస్పిఎస్సీ (తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్),టిఎస్ ఆర్టీసి (తెలంగాణస్టేట్ ఆర్టీసీ) తదితర పేర్లతో కొనసాగుతున్న సంస్థలు ఇకపైన టిజిపిఎస్సీ, టిజిఆర్టీసి అనే తీరులో మార్చుకోవాల్సి ఉంటుంది.

ప్రభుత్వంలో వివిధ శాఖలు,విభాగాల మధ్య జరిగే అంతర్గత కరస్పాండెన్స్(ఉత్తర ప్రత్యుత్తరాలు)తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారంలోనూ 'టిజి' అనే అబ్రివేషన్‌నే వినియోగించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖలు,విభాగాలు ఈ మార్పులు చేపట్టిన అంశంపై ఆయా శాఖల కార్యదర్శులు ఈనెల 31వ తేదీ కల్లా జిఎడి జాయింట్‌సెక్రటరీ(కోఆర్డినేషన్)కు రాత >>2

# 'ఆర్ఆర్ఆర్'కు కేంద్రం నుంచి రూ. 363.43 కోట్లు



## యుటిలిటి ఛార్జీలు చెల్లించడానికి సుముఖం

## గత ప్రభుత్వ నిర్వాకంవల్లే నిర్మాణంలో జాప్యం: మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, మే 17,ప్రభాతవార్త:** రీజినల్ రింగ్ రోడ్ యుటిలిటి చార్జీలు రూ. 363కోట్లు చెలించడానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రవాణశాఖ మంత్రి నితిన్ గడ్కారి సుముఖంగా ఉన్నారని రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సెక్రటేరియట్‌లో శుక్రవారం మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్‌అండ్‌బి, నేషనల్ హైవే అథారిటి అధికారులతో సమావేశమై 2021లో ప్రతిష్ఠాత్మకమైన రీజినల్ రింగ్‌రోడ్ మంజూరైనదని అయితే గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఈ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోకుండా పోయిందని ఆయన ఆవేదన చెందారు.రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగం చేయాలని ఆయన సూచించారు.

తెలంగాణ సగభాగం ఆవరించి రీజినల్ రింగ్ రోడ్ ఉంటుందని ఆయన తెలిపారు. రాష్ట్రప్రభుత్వ ఖజానాను గత ప్రభుత్వ కారణంగా దివాళా తీసిందని పూర్తి వివరాలను పేర్కొంటూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేఖను అందచేయడం జరిగిందని అదే విధంగా కేంద్ర ఉపరితల రవాణ మంత్రి గడ్కారికి కూడా వివరించడంతో రూ363.43 రూపాయల యుటిలిటి చార్జీలను చెల్లిస్తామని ముందుకు వచ్చారని ఆయన తెలిపారు.

రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తరభాగం 161 కి.మి, దక్షిణ భాగం 190కి.మి మొత్తం 351కి.మి మంజూరు చేశారు. ప్రస్తుతం ఉత్తరభాగంలో సంగారెడ్డి,జిల్లా గిర్మాపూర్ (తిమ్మాపూర్) గ్రామంలో పనులు ప్రారంభమైనాయని చౌటుప్పల్ వద్ద మొదలయ్యే దక్షిణబాగం వరకు మొదటి దశలో కొనసాగుతాయని ఆయన తెలిపారు.

ఉత్తరభాగంలో ఆరు ప్యాకేజిలుగా వర్గికరించి భూసేకరణ కూడాచేస్తున్నామని 70శాతం భూసేకరణ జరిపామని ఇక 30శాతం భూసేకరణ జరుపాల్సి ఉందని ఆయన తెలిపారు. నర్సాపూర్‌లో అటవీశాఖ భూముల సేకరణ విషయంలో కొంత జాప్యం జరుగుతోందని మరికొంత కోర్టు వాజ్యాలు ఉండటంతోకూడా ఆలస్యం జరుగుతోందని తెలిపారు.

## ఎపిలో 'పోల్' హింసపై

# సిట్ విచారణ

## సీనియర్ ఐపిఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ నాయకత్వం

## టీమ్‌లో 13 మంది సభ్యులు



**విజయవాడ,మే 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్నికల పోలింగ్,ఆ తరువాతి రోజుల్లో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలపై సమగ్ర విచారణ జరిపేందుకు ఎన్నికల కమీషన్ ఆదేశాలను అనుసరించి సీనియర్ ఐపిఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ ఆధ్వర్యంలో సిట్‌ను డిజిపి హరిష్‌కుమార్ గుప్తా నియమించారు. సిట్‌కు చీఫ్‌గా వినీత్ బ్రిజ్‌లాల్ వ్యవహరిస్తారు. ఎసిబి ఎస్పీ రమాదేవి,ఎసిబికే చెందిన అదనపు ఎస్పీ సౌమ్యలత,డిఎస్‌పి శ్రీకాకుళం,వల్లూరు శ్రీనివాస రావు, ఒంగోలు, రవి మనోహారాచారి డిఎస్పీ తిరుపతి, వి. భూషణం, శ్రీరామ కృష్ణ ఐఓపి, జీఐ శ్రీనివాస్ ఐఎంఓపీ,ఎన్ ప్రభాకరరావు ఐఓపి,శ్రీనివాసప్రసాద్ ఐఓపీ, పి.శ్రీనివాసరావు డీఎస్పీ, సీఐడీ, కె,వెంకటరావు ఐఓపి ఇంటిలిజెన్,వీఎస్‌పీలను మోయిన్ పిటిసి ఒంగోలు, డిఎస్పీ సిట్ కమిటీ సభ్యులుగా నియమించారు. చీఫ్ కాక మొత్తం 13 మంది సభ్యులు సిట్‌లో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల అనంతరం చెలరేగిన హింసపై ఇప్పటికే కేంద్ర ఎన్నికల కమిషన్ అసహనం వ్యక్తం చేస్తోంది. ప్రభుత్వ,పోలీసు పనితీరుపై తీవ్రంగా మండపడింది. పలువురు ఐఎఎస్.ఐపిఎస్ అధికారులను బదిలీ చేసింది.ఈ క్రమంలోనే హింసాత్మక నియంత్రణ చర్యలను చేపట్టింది.ఎన్నికల అనంతర అల్లర్లపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపిలను నేరుగా ఎన్నికల సంఘం విచారించింది.వారందించిన నివేదిక ఆధారంగా పలువురు అధికారులపై వేటు వేసింది.

మరోవైపు ఈ హింసాత్మక ఘటనలపై రంగంలోకి స్పెషల్ ఇన్వెస్టిగేట్ టీమ్ (సిట్)ను దింపాలని భావించింది. ఇందుకు అనుగుణంగా ఎపి ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దాంతో రాష్ట్రంలో చోటుచేసుకున్న ఘట >>2



## సర్టిఫికెట్లు ఇవ్వని కాలేజీలు

## గత రెండేళ్లుగా ఫీజు రీయింబర్స్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్

## ఉన్నత విద్యావకాశాలు కోల్పోతున్న యువత

# ఫీజు బకాయిలు రూ. 8 వేల కోట్లు..

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, మైనారిటీ విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిఫ్ బకాయిల కోసం లక్షలాది మంది విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. ఇందుకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం గత రెండేళ్లుగా చెల్లించక పోవడంతో కోర్సు పూర్తయిన విద్యార్థులు సర్టిఫికెట్స్ పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2022-23 విద్యా సంవత్సరంతోపాటు.. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన పూర్తి ఫీజురీయిం బర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. వాటితోపాటు అంతకుముందు ఉన్న సంవత్సరాల్లోని పెండింగ్ బిల్లులు కలిపి సుమారు రూ. 8000 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్రంలోని డిగ్రీ, పీజీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజనీరింగ్ ఇతర వృత్తి విద్యా కోర్సులను చదువుతున్న విద్యార్థులకి సంబంధించిన ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ పెండింగ్‌లో ఉన్నాయి. 2021, 2022లోకోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వం ఇప్పటి వరకు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో ఆయా ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు >>2




శుక్రవారం యుపిలోని హమీర్‌పూర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# 'మాఫీ' విధివిధానాలు రెడీ!

>> వర్గం చర్చించనుంది. సుమారు 42 లక్షల మంది రైతులకు రుణమాఫీకి సుమారు రూ.32, 000 కోట్ల నిధులను ఎలా సమకూర్చుకోవాలనే అంశంతో పాటు విధివిధానాలపై అధికారులకు మంత్రివర్గం దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది. ధాన్యం కొనుగోళ్లపై కూడా కేబినెట్ సమీక్షించ నుంది. ధాన్యం సేకరణ వేగం పెంచడానికి అవసర మైన ప్రణాళిక అకాల వర్షాలతో తడిసిన ధాన్యం వంటివి చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం.

రానున్న ఖరీఫ్ పంటల ప్రణాళికపై కూడా కేబినెట్‌లో చర్చ జరగనుంది. విత్తనాలు, ఎరువుల కొరతలేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులకు అవగాహన కార్యక్రమాలపై చర్చించే అవకాశం ఉంది.

**రాష్ట్ర ఆదాయం పెంపుపై కసరత్తు**

రాష్ట్ర ఆదాయం పెంచుకునేందుకు వనరుల సమీ కరణ, ప్రత్యామ్నాయ నూతన మార్గాల అన్వే షణపై కేబినెట్ చర్చించనుంది. గురువారం సిఎం రేవంత్ రెడ్డి వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, గనులు, తదితర శాఖలతో సమావేశం నిర్వహించి. బడ్జెట్ అంచనాల మేరకు ఆదాయాన్ని సాధించాలని స్పష్టంచేశారు. జూన్‌నుంచి కొత్తవిద్యా సంవత్సరం ప్రారంభానికి సన్నాహాలపై కూడా కేబినెట్ చర్చించ నుంది. విద్యార్థుల నమోదు, పాఠ్య పుస్తకాలు, యునిఫాంల పంపిణీ, విద్యా సంస్థల్లో వసతులపై చర్చించనున్నారు. పాఠశాల,కళాశాల,ఉన్నత విద్యా శాఖలు, ఇంటర్ బోర్డు వివిధ అంశాలపై నివేదికలు సిద్ధం చేశాయి.

**మేడిగడ్డ నివేదికపై చర్చ**

కుంగిపోయిన మేడిగడ్డ,అన్నారం బ్యారేజీలపై జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ సమర్పించిన మధ్యం తర నివేదికలపై చర్చించి మరమ్మతులపై ఏం చేయాలో నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. నివేదికలోని సిఫార్సులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించాలని సిఎం రేవంత్ నిర్ణయించారు. వర్షాకాలంలో బ్యారేజీకి మరింత నష్టం వాటిల్లకుండా ఉండేం దుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారు లతో చర్చించనున్నారు.

# కర్ణాటక

>> గత మూడు రోజుల కోసం తాగునీటి అవసరాలకు నీటి సమస్యను పరిష్కరించాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వానికి సిఎం రేవంత్ విన్నవించారు. రేవంత్ విజ్ఞప్తితో స్పందించిన అక్కడి ప్రభుత్వం ప్రజల తాగునీటి అవసరాల కోసం 1.9 టిఎంసీల నీటిని విడుదల చేసింది. జూరాల నీటికి నీరు విడుదల అవ్వడంతో తమ తాగునీటి అవసరాలు తీరినట్లేనని చుట్టపక్కల గ్రామాల ప్రజలు భావిస్తున్నారు.



శుక్రవారం అమేథిలో ఎస్‌పి అధినేత అఖిలేష్ యాదవ్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్

# సిట్ విచారణ

>> నలపై సిట్ వేసేందుకు ఎపి ప్రభుత్వం సిద్ధమైంది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారంగానే ఈ సిట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల అనంతరం జరిగిన ప్రతి హింసాత్మక ఘటన పైనా నివేదిక ఇవ్వనుంది సిట్ పల్నాడు, మాచర్ల, నరసరావు పేట, తిరుపతి, చంద్రగిరి, తాడిపత్రి ఘటనలపై దర్యాప్తు చేయనున్న సిట్ అసలు అల్లర్లు చెలరేగింది ఎక్కడ..వాటికి బీజం వేసింది ఎవరు.. హింసాత్మకంగా మారడానికి కారణాలు ఏంటి.. తదితర అంశాలపై అధ్యయనం చేయనుంది..ఇక, తాజాగా విశాఖపట్నంలో జరిగిన ఘటననూ సిట్ పరిధిలోకి తేవాలా..వద్దా..అనే అంశంపై మల్లగుల్లాలు పడుతున్నారట అధికారులు మరోవైపు తాడిపత్రి ఘటనలో డీఎస్పీ చేతన్య తన పరిధి దాటి వ్యవహరించారని భావిస్తున్న పోలీస్ ఉన్నతాధికారులు. ఈ కోణంలో సిట్ దర్యాప్తు చేయాలని ఆదేశించే అవకాశం ఉందంటున్నారు. ప్రతి ఘటన పైనా ఎఫ్‌ఐఆర్ నమోదు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఇప్పటికే ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. వివిధ ఘటనల్లో పోలీస్ అధికారుల వైఫల్యం కన్పించడంతో ఇప్పటికే బాధ్యులపై కేంద్ర ఎన్నికల కమిషన్ (సిఇసి)వేటు వేసింది.సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ ఆధ్వర్యంలో సిట్ యుద్ధప్రతిపాదిక రంగంలోకి దిగుతుంది.ఘర్షణలకు బాధ్యులతో పాటు,అల్లర్లు చెలరేగడానికి కారణాలపై రెండు రోజుల లోపే నివేదికను అందించేదిశలో విచారణ నిర్వహిస్తుంది.

# కుట్రదారు కేజ్రీవాల్

>> యిన భారీ కుంభకోణంగా ఇడి అభివర్ణించింది. కేజ్రీవాల్ సెవెన్‌స్టార్ హోటల్‌లో బసచేసారని, ఆయన బిల్లులను ఈ కేసులో ఉన్న కొందరు నిందితులే సాక్షికంగా చెల్లించారని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీరాజు సుప్రీంకోర్టులో ముందురోజు వాదించారు. ఢిల్లీ ఎక్సైజ్‌పాలసీ రూపకల్పనలో కేజ్రీవాల్ కీలక పాత్రపోషించారని, ఆరోపణలు రావడంతో ఆపాలసీని రద్దుచేసారని ఇడి ఆరోపించింది. ఈ మొత్తం కుంభకోణానికి ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్ సిఎం కేజ్రీవాల్ బాధ్యుడని ఏజెన్సీ ఆరోపించింది. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్‌మాత్రమే కాకుండా ఇప్పటివరకూ మాజీ డిప్యూటి సిఎం మనీష్ సిసోడియా, రాజ్యసభ ఎంపి సంజయ్ సింగ్‌లను కూడా అరెస్టుచేసింది. ఆప్ పార్టీని నిందితులుగా చేర్చడంవల్ల పార్టీ అనేక సమస్యలు ఎదుర్కోనాల్సి ఉంటుంది. ఇపుడు ఇడి ఛార్జిషీటులో ఆప్‌ను పేర్కొనడం ద్వారా ఎన్నికల సంఘానికి కూడా లేఖరాసి ఆమ్ ఆద్మీపార్టీ గుర్తింపును రద్దుచేయాలని కోరే ప్రమాదం ఉంది. అలాగే పార్టీ ఆస్తులను కూడా జప్తుచేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఎంపి స్వాతి మలివాల్ వివాదాన్ని ఎదుర్కొంటున్న పార్టీకి ఈ పరిణామాలు మరింత చేటుతెస్తున్నాయి. కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్ కుమార్ సిఎం నివాసంలోనే ఎంపి మలివాల్‌పై చేయిచేసుకుని ఛాతిపైనా, పొట్టలోనా పిడిగుద్దులు గుద్దినట్లు స్వాతి పోలీసులకు ఫిర్యాదుచేసింది. నిజానికి గత ఏడాది అక్టోబరులోనే ఆప్ పార్టీని నిందితునిగా చేర్చే అంశంపై సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కిక్‌బ్యాక్స్ అందాయని ఇడి నిర్దిష్టంగా ఆరోపిస్తున్న తరుణంలో ఆ పార్టీని కూడా ఎందుకు ఛార్జిషీటులో చేర్చలేదని ప్రశ్నించింది. ఇడి అధికారులు దాఖలుచేసిన అభియోగపత్రం ప్రకారంచూస్తే ఈకుంభకోణంలో మొత్తం కిక్‌బ్యాక్స్ అన్నీ కూడా రాజకీయ పార్టీకి చేరాయని, అయితే ఆపార్టీని ఇప్పటివరకూ నిందితునిగా ఈ కేసులో చేర్చలేదని, మీరు చెపుతున్నదాన్నిబట్టిచూస్తే రాజకీయ పార్టీకి ఈ కుంభకోణం ద్వారా లబ్ది చేకూరిందని చెపుతున్నారని జస్టిస్ సంజీవ్‌ఖన్నా, ఎస్‌వి భట్టిలు పేర్కొన్నారు.

మా అభిప్రాయం ఏ రాజకీయ పార్టీని అయినా ఈకేసులో ఇరికించాలనేది మా ఉద్దేశ్యం కాదని తర్వాత సుప్రీం స్పష్టంచేసింది. కేజ్రీవాల్ అరెస్టును సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్‌ను డిస్మిస్‌చేసిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ జస్టిస్ స్వరణకాంత శర్మ మాట్లాడుతూ రాజకీయ పార్టీని కూడా మనీలాండ రింగ్ నిరోధక చట్టంపరిధిలోనికి తీసుకురావచ్చని చట్టంలో ఉందన్నారు. ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్2(ఎఫ్) ప్రకారం రాజకీయ పార్టీ అంటే కొందరు వ్యక్తుల సమూహం లేదా కొందరు వ్యక్తులు చట్టపరంగా ఏర్పాటుచేసుకున్న సంఘంగా పేర్కొన్నదని గుర్తుచేసారు. పిఎంఎల్ఎ చట్టం సెక్షన్ 70 ప్రకారం కంపెనీ కూడా కొందరు వ్యక్తుల సమూహమేనని ఆమె స్పష్టంచేసారు. ఈకోణం నుంచి చూస్తే ఆప్ పార్టీని కూడా నిందితునిగా చేర్చే వెసులుబాటు ఉండటంతనే ఇడి సమగ్ర చర్చల అనంతరం ఆప్‌ను నిందితునిగా ఛార్జి షీటులో చేర్చింది.

# విదేశ పర్యటనకు ఎపి సిఎం జగన్

## లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ పర్యటన

## జూన్ 1న తిరిగి వచ్చే అవకాశం

**విజయవాడ,మే17 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇవాళ విదేశీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి విదేశాలకు వెళ్లేందుకు సర్వసన్నద్ధ మయ్యారు. రాత్రి 11 గంటలకు విజయ వాడ నుంచి బయల్దేరి తొలుత లండన్ వెళ్లారు.జూన్ 1 వరకు ఆయన లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్లో పర్యటిస్తారు.

జగన్ విదేశీ పర్యటనకు ఇటీవల హైదరాబాద్ లోని నాంపల్లి సీబీఐ కోర్టు అనుమతిని ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల వేళ తీరిక లేకుండా గడిపిన జగన్‌కు పోలింగ్ ఫలి తాల వరకు విరామం లభిస్తుంది. దీంతో ఆయన విదేశాలకు వెళ్లేందుకు నిర్ణయిం చుకున్నారు. ఏపీ ఎన్నికల ఫలితాలు వచ్చే లోపే ఆయన తిరిగి రాష్ట్రానికి రా నున్నారు.

జూన్ 1న ఆయన తిరిగి ఏపీకి రానున్నట్లు తెలుస్తోంది. జగన్ గతంలోనే పలుసార్లు కుటుంబ సభ్యులతో కలిసి విదేశా ల్లోని పర్యాటన ప్రాంతాలకు వెళ్లివచ్చారు. కాగా ఎన్నికలు ముగియడంతో కొన్ని రోజులుగా ఇతర ప్రధాన పార్టీల నేతలు కూడా కుటంబసభ్యులతో గడుపుతూ కనపడుతున్నారు.

# ఎపిలో ఇ-ఆఫీస్ అప్‌గ్రేడ్ వాయిదా వేసిన ఇసి

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అప్‌గ్రేడేషన్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది.ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. గ్రామ,వార్డు సచివాలయాలకు " ఈ- ఆఫీస్' ను విస్తరించడం.ప్రస్తుతం వాడుకలో ఉన్న వెర్షన్‌ను అప్‌గ్రేడ్ చేసే పేరుతో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతుందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనాకు లేఖను రాసారు.ఈ- ఆఫీస్ ఆప్‌గ్రేడషన్‌పై ఎన్ఐసీ ప్రతినిధులను పిలిపించి సీఈవో ఆరా తీసారు.అనంతరం అప్‌గ్రేషన్ ప్రక్రియను నిలిపివేయాలని ఎన్ఐసీ ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు.నిజానికి ఈ నెల 17 నుంచి 25 వరకు ఈ-ఆఫీస్ అప్‌గ్రేడేషన్ చెపట్టనున్నట్లు ఎన్ఐసీ షెడ్యూల్ విడుదల చేసింది.ఈసీ ఆదేశాల నేపథ్యంలో తదుపరి షెడ్యూల్‌ను తరువాత విడుదల చేస్తామని ప్రభుత్వ శాఖలకు సమాచారం అందించింది.ప్రస్తుతం ఉన్న ఆ-ఆఫీస్ వెర్షన్‌తోనే విధులు నిర్వహించాలని ప్రభుత్వ విభాగాలను ఆదేశించింది.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:17/05/24

DAY - SINGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 622140
2nd Prize Rs.7000/- 99086
3rd Prize Rs.3500/-
05518 06974 30207 34280 34966
37072 64608 68458 68821 78370
4th Prize Rs.200/-
0216 0461 0790 1015 1313 1376 5381
8199 8581 9626
5th Prize Rs.100/-
1319 2507 2842 4272 7353 8056 8748
8850 8901 9812
6th Prize Rs.50/-
0138 1655 2629 3604 5073 7818 9144
0145 1728 2656 3685 5167 7821 9156
0147 1731 2664 3692 5284 7822 9187
0312 1743 2809 3831 5555 7948 9277
0345 1792 2831 3916 5581 8224 9290
0422 1849 2894 4117 5600 8227 9478
0579 1956 2937 4220 5866 8234 9493
0742 2033 2968 4339 6114 8523 9708
1020 2099 2989 4349 6296 8547 9936
1135 2163 3005 4394 6304 8570 9969
1285 2275 3035 4421 6359 8571
1350 2306 3046 4518 6384 8630
1410 2318 3157 4526 6470 8763
1466 2532 3260 4833 6798 8861
1472 2621 3408 4845 7723 9103

DAY - KUIL SERIES Dr No:239
1st Prize Rs.100000/- 335677
2nd Prize Rs.7000/- 86477
3rd Prize Rs.3500/-
09769 10714 19504 35644 36053
47127 50956 75677 82070 83202
4th Prize Rs.200/-
0336 2515 3256 4377 5646 5830 6233
6815 7383 9878
5th Prize Rs.100/-
1288 2572 5341 5479 5947 6113 7224
7895 8051 9331
6th Prize Rs.50/-
0003 1829 2808 4085 5204 7173 9032
0108 1833 2929 4170 5344 7432 9261
0266 1868 2938 4184 5384 7441 9335
0488 1939 2977 4215 5558 7550 9344
0500 1998 2991 4233 5652 7624 9346
0603 2027 3408 4411 5724 7710 9435
0660 2123 3463 4635 5817 7929 9496
0846 2242 3493 4689 5866 7942 9715
1322 2283 3579 4872 6120 7975 9790
1343 2316 3766 4878 6285 8081 9928
1455 2424 3848 4937 6382 8443
1669 2562 3868 4944 6631 8549
1710 2658 3898 4958 6850 8621
1776 2730 4005 5014 6857 8858
1828 2746 4047 5038 7088 8963

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:17/05/24

DAY - ROSA SERIES Dr No:239
1st Prize Rs.100000/- 582443
2nd Prize Rs.7000/- 03446
3rd Prize Rs.3500/-
11610 15606 31676 37847 53010
57546 70911 72938 78574 85079
4th Prize Rs.200/-
0726 0795 0975 1078 1520 5362 6056
6749 6798 8621
5th Prize Rs.100/-
0877 0926 1797 2760 2996 4115 5040
6449 9811 9899
6th Prize Rs.50/-
0018 1432 3244 4797 6350 7609 9116
0042 1466 3246 5003 6368 7820 9317
0258 1484 3666 5022 6477 7873 9448
0262 1509 3685 5033 6481 8001 9492
0308 1528 3789 5340 6602 8107 9509
0361 1686 3947 5369 6655 8154 9669
0367 2016 3964 5610 6769 8184 9823
0386 2189 4028 5628 6774 8208 9873
0402 2381 4289 5643 6947 8232 9904
0579 2402 4381 5667 7066 8295 9989
0596 2416 4389 5813 7139 8379
0722 2533 4507 6000 7325 8576
0793 2826 4622 6103 7364 8689
0855 2895 4669 6157 7409 8877
1254 2985 4775 6205 7527 8879

DAY - DEAR SERIES Dr No:239
1st Prize Rs.100000/- 254845
2nd Prize Rs.7000/- 33073
3rd Prize Rs.3500/-
06607 09976 16003 34711 36560
47528 61950 65307 71294 96705
4th Prize Rs.200/-
1088 1923 2857 2908 5463 8598 8994
9347 9717 9804
5th Prize Rs.100/-
0114 0555 3807 4043 4205 5467 5974
6172 7564 7757
6th Prize Rs.50/-
0036 2643 4253 5713 6910 7767 9334
0136 2727 4362 5834 7025 7989 9402
0428 2766 4447 5963 7179 8222 9460
0602 2943 4458 6049 7236 8257 9670
0617 3001 4617 6157 7271 8344 9748
0623 3036 4775 6186 7297 8592 9753
1064 3388 5160 6252 7336 8631 9824
1158 3429 5214 6273 7343 8658 9836
1448 3666 5215 6316 7401 8691 9842
1501 3669 5269 6339 7411 8728 9882
1781 3747 5314 6427 7439 8793
1980 3765 5458 6613 7554 8839
2054 3947 5517 6712 7580 8853
2147 4022 5522 6753 7650 9219
2254 4171 5640 6808 7735 9330

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:17/05/24

DAY - THANGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 342161
2nd Prize Rs.7000/- 32465
3rd Prize Rs.3500/-
00193 00214 07136 18729 21555
36402 45959 59903 85492 95595
4th Prize Rs.200/-
0456 0561 4032 4080 4371 6938 7645
8348 8634 9286
5th Prize Rs.100/-
0999 1353 1416 2512 3350 4500 6782
6986 8936 9243
6th Prize Rs.50/-
0040 2069 3613 4656 6042 7666 9133
0362 2218 3645 4756 6176 7744 9341
0443 2274 3679 4781 6200 7821 9510
0732 2329 3774 4882 6272 8152 9591
0834 2543 3797 4967 6338 8185 9643
0909 2587 4214 5094 6417 8228 9654
1195 2639 4237 5509 6537 8357 9927
1216 3010 4262 5606 6891 8375 9943
1250 3024 4272 5615 6911 8386 9970
1263 3049 4497 5744 6920 8475 9986
1277 3208 4513 5817 6936 8498
1317 3249 4515 5820 7414 8523
1531 3320 4534 5895 7441 8604
1677 3390 4641 5923 7590 8669
1929 3392 4647 5992 7600 8899

DAY - VAIRAM SERIES Dr No:98
1st Prize Rs.50000/- 469958
2nd Prize Rs.7000/- 45451
3rd Prize Rs.3500/-
15342 16508 21313 23521 25646
29780 39136 59118 80739 92690
4th Prize Rs.200/-
0597 1039 1813 2880 2991 3694 3924
5763 6244 9159
5th Prize Rs.100/-
1625 3648 6881 7399 7717 8793 8968
8989 9315 9359
6th Prize Rs.50/-
0022 2059 3727 5071 6388 7627 9019
0026 2111 3752 5076 6410 7700 9060
0043 2191 4000 5294 6501 7757 9189
0130 2380 4029 5491 6531 8130 9408
0265 2421 4053 5514 6644 8181 9609
0475 2478 4060 5553 6700 8200 9730
0715 2611 4083 5574 7026 8303 9741
0753 2706 4113 5601 7143 8366 9772
0931 2762 4183 5675 7248 8384 9778
0970 3195 4315 5767 7252 8480 9791
1190 3218 4347 5834 7351 8550
1274 3272 4420 5841 7433 8571
1447 3452 4696 5914 7490 8809
1623 3459 4809 6114 7496 8868
1774 3492 4988 6162 7532 9011

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:17/05/24

DAY - NALLANERAM SERIES Dr No:239
1st Prize Rs.50000/- 659282
2nd Prize Rs.7000/- 06108
3rd Prize Rs.3500/-
07256 24085 38346 47593 58156
73211 85872 94555 95442 95923
4th Prize Rs.200/-
0148 1212 1653 3256 3783 4398 7574
7831 8528 8856
5th Prize Rs.100/-
1138 1920 2530 2804 3574 5165 6711
6880 7772 9651
6th Prize Rs.50/-
0183 1416 2953 4098 5566 6821 8225
0229 1549 2992 4257 5571 6837 8290
0341 1638 3083 4527 5710 6841 8382
0368 1789 3089 4909 5741 7172 8646
0454 1827 3197 4978 5845 7193 9108
0576 1942 3206 5071 5883 7242 9125
0809 1946 3440 5172 5969 7275 9406
0835 1995 3525 5257 6058 7366 9926
0998 2135 3540 5361 6282 7513 9945
1036 2199 3608 5367 6289 7598 9955
1178 2249 3665 5408 6323 7621
1242 2368 3716 5434 6439 7700
1269 2523 3829 5437 6660 7743
1309 2693 3869 5445 6687 7837
1392 2854 4055 5563 6785 8054

DAY - MANI SERIES Dr No:98
1st Prize Rs.50000/- 893717
2nd Prize Rs.7000/- 02954
3rd Prize Rs.3500/-
10209 12364 29471 32513 38402
47672 75869 84040 89405 95436
4th Prize Rs.200/-
1278 3468 5386 5672 6163 6699 7102
7361 7515 8389
5th Prize Rs.100/-
0203 0489 1105 1118 4087 4429 4533
4988 6031 9284
6th Prize Rs.50/-
0001 1491 3576 5059 6384 7567 8616
0315 1549 3729 5070 6421 7659 8621
0444 1928 3806 5248 6439 7731 8726
0554 2314 3902 5417 6533 7741 8948
0567 2425 3975 5582 6585 7788 9039
0807 2530 3991 5645 6729 7864 9099
1028 2576 4039 5681 6733 7914 9194
1069 2783 4135 5843 6796 7973 9540
1120 2855 4310 5849 6809 8093 9606
1133 2950 4335 5852 6939 8285 9754
1284 2978 4380 5875 7103 8349
1443 2980 4386 6130 7129 8467
1463 3045 4412 6179 7196 8509
1470 3082 4633 6247 7500 8515
1477 3346 4911 6339 7552 8604

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:17/05/24

DAY - KUMARAN SERIES Dr No:239
1st Prize Rs.50000/- 644418
2nd Prize Rs.7000/- 28238
3rd Prize Rs.3500/-
06349 13227 53341 53473 58501
59022 66801 75496 77311 81763
4th Prize Rs.200/-
1583 3047 3056 3563 3632 4076 4578
7534 7770 9553
5th Prize Rs.100/-
0092 1911 2056 4237 5206 6481 7958
8049 9117 9143
6th Prize Rs.50/-
0061 1585 3370 4724 5917 7315 8887
0248 1673 3402 4796 6016 7338 9009
0288 1845 3646 5000 6172 7553 9057
0407 1902 3773 5092 6323 7645 9094
0421 2234 3801 5108 6328 7861 9342
0619 2297 3807 5199 6402 7885 9373
0630 2302 4065 5334 6407 8053 9641
0661 2360 4136 5357 6434 8127 9682
0672 2624 4187 5363 6476 8138 9742
0726 2718 4305 5434 6543 8296 9919
0804 2733 4474 5439 6562 8419
0856 2761 4487 5554 6810 8539
0886 2778 4536 5609 7058 8639
1497 2787 4560 5617 7166 8698
1557 2873 4651 5909 7245 8848

DAY - VISHNU SERIES Dr No:239
1st Prize Rs.50000/- 482353
2nd Prize Rs.7000/- 72168
3rd Prize Rs.3500/-
01166 06422 39896 50463 54222
59461 77922 85594 95165 97043
4th Prize Rs.200/-
0836 0848 0849 2263 3664 4175 4920
5871 6112 8790
5th Prize Rs.100/-
0788 1248 1571 2257 3563 5539 6316
6796 9423 9745
6th Prize Rs.50/-
0290 2327 3399 4938 7245 8291 9378
0424 2335 3619 5000 7278 8310 9405
0484 2408 3883 5014 7370 8523 9436
0489 2468 3909 5123 7427 8526 9465
0521 2515 4025 5374 7479 8554 9658
0779 2594 4295 5603 7523 8636 9677
0888 2692 4369 5684 7524 8718 9682
0896 2699 4460 5811 7594 8926 9793
1011 2733 4478 6117 7755 8966 9927
1038 2762 4518 6234 7844 8974 9979
1355 2835 4534 6244 7861 8983
1600 2898 4539 6814 7970 8993
1739 2935 4552 6857 8074 8994
1897 3209 4631 7082 8136 9026
2017 3352 4752 7216 8181 9370

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:17/05/24

SWARNALAXMI SERIES Dr No:239
1st Prize Rs.50000/- 859463
2nd Prize Rs.7000/- 83243
3rd Prize Rs.3500/-
15634 26948 37278 48712 59929
61263 72209 83475 94219 94419
4th Prize Rs.200/-
1013 1651 1661 3155 3440 4859 6704
6995 7020 7926
5th Prize Rs.100/-
0100 1568 2073 5367 5559 5727 5850
8177 8627 8678
6th Prize Rs.50/-
0238 1975 3036 4621 5722 7282 8496
0370 2092 3074 4689 5778 7302 8608
0384 2106 3271 4708 6060 7491 8642
0532 2140 3298 4854 6091 7506 8656
0535 2191 3418 4864 6280 7538 8745
0640 2252 3429 5018 6349 7629 8789
0731 2253 3467 5020 6504 7677 8983
0820 2262 3504 5088 6629 7994 9079
1036 2350 3748 5171 6635 8040 9412
1042 2419 3759 5212 6669 8045 9478
1187 2443 4003 5314 7046 8138
1674 2594 4277 5403 7070 8232
1797 2618 4462 5522 7073 8245
1890 2713 4466 5625 7241 8353
1932 2736 4469 5646 7246 8470

DAY - LION SERIES Dr No:98
1st Prize Rs.50000/- 647120
2nd Prize Rs.7000/- 71876
3rd Prize Rs.3500/-
14381 25456 25905 36315 47607
58321 69191 71307 82159 93248
4th Prize Rs.200/-
0279 3218 5308 6522 6837 8055 8322
8910 9169 9582
5th Prize Rs.100/-
2439 3511 3653 4142 5047 5058 6309
7073 7221 9785
6th Prize Rs.50/-
0172 1419 2510 4818 6013 7157 9015
0291 1519 2836 4937 6128 7292 9030
0558 1567 2941 5072 6237 7450 9471
0705 1714 2990 5171 6342 7512 9503
0769 1716 3039 5191 6416 7812 9543
0881 1719 3135 5262 6559 7826 9630
0931 1849 3193 5365 6622 7831 9722
0936 1852 3321 5444 6704 8078 9796
0993 1972 3440 5503 6744 8187 9806
0999 2019 3813 5528 6764 8333 9838
1129 2126 3890 5546 6801 8405
1148 2148 3903 5552 6974 8437
1198 2270 3926 5614 7067 8648
1245 2303 4297 5918 7096 8668
1269 2484 4793 5927 7104 8969

# రూ. 8 వేల కోట్లు..

>> విద్యార్థులకు కోర్సు పూర్తయిన ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇవ్వడం లేదు. ఫీజురీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం చెల్లించలేదు కాబట్టి.. మీరు చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకోవాలని యాజమాన్యాలు చెబుతున్నాయి. ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేస్తే తాము తిరిగి మీకు చెల్లిస్తామని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కాలేజీ యాజమాన్యాలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో కోర్సు పూర్తయిన వారు ఇతర ఉన్నత విద్యలో చేరాలన్నా ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఏదైనా ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు పొందాలన్నా సర్టిఫికెట్స్ లేక ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలో 2022-223 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజురీయింబర్స్‌మెంట్ రూ. 2500 కోట్లు, అలాగే 2023-24 విద్యా సంవత్సరపు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 2500 కోట్లు, ఇవి కాకుండా పాత రెండు సంవత్సరాల వాటికి సంబంధించిన మరో రూ. 2000 కోట్లు బకాయిలు ఉండగా.. వాటితోపాటు స్కాలర్‌షిప్ బకాయిలు మరో రూ. 2000 కోట్ల వరకు ఉన్నాయని రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల సంఘాలు చెబుతున్నాయి. మొత్తంగా సుమారు రూ. 8000 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి. అయితే వాటిలో రూ. 2000 కోట్ల వరకు ఇప్పటికే టోకెన్లను జారీ చేశారు. కానీ వాటికి సంబంధించిన నిధులను విడుదల చేయకపోవడంతో.. టోకెన్లు పొందిన వారు సుమారు 4 నెలల నుంచి 10 నెలలుగా ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేసి, బడ్జెట్ కాలేజీలను కాపాడాలని తెలంగాణ స్టేట్ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజెస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టీపీడీపీఎంఏ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్స్ టి శ్రీధర్ రావు, ఏ పరమేశ్వర్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మొత్తం బకాయిలను ఇవ్వకపోయినా.. కనీసం ఇప్పటికే టోకెన్లను జారీ చేసిన వాటికి వెంటనే డబ్బులను చెల్లించాలని కోరుతున్నారు. టోకెన్లు ఇచ్చిన వాటికే సుమారు రూ. 2000 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని తెలిపారు.

# టిఎస్ కాదు.. టిజి

>> పూర్వకంగా (యాక్షన్ టేకెన్ రిపోర్టు) తెలియజేయాలని సిఎస్ తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే ముందు ఎన్నికల ప్రచారంలో టిఎస్ అనే అక్షరాలను టిజి అని మారుస్తామంటూ ఆ పార్టీ నేతలు హామీ ఇచ్చారు.సిఎం రేవంత్‌రెడ్డి సైతం ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడానికి ముందు అధికారులతో నిర్వహించిన సమీక్షలో రాష్ట్ర గేయాన్ని,లోగో (ఎంబ్లమ్), తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు తదితరాలను మార్చ నున్నట్లు ప్రకటించారు.

ఇప్పుడు అది కార్యరూపం దాల్చింది. ఈనెల 31వ తేదీలోగా రాష్ట్రంలో టిఎస్ అబ్రివేషన్‌తో ఉన్న ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు,ప్రభుత్వ ఏజెన్సీల అబ్రివేషన్ టిఎస్ నుంచి టిజిలోకి మారనున్నది.

# వేసవి వానకు రైతు విలవిల

>> గంటపాటు ట్రాఫిక్ స్థంభించింది. పాపన్నపేట మండలం మిన్పూరులోనూ రైతులు ధర్నా చేశారు. వర్షంతో నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ కోరారు. మిరుదొడ్డి మండలం లింగుపల్లి ఐకేపీ కేంద్రంలో తడిసిన వడ్లు చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తే జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్‌లో రైతులు రోడ్డు ఎక్కారు.కామారెడ్డి నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షం అన్నదాతల్ని ఆగమాగం చేసింది.భిక్కనూరు, దోమకొండ, బీబీపేట, మాచారెడ్డి,పాల్వంచలోని కల్లాల్లో నీరుచేరి రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. రైతులు రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం వరదకు కొట్టుకుపోయింది. కొనుగోళ్లలో జాప్యంతో వడ్లుమొలకలు వస్తున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా బీబీపేటలో డిసిఎంఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి రైతులు అడ్డుకున్నారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్లు తెరిచి 25 రోజులు అవుతున్నా ఇంకా కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కాంటాలు, హమాలీలను పెంచి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతులు అధైర్యపడొద్దని కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి భరోసా నిచ్చారు. ఎన్నికలకోడ్ వల్ల అధికారులతో సమావేశం పెట్టలేకపోతున్నా మన్నారు.కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చామని, ఈసీకి కూడా లేఖరాసి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి, చాకెపల్లి, బట్వాన్‌పల్లి, పెర్కపల్లిలో అకాల వర్షానికి తడిచిన వరిధాన్యాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పరిశీలించారు. చివరి గింజ వరకుధాన్యం కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. జయశంకర్ భూపాపల్లి జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. రైతులు కవర్లు కప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. జిల్లాలో 1.13లక్షల క్వింటాళ్ల ధాన్యానికిగాను ప్రభుత్వం ఇప్పటివరకు 16వేల క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేసింది. మిగిలిన ధాన్యం కల్లాలోనే ఉంది.

# సుప్రీంలో ఊరట

>> నేత పాతిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అప్పట్లోనే హైకోర్టును ఆశ్రయిం చారు. విఠల్ ఎన్నిక చెల్లదంటూ ప్రకటించాలని కోర్టునుకోరారు. ఫోర్జరీని తేల్చేందుకు పత్రా లను కేంద్ర ఫోరెన్సిక్ లేబోరేటరీకి పంపించా లనికోరారు. అనంతరం దీనిపై ఇరుపక్షాల వాద నలువిన్న హైకోర్టు... విఠల్ ఎన్నికను రద్దు చేస్తూ తీర్పువెల్లడించింది. తాజాగా సుప్రీం కోర్టు స్టే ఇవ్వడంతోవిఠల్‌కు ఊరట లభించింది.

## వారం - వర్జ్యం

తేది : 18-05-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
దశమి ఉ.11.23, ఉత్తర రా.12.22
వర్జ్యం ఉ.5.25-7.13
దు.ఉ.5.43-7.23
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.4.15-6.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. శ్రమకు తగిన ప్రతి ఫలం దక్కుతుంది.

**వృషభం :** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. దైవ దర్శనం చేసుకుంటారు.

**కర్కాటకం :** దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**సింహం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.

**కన్య :** ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభ సాటిగా సాగుతాయి.

**తుల :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. నూతన వస్తులాభం పొందుతారు.

**ధనుస్సు:** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**మకరం :**వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం :** చేపట్టిన పనులు దిగ్విజయంగా పూర్తి చేస్తారు. బంధువుల నుండి శుభవార్తలు వింటారు.

**మీనం :** బంధువుల ద్వారా ధన, వస్తు లాభాలు పొందుతారు. క్రయ, విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తీహార్ జైల్లో కవితను కలిసిన బాల్క సుమన్, ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహార్ జైల్లో రిమాండులో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను శుక్రవారం ములాఖత్‌లో భాగంగా పార్టీ నాయకులు బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కలిశారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాగర్‌కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తుండడం తెలిసిందే. కాగా కవితను ఆమె కుటుంబసభ్యులు కాకుండా కేవలం పార్టీ నాయకులు మాత్రమే కలవడం ఇదే తొలిసారి. సాధారణ ములాఖత్ కింద బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కవితతో భేటీ అయ్యారు. ఆమెతో అరగంటపాటు ఇద్దరు నేతలు మాట్లాడడంతో పాటు పరామర్శించారు.

## వివేకానందరెడ్డి హత్య కేసు..

# సిబిఐ కోర్టుకు హాజరైన అవినాష్‌రెడ్డి

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ శుక్రవారం నాంపల్లిలోని సిబిఐ కోర్టులో జరిగింది. ఈ విచారణకు కడప ఎంపి, వివేకా హత్య కేసులో ముద్దాయిగా వున్న అవినాష్‌రెడ్డితోపాటు ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డి, మరో నిందితుడు శివశంకర్‌రెడ్డి హాజరయ్యారు. ఇదే కేసులో నిందితులుగా వుండి చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్న మిగతా వారిని జైలు అధికారులు విడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణను జూన్ 11వ తేదీకి వాయిదా వేశారు.

# సీనియర్ ఐఎఎస్ మహేశ్‌దత్ ఎక్కా బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 17:** ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో రాష్ట్రం లో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల బదలీలకు ఇన్ని రోజులు బ్రేకులు పడగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగియడంలో మళ్లీ అధికారుల ట్రాన్స్ ఫర్లు మొదలయ్యాయి. తాజాగా గనులు, భూగర్భ వనరుల శాఖ కార్యదర్శి ఎండి మహేష్ దత్ ఎక్కా బదలీ అయ్యారు. ఆయన స్థానంలో ప్రభుత్వం సురేంద్ర మోహన్‌ను నియమించింది. దీంతోపాటు టిఎస్ఎండిసి విసి, ఎండిగా సురేంద్రమోహన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# ఓట్ల ఆరాటమే తప్ప జనం యోచనలేని బిజెపి

## కిషన్‌రెడ్డి.. ఢిల్లీ వెళ్లి విపత్తు నివారణ నిధులు తెండి

## కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** ఓట్ల కోసం ఆరాటం తప్ప బిజెపికి ప్రజల కష్టాల నష్టాల నివారణ కోసం ఆలోచనలేదు కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో తెలంగాణ కిసాన్‌సెల్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి కలిసి మీడియాతో మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని ఢిల్లీ వెళ్ళి విపత్తు నిర్వహణ కోసం నిధులు తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏనాడైనా కిషన్‌రెడ్డి మంత్రిగా నీవు అధికారులతో సమీక్షలు చేశావా అని కోదండరెడ్డి ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి బాధ్యత రాహిత్యం ఎంతగా ఉందంటే రాష్ట్రంలో ఈ ఏడు ఇప్పటి వరకు ప్రకృతి విపత్తు కారణంగా వడదెబ్బ, పిడుగుపాటో, వర్షం కురిసి 97 మంది మరణించారు కానీ ఏనాడు కేంద్రానికి ఈ వివరాలు తెలిపి లేఖరాసిన చరిత్ర కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి లేదని ఎద్దేవా చేశారు. కరువుతో ప్రజలకు ఆపద వచ్చినప్పుడు రైతులకు రైతు కూలీలకు గ్రామీణ ప్రాంతాల పేదలు ఎన్ని కష్టాలు ఉన్నా ఓటుహక్కును వినియోగించుకున్నారనని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ జిల్లాలో మండలాలలో తీవ్రమైన కరువు ఏర్పడిందని బోరుబావులపై ఆధారపడే వ్యవసాయం చేసే రైతులలు రైతుకూలీల ఉపాధి కరువైందని ఆయన ఆవేదన చెందారు. సిఎం రేవంత్‌రెడ్డి తాగునీటికి ఇబ్బంది రాకుండా పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రం తో సంప్రదించి నీటిని తెచ్చుకుంటూ ఇలాంటి ప్రయత్నాలుమేం చేస్తుంటే మీరు తీవ్రమై కరువు ఏర్పడిందని రాష్ట్రప్రభుత్వంను నిందించి రాజకీయ ప్రయోజ నాలు వెతుక్కొనే పనిలో పడ్డారని కనీసం రెండు రూపాయలుకూడా కేంద్రం ఇవ్వడానికి ముందుకు రాలేదు అదే విధంగా మీరు ఒప్పించుకోలేక పోయారు. గతంలో యుపిఏ హయాంలో మహబూబ్‌నగర్, నల్లగొండకు కరువువస్తే మన్మోమన్‌సింగ్ ఆరెండు జిల్లాలకు2800 కోట్ల రూపాయలు ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. రైతుల ఉత్పాదకాలపై కూడా జిఎస్‌టి వేసి రేట్లు పెంచిన ఘనత బిజెపిది అని ఆయన ఆరోపిం చారు. కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ళలో రైతులను పట్టించుకోకుండా వ్యవసాయం నిర్లక్ష్యం చేసిం దని అందుకే కరువు వచ్చిందని ఆయన అన్నారు.



శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

# డివైడర్‌ను ఢీకొన్న బైక్.. ముగ్గురు మృతి

## రాంసానిపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

**జోగిపేట, మే 17, ప్రభాతవార్త:** అందోలు మండల పరిధిలో రాంసానిపల్లి వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై హైదరాబాదుకు వెళ్తున్న కటుంబ సభ్యులు రోడ్డు డివైడర్‌కు ఢీకొనటంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు జోగిపేట ఆసుపత్రిలో మృతి చెందాడు. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. మద్నూరు మండలం తడ్గూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్(35), సునీ త(30), వారి కుమారుడు నాగేష్(7) శుక్రవారం పనికోసం హైదరాబాదుకు బయలుదేరారు. కాగా అందోలు మండలం రాంసానిపల్లి శివారుకు చేరుకోగానే బైకు అదుపుతప్పి రోడ్డు డివైడ ర్‌ను ఢీకొట్టింది. దీంతో భార్యాభర్తలు ఘటనాస్థలం లోనే మృతి చెందగా నాగేష్‌ను జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు జోగిపేట ఎస్ఐ అరున్‌కుమార్‌గౌడ్ తెలిపారు.


నెం.10/121/2016-NCLT (Pt-IV)/
భారత ప్రభుత్వం
**నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్**

6వ అంతస్తు, బ్లాక్-3, CGO కాంప్లెక్స్,
లోధి రోడ్, న్యూ ఢిల్లీ-110003
తేది: 15/04/2024

**ప్రకటన**

**విషయం: నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ బెంచ్‌లలో, డిప్యూటీ రిజిస్ట్రార్ ఉద్యోగాలు డిప్యూటేషన్ ప్రాతిపదికన భర్తీ.**

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT)లో ఈ క్రింద వివరించిన విధంగా దాని బెంచ్‌లలో ప్రస్తుతం ఉన్న/భవిష్యత్ ఖాళీల దిగువ ఉద్యోగాల భర్తీ నిమిత్తం దరఖాస్తులు కోరబడుతున్నవి.

| క్ర.సం. | ఉద్యోగం | బెంచ్ | జీతం లెవెల్ | ఉద్యోగాల సంఖ్య (టెంటటివ్) |
|---|---|---|---|---|
| 1 | డిప్యూటీ రిజిస్ట్రార్ | ముంబై | లెవెల్-12 (రూ.78800-209200) | 1 |

2. ఎంపికైన అభ్యర్థి అతడు/ఆమె దేనికైతే ఎంపికైనారో ఆ NCLT బెంచ్ వద్ద ఉద్యోగం చేయవలసి ఉంటుంది.
3. రోజ్‌గార్ సమాచార్/ఎంప్లాయిమెంట్ న్యూస్‌లోని ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులు దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది.
4. తదుపరి వివరాలకు దయచేసి www.nclt.gov.in ("Career" క్రింద) దర్శించండి.

సం/- (నవీన్ కుమార్ కాశ్యప్)
సెక్రటరీ-ఇన్-ఛార్జ్
నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్
CBC 07118/12/0003/2425



నెం.10/121/2016-NCLT (Pt-IV)/
భారత ప్రభుత్వం
**నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్**

6వ అంతస్తు, బ్లాక్-3, CGO కాంప్లెక్స్,
లోధి రోడ్, న్యూ ఢిల్లీ-110003
తేది: 15/04/2024

**ప్రకటన**

**విషయం: నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ బెంచ్‌లలో, జాయింట్ రిజిస్ట్రార్ ఉద్యోగాలు డిప్యూటేషన్ ప్రాతిపదికన భర్తీ.**

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT)లో ఈ క్రింద వివరించిన విధంగా దాని బెంచ్‌లలో ప్రస్తుతం ఉన్న/భవిష్యత్ ఖాళీల దిగువ ఉద్యోగాల భర్తీ నిమిత్తం దరఖాస్తులు కోరబడుతున్నవి.

| క్ర.సం. | ఉద్యోగం | బెంచ్ | జీతం లెవెల్ | ఉద్యోగాల సంఖ్య (టెంటటివ్) |
|---|---|---|---|---|
| 1 | జాయింట్ రిజిస్ట్రార్ | అహ్మదాబాద్ | లెవెల్-13 (రూ.123100-215900) | 1 |
| | | చెన్నై | | 1 |
| | | ముంబై | | 1 |


2. ఎంపికైన అభ్యర్థి అతడు/ఆమె దేనికైతే ఎంపికైనారో ఆ NCLT బెంచ్ వద్ద ఉద్యోగం చేయవలసి ఉంటుంది.
3. రోజ్‌గార్ సమాచార్/ఎంప్లాయిమెంట్ న్యూస్‌లోని ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులు దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది.
4. తదుపరి వివరాలకు దయచేసి www.nclt.gov.in ("Career" క్రింద) దర్శించండి.

సం/- (నవీన్ కుమార్ కాశ్యప్)
సెక్రటరీ-ఇన్-ఛార్జ్
నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్
CBC 07118/12/0005/2425


# తమిళనాడు, కేరళకు భారీ వర్షాలు

## ఉరుములు మెరుపులతో ఈదురుగాలులు

## ఓ మోస్తరు నుంచి కుంభవృష్టి: వాతావరణ శాఖ హెచ్చరిక




**చెన్నై, మే 17:** నైరుతి రుతుపవనాలు కొంత నెమ్మదిస్తున్నా దేశంలోకి ప్రవేశించే దిశగానే వస్తున్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. దక్షిణ అండమాన్ సముద్రంతోపాటు, ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఈనెల 19వ తేదీ ప్రవేశించే అవకాశాలున్నాయని, అందువల్లన ఈనెల 31వ తేదీవరకూ కేరళలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణ తమిళనాడు సమీపంలో కోమోరిన్‌ప్రాంతంలో తుపానులాంటి వలయం ఏర్పడిందని, ఇలా చివరకు లక్షద్వీప్‌వైపు వెళుతుందని ఈప్రభావం వల్ల దక్షిణాది రాష్ట్రాలు కుంభవృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు తమిళనాడు, కేరళ, దక్షిణ కర్ణాటక, కోస్తా ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో వచ్చే వారం రోజులపాటు కురుస్తాయని తెలిపారు. రానున్నరోజుల్లో ఒకమోస్తరు వర్షాలు 64.5 మిల్లీమీటర్లనుంచి 115.5 మిల్లీమీటర్లవరకూ తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్, కేరళ, మాహే, కర్ణాటకల్లో కురుస్తాయని వెల్లడించింది. ఈనెల 19 నుంచి 21వ తేదీవరకూ ఇలా వర్షపాతం నమోదవుతుంది. ఇక ఒకమోస్తరునుంచి భారీ వర్షపాతం అంటే 115.5 మిల్లీమీటర్లనుంచి 204.5 మిల్లీమీటర్లవరకూ తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్, కేరళ, మాహే, దక్షిణ కర్ణాటక తీం ప్రాంతాల్లో 21వ తేదీవరకూ వర్షాలు కురుస్తాయి. 20వ తేదీ ఒకమోస్తరునుంచి కుంభవృష్టి వర్షాలు అంటే 204.5 మిల్లీమీటర్లు అంతకంటే ఎక్కువ భారీ వర్షం తమిళనాడు, కేరళల్లో కురుస్తాయని అంచనావేసింది. తమిళనాడు, కేరళ, దక్షణ కర్ణాటకలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీచేసింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణరాష్ట్రాలకు యెల్లో వాచ్ జారీచేసింది. ఉరుములు మెరుపులతో పడే వర్షాలపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. పశ్చిమబెంగాల్‌లో 11వరకూ పిడుగుపాటు మరణాలు సంభవించాయి. తెలంగాణలో కూడా ఇదేవిదంగా ఇద్దరుచనిపోయారు. ప్రజలు ఇళ్లనుంచి బయటకు రావద్దని వాతారణంలో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది.

# రాహుల్ విజయంతోనే దేశాభివృద్ధి ముడిపడి ఉంది

## నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి మల్లు రవి

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** అఖిల భారత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విజయంతోనే దేశాభివృద్ధి ముడిపడి ఉందని గత పదేళ్ళుగా నిస్సారమైన పాలన అందించడంతో అనేక రంగాలలో భారత్ వెనుకబడి పోతున్నదని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి అన్నారు. శుక్రవారం రాయిబరేలి నియోజకవర్గంలోని దర్యాపూర్‌లో ఆయన ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. రవి మాట్లాడుతూ రాహుల్‌కు భారీ మెజార్టీ ఇవ్వాలని ప్రజలను కోరారు. రవి వెంట ఆచ్చంపేట శాసనసభ్యులు డా.వంశీకృష్ణా, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.


**ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరి-ఘట్‌కోపర్ లింక్ రోడ్, ఛాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093
INDOSTAR

**స్వాధీనతా ప్రకటన (నిబంధన 8(1) మరియు (2))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3) తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందులో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలువుయిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.

రుణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీన స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.

చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును. ప్రధానంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| రుణ ఖాతా నం. | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNHYDLAP-12220027727 | 1. రషీద్ బిన్ సలేష్ సాదీ, 2. అనురాధ మహేరి | రూ.1049941/- (రూపాయలు పది లక్షల నలభై తొమ్మిది వేల తొమ్మిది వందల నలభై ఒకటి మాత్రమే) తేది: 12-ఫిబ్రవరి-2024 | 16-05-2024 | సింబాలిక్ స్వాధీనం |

ఆస్తి కలిగినది: TS రంగారెడ్డి జిల్లా, జయ్‌పల్లి మునిసిపాలిటీ, శివారు కొత్తపేట Vg & Gp, ఎర్రకుంట గ్రామం వద్ద ఉన్న 130 చ.గజాలు లేదా 108.68 చ.మీటర్లు విస్తీర్ణం, మునిసిపల్ నం.5-43 కలిగి ఉన్న ఇంటి యొక్క భాగం మొత్తం అదంతా.

ప్రదేశం : రంగారెడ్డి, తెలంగాణ
తేదీ : 18.05.2024

సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున



GOVERNMENT OF INDIA
MINISTRY OF TEXTILES
OFFICE OF THE DEVELOPMENT COMMISSIONER (HANDICRAFTS)
**HANDICRAFTS AWARD 2023**

డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయం (హస్త కళలు) అసామాన్య హస్త వృత్తి కళా నిపుణులకు వృత్తి కళా రంగంలో పెంపుదల మరియు అభివృద్ధికి దోహదం చేసే ప్రతిభకు గుర్తింపుగా అత్యున్నత హ్యాండీ క్రాఫ్ట్‌ల అవార్డ్‌ల ప్రదానం ప్రకటిస్తున్నారు. అర్హులైన వృత్తి కళా శిల్ప నిపుణుల నుండి ఈ క్రింద పేర్కొన్న అవార్డ్ కేటగిరీల ప్రకారం 2023 హ్యాండీ క్రాఫ్ట్‌ల అవార్డ్‌లకు ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి.

| అవార్డ్ పేరు | కేటగిరీ | | అవార్డ్‌ల సంఖ్య |
|---|---|---|---|
| శిల్పగురు అవార్డ్ | వృత్తి నిపుణుల కేటగిరీ | | 05 |
| | మహిళలకు ప్రత్యేకంగా | | 01 |
| | మొత్తం | | 06 |
| జాతీయ స్థాయి అవార్డ్ | | | |
| 1 | క్రాఫ్ట్ కేటగిరీ | లోహ తయారీ | 01 |
| | | కలప పని | 01 |
| | | పేము & వెదురు & అటవీ-ఆధారిత ఉత్పత్తి | 01 |
| | | శిలా తయారీ | 01 |
| | | కుమ్మరి, సిరమిక్స్, టెర్రాకోట్టా | 01 |
| | | పెయింటింగ్స్ | 01 |
| | | స్వర్ణాభరణాలు మరియు అత్యంత విలువైన రత్నాలు | 01 |
| | | పేపర్ మేచీ క్రాఫ్ట్‌లు మరియు పేపర్ క్రాఫ్ట్‌లు | 01 |
| | | కళారూపాల వస్త్రాలు | 01 |
| | | చేతితో తయారైన కార్పెట్/రగ్స్/దర్రీలు | 01 |
| | | ఆటవస్తువులు, బొమ్మలు, తోలుబొమ్మలు, క్రీడా సామగ్రి, గాలిపటాలు | 01 |
| | | ముఖ్యమైన కళారూపాలు | 01 |
| | | మహిళా హస్త కళా నిపుణులు | 01 |
| | | 30 ఏళ్ల లోపు యువ హస్త కళాకారులు | 01 |
| | | దివ్యాంగ హస్త కళా నిపుణులు | 01 |
| | | కనుమరుగవుతున్న హస్త కళా రూపాలు | 01 |
| | | గిరిజన హస్త కళాకారులు | 01 |
| 2 | డిజైన్ నవ్య ఆవిష్కరణ | | 01 |
| 3 | స్టార్ట్-అప్ సంస్థలు/ఉత్పాదన కంపెనీ | | 01 |
| | మొత్తం | | 19 |

2. అర్హతా ప్రమాణాలు, వయస్సు, అనుభవం, దరఖాస్తు ఫారం వగైరాల మరింత సమాచారానికి డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయం (హ్యాండీ క్రాఫ్ట్) వెబ్‌సైట్ (www.handicrafts.nic.in) 'అడ్వర్‌టైజ్‌మెంట్' క్లిక్‌చే అనుసరించి చూడవచ్చును మరియు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. దరఖాస్తుదారుడు ఏ సమాచారం/సహాయానికి సమీపంలోని హ్యాండీ క్రాఫ్ట్ సర్వీస్ సెంటర్ (HSC)ను సంప్రదించవచ్చును.
3. సక్రమంగా నింపిన దరఖాస్తు, అన్ని విధాలా పూర్తి చేసినది, హ్యాండీ క్రాఫ్ట్‌ల ఎంట్రీలు/అవసరమైన డాక్యుమెంట్లతో సహా 20వ జూన్ తేదీ లేటెస్ట్‌గా మీకు సమీపంలోని హ్యాండీ క్రాఫ్ట్ సర్వీస్ సెంటర్‌కు దాఖలు చేయవలెను.

cbc 41103/13/0001/2425



**నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (NIOS)**
(ప్రపంచంలో అతి పెద్దవైన ఓపెన్ స్కూలింగ్ విధానం)
ISO 9001 : 2015 సర్టిఫైడ్
(భారత ప్రభుత్వం, విద్యా మంత్రిత్వ శాఖ ఆధీనంలోని స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ)
A-24/25, సెక్టార్-62, నోయిడా - 201309 U.P | వెబ్ సైట్: www.nios.ac.in
ప్రాంతీయ కేంద్రం: హైదరాబాద్, 4వ అంతస్తు, శ్రీకృష్ణ దేవరాయ తెలుగు బాషా నిలయం, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్-500001. ఫోన్: 040-24752859, 24750712

विद्याधनं सर्वधनप्रधानम्

**NIOS - సుశిక్షితులు అవ్వండి - సమర్థులు అవ్వండి**

**జాతీయంగా మరియు అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన జాతీయ స్థాయి స్కూల్ బోర్డ్**


**2024-25 కొరకు ప్రవేశ ప్రకటన**

సెకండరీ (10వ)
సీనియర్ సెకండరీ (12వ)
వృత్తి విద్యా కోర్స్‌లు మరియు ఓపెన్ బేసిక్ విద్యా కార్యక్రమం

ఇప్పుడే దరఖాస్తు చేయండి
24x7 అవాంతరం లేని ఆన్‌లైన్ ప్రవేశం
sdmis.nios.ac.in ద్వారా (అకడమిక్ కోర్స్‌ల కొరకు)
voc.nios.ac.in ద్వారా (వృత్తి విద్యా కోర్స్‌ల కొరకు)

గరిష్ఠ వయో పరిమితి లేదు
10వ తరగతికి 14 సంవత్సరాలు మరియు 12వ తరగతికి 15 సంవత్సరాలు కనీస వయో పరిమితి

- అనువైన సౌలభ్య పరీక్షా విధానం - ఒక సంవత్సరంలో 2 పబ్లిక్ పరీక్షలు
- సబ్జెక్ట్ కాంబినేషన్‌ల ఎంపిక
- అదనపు సబ్జెక్టులు
- విద్యా మరియు వృత్తి విద్యా సబ్జెక్ట్‌ల కాంబినేషన్
- ఆర్థిక వెసులుబాటుతో ఫీజుల చెల్లింపు విధానం
- ద్వంద్వ ప్రవేశం మరియు పార్ట్ అడ్మిషన్
- స్వయంసిద్ధ అధ్యయన సామాగ్రి
- ఆడియో, వీడియో ప్రోగ్రామ్‌లు
- లైవ్ ఇంటర్‌యాక్టివ్ తరగతులు
- కమ్యూనిటీ రేడియో
- "SWAYAM" ప్లాట్‌ఫాం ద్వారా డిజిటల్‌కు ప్రోత్సాహం
- 5 సంవత్సరాలకు క్రెడిట్ నిల్వ సౌకర్యం
- వ్యక్తిగత కాంట్రాక్ట్ ప్రోగ్రాం (PCP)
- ట్యూటర్ మార్క్‌డ్ ఎసైన్‌మెంట్ (TMA)
- ఆన్ డిమాండ్ పరీక్ష (ODE)
- ఇతర బోర్డ్‌ల నుండి 2 సబ్జెక్ట్‌ల ఉత్తీర్ణత వరకు క్రెడిట్స్ యొక్క బదిలీ
- పలు భాషలు మరియు సబ్జెక్ట్‌లు నేర్చుకోవడానికి స్వేచ్ఛ
- 92 వృత్తివిద్యా కోర్స్‌లు
- నైపుణ్య శిక్షణ కేంద్రాలు.



**ఆఫర్ చేయబడుతున్న ప్రోగ్రామ్‌లు**

**ఓపెన్ బేసిక్**
లెవెల్-ఎ (క్లాస్ III)
లెవెల్-బి (క్లాస్ V)
లెవెల్-సి (క్లాస్ VIII)

**సెకండరీ & సీనియర్ సెకండరీ**
19 భాషలతో సహా సెకండరీలో 38 సబ్జెక్ట్‌లు,
13 భాషలతో సహా సీనియర్ సెకండరీలో 43 సబ్జెక్ట్‌లు

**వృత్తి విద్యా**
ప్రస్తుతం వ్యవసాయం, ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ, ఆరోగ్య మరియు పారా మెడికల్, యోగా & ప్రకృతి వైద్యం, హోమ్ సైన్స్ మరియు హాస్పిటాలిటీ, కంప్యూటర్ మరియు ఐటి, బిజినెస్ & కామర్స్, టీచర్ ట్రైనింగ్ కోర్సుల విశాల ప్రాతిపదికగా 92 కోర్సులు ఆఫర్ చేయబడుతున్నవి

**ముందడుగు వేసి చదువుకోండి మరియు మీ ఆకాంక్ష సాధించండి**

పైన పేర్కొన్న సబ్జెక్ట్స్‌పై మరింత ఎక్కువ సమాచారానికి, ఫీజులు, అర్హత, NIOS అధ్యయన కేంద్రాల రాష్ట్ర-వారీ జాబితా,
NIOS ప్రాంతీయ/ ఉప-ప్రాంతీయ కేంద్రాల యొక్క చిరునామాలు, వగైరాలు
వెబ్‌సైట్ : www.nios.ac.in దర్శించండి లేదా లెర్నర్ సపోర్ట్ సెంటర్ (LSC) ను సంప్రదించండి.
టోల్ ఫ్రీ నం. 1800-180-9393 / ఇ-మెయిల్: lsc@nios.ac.in



వార్త

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

- స్వామి వివేకానంద

# కల్తీ సామ్రాజ్యానికి కాపలాదారులెవరు?


ధర్మా ధర్మాలు తెలియవని కాదు. మొదటిది వంటబట్టడం లేదు, రెండోది విడిచిపెట్టడం లేదన్నట్లుగా ఉంది కల్తీ విషయంలో పాలకులు అనుసరిస్తున్న వైఖరి. ప్రజా సంక్షేమం అని పదే పదే చెప్పుకునే పెద్దలకు కల్తీ వల్ల జరుగుతున్న అరిష్టాలు, అనర్థాల గురించి తెలియంది కాదు. దేశవ్యాప్తంగా ఈ కల్తీ కారణంగా కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు, అసువులు బాస్తున్నారు. ఇంకొందరు ఏళ్ల తరబడి మంచానికే పరిమితమై కృంగికృశించిపోతున్నారు. ఇలా ఎందుకో ఏమోకానీ ఈ కల్తీని అరికట్టే విషయంలో పాలకులు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారని విమర్శలు ఏనాటి నుంచో ఎదుర్కొంటున్నారు. ఫలితంగా కల్తీ పొగమంచులా అంతటా విస్తరిస్తున్నది. తినే పప్పులో కల్తీ, నూనెల్లో కల్తీ, కారంలో కల్తీ చివరకు ప్రాణాపాయ స్థితి నుండి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. అదే కాదు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. అదీ ఇది అనకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. రాను రాను ఈ కల్తీ మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే కల్తీకి, అవినీతికి అవినాభావ సంబంధం ఉంది. ఒకటి విడిచి మరొకటి ఉండదు. అందుకే అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ పెరిగిపోతున్నది. మరోపక్క దీనిని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. ఆ చట్టాలను అమలు చేసి కల్తీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయలు ప్రజాధనం వెచ్చించి లక్షల సంఖ్యలో దేశవ్యాప్తంగా అధికారులను నియమించారు. అప్పుడప్పుడు జనం కన్నీరు తుడవ డానికి, తమ ఉనికిని గుర్తు చేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారే తప్ప ప్రజల ఆరోగ్యంతో ప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ కల్తీని నిరోధించేందుకు నిర్మా ణాత్మకమైన, పటిష్టమైన చర్యలు చేపట్టలేకపోతున్నారు. పోని ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదంటే అదీ లేదు. ఇందులో రహస్యం లేదు. పరిశోధించి, పరిశీలించి రాత్రింబవళ్లు శ్రమించి మాటువేసి పట్టుకోవలసిన పని అంతకంటే లేదు. కల్తీ అమ్మకాలు రహస్యంగా జరగడం లేదు. ఇందులో దొంగచాటు అసలే లేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి అమ్ముకుంటున్నారు. ఇదెక్కడో మారుమూల గ్రామాల్లో కూడా జరగడం లేదు. ఇక్కడా, అక్కడా అనితేడా లేకుండా దేశంలోని అన్ని పట్టణాల్లోనూ, నగరాల్లోనూ జరుగుతున్నది. పరిశుభ్రమైన ఆహారం ప్రజలందరికి అందేలా చూడడం పాలకుల బాధ్యత. మారిన కాలమాన పరిస్థితుల్లో ప్రజల జీవన శైలి ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుండడంతో వ్యాపారాల్లో పోటీ తీవ్రమవుతుంది. ఆ పోటీని తట్టుకునేందుకు కొందరు కల్తీకి పాల్పడుతూ తక్కువ ధరలకే సరుకులు విక్రయిస్తున్నారు. మరొకపక్క సిద్ధం చేసిన ఆహారం వైపు మొగ్గు చూపడం ఇటీవల ఎక్కువైపోయింది. వారిని ఆకర్షించేందుకు దుకాణాదారులు తినుబండారాలు, ఆహార పదార్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనీకాలు, రంగులు కలుపుతున్నారు. ఇలాంటి వాటిని ఆహారంగా తీసుకోవడం వల్ల దేశవ్యాప్తంగా పదికోట్ల మందికిపైగా రకరకాల వ్యాధులకు గురవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల వెల్లడించింది. ఇదే పరిస్థితి కొనసాగితే మరో ఆరేళ్ల నాటికి ఈ సంఖ్య పదిహేను కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ కల్తీ విశ్వరూపం చూపిస్తున్నది. ప్రతి పది మందిలో ఒకరు కలుషిత ఆహారం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ కారణంగానే యేటా నాలుగున్నర లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. కల్తీ ప్రధానంగా ఐదేళ్లలోపు చిన్నారులపై ప్రభావం చూపుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. కలుషిత కల్తీ ఆహారం వల్ల అతిసారం, కేన్సర్, గుండె, కిడ్నీ తదితర రెండువందల రకాలకు పైగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యరంగ నిపుణులు ఏనాటి నుంచో హెచ్చరిస్తున్నారు. తాజాగా వ్యవసాయరంగాన్ని కూడా ఈ కల్తీ అతలాకుతలం చేస్తున్నది. ముఖ్యంగా ఎరువులు, క్రిమిసంహారక మందులలో కల్తీ పెరగడంతో వ్యవసా యోత్పత్తులపై తీవ్ర ప్రభావం చూపడమేకాక ఆరోగ్యాల ను కూడా హరించి వేస్తున్నాయి. ఇక నిరుపేదల నుండి కోటీశ్వరులు నిత్యం వాడే కాఫీ పొడిలో కూడా కల్తీ పెద్ద ఎత్తున జరుగుతున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా యేటా ఈ కాఫీ, టీ పొడి దాదాపు నలభై కోట్లకుపైగా వాడుతుండగా తెలుగు రాష్ట్రాల్లో మూడు కోట్లకుపైగా వినియోగిస్తున్నట్లు అంచనా. ఇందులో కూడా భారీ ఎత్తున కల్తీ జరుగుతున్నది. నూనెల్లో కల్తీ కోట్లాది మంది ఆరోగ్యంపై కాటువేస్తున్నది. దేశంలో విలయతాండవం చేస్తున్న ఈ కల్తీని నియంత్రించేందుకు, నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టలేకపోతున్నారు. అప్పుడప్పుడు జనం కన్నీరు తుడవడానికి తమ ఉనికిని గుర్తు చేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారు. దేశప్రజలకు సురక్షితమైన ఆహారం అందించినప్పుడే ఉత్పాదకత పెరుగుతుంది. ప్రజలపైన, ప్రభుత్వంపైన వైద్యఖర్చుల భారం తగ్గుతుంది.

లక్ష్యం ఎంత ఉన్నతంగా ఉంటుందో దాన్ని సాధించడానికి ఎంచుకునే మార్గం కూడా అంతే సమున్నతంగా ఉండాలి.



రామకృష్ణ పరమహంస

వారసత్వంగా సంక్రమించిన దానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



డార్విన్

# ప్రజావాక్కు



## ఓటరుకు మళ్లీ మామూలే!

ఓటర్లు ఇంతవరకు ముసిముసి నవ్వులతో మురిసిపోయే వారు. అసామాన్య నాయకులు సామాన్య అసామాన్య ఓటర్లకు ఇచ్చిన విలువను మరువలేనిది. కూలికోసం మనిషిని చూద్దామని సెంటరుకెళ్తేఎన్నికలు పూర్తయేంతవరకు మీకు పని చేసేవారెవరూ దొరకరని అక్కడున్న ఒక పెద్దాయన చెప్పినమాట. ఎందుకలా అంటే ఎందుకంటారేంటి ఎవరి పార్టీ అయినా పర్వాలేదు పిలిచి వారి జెండాపట్టి ఆ క్షణానికి వారితో తిరగడం వల్ల ఆ రోజుకు కావలసిన బిర్యాని ప్యాకెట్, మందుబాటిల్స్, సరిపడా కూలీ అందుతాయి. అంతేకాదు పెద్దల వద్ద కావలసినంత గౌరవంతో రారాజులా కనిపిస్తాడు. అటువంటిది ఎలా వస్తారు అని ఆయన సమాధానం. ఎల్లప్పుడూ ఇలా ఎన్నికలు జరిగితే మేమెల్లప్పుడూ రారాజులమే ఇదివారి సమాధానం. మళ్లీ ఐదుసంవత్సరాలకే. అంటూ రోజూ పనికోసం మామూలుగా వెతుకుతూ బతకడమేనన్నారు.

-డా. దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## యాంటి బయాటిక్స్‌తో ప్రమాదం

వ్యాధుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించే యాంటీ బయోటిక్స్ విచ్చలవిడి వాడకంపై భారతీయ ఆరోగ్య సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, అవగాహనలోపం కారణంగా యేడాదికి యేడాది వీటి విచ్చలవిడి వినియోగం దేశంలో పెరుగుతూనే ఉంది. గత దశాబ్ద కాలంలో 30శాతం వినియోగం పెరిగినట్లు 2021లో విడుదలైన ప్రపంచ యాంటిబయాటిక్స్ నివేదిక నిర్ధారించింది. నిపుణుల అంచనా ప్రకారం యాంటిమైక్రోబియల్ రెసిస్టెన్స్ కారణంగా 2050 నాటికి యేటా కోటి మంది మరణిస్తారని అంచనాలు వెలువడ్డాయి. అత్యధికంగా మందులు వాడే దేశాల్లో మనదేశానిదే మొదటిస్థానం.

- ఎం. రాజేష్, వరంగల్ జిల్లా

## మత్తులో యువత

మాదకద్రవ్యాలు అతిపెద్దసమస్యగా పరిణమించాయి. మాదకద్రవ్యాలకు బానిసలుగా మారడంతో యువత జవసత్వాలు సన్నగిల్లి యవ్వనంలోనే శారీరకంగా, మానసికంగాఅనారోగ్యానికి గురవుతున్నారు. జీవచ్ఛవల్లా జీవిస్తున్నారు. రోజుల తరబడి మత్తులోముంచెత్తే ఈ మహమ్మారి యువతను లక్ష్యంగా చేసుకుంటుంది.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## వడ్లకు బోనస్ వర్తింపచేయాలి

రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నాయి. కళ్లాల్లోని వడ్లు తడుస్తూ ఉన్నాయి. అన్నిరకాల వడ్లకు బోనస్ వర్తింపచేసి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. గురువారం కురిసిన అకాల వర్షానికిధాన్యం తడిసి ముద్దయింది. రానున్న ఐదురోజులు భారీ వర్షాలుంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరిస్తున్నది. అందువల్ల రైతులుమరింత నష్టపోకుండా చూడాల్సి న బాధ్యత ప్రభుత్వానిదే. రాష్ట్రంలో పండించే ధాన్యంలో 20 శాతం మాత్రమే సన్నబియ్యం పండించే రైతులు, 80శాతం దొడ్డు బియ్యం పండించే రైతులు ఉన్నారు. వాళ్ల అత్యధికులు సన్న, చిన్నకారు రైతులే. కాంగ్రెస్ పార్టీ తనఎన్నికల ప్రణాళికలో క్వింటాల్ వడ్లకు రూ. 500బోనస్ చెల్లిస్తామంటూ వాగ్దానంచేసింది. ఇప్పుడు సన్నబియ్యం పండించే రైతులకు మాత్రమే బోనస్ వర్తిస్తుందనే వార్తలు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ఫిషింగ్ హబ్‌లు ఏర్పాటు చేయాలి

వృద్ధి అంటే ఉపాధితో కూడినది అయి ఉండాలి. ఉపాధి లేని వృద్ధి ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. అయితే ఉపాధి కొనసాగించేలా ఉండాలి. అంతే కాని పరిణామంలో కాదు. దేశం అరవై కోట్ల యువతతో ఉన్నప్పుడు వారిని సరైన దారిలో వినియోగించుకుంటేనే దేశం నిజమైన వృద్ధిని సాధిస్తుంది. దేశంలో ప్రభుత్వం స్కిల్ ఇండియా లాంటి స్కీంలను ఎక్కువ పరిణామంలో అమలు చేయాలి. ఈశాన్య రాష్ట్రాలకు అమలు చేసిన వైబ్రెంట్ గ్రామాల కార్యక్రమం ఉత్తర దక్షిణాది రాష్ట్రాలకు కూడా అమలు చేయాలి. దక్షిణాది రాష్ట్రాలలో తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలను చేనేత హబ్‌లుగా తీర్చిదిద్దాలి. ఆంధ్రప్రదేశ్, కేరళ లాంటి రాష్ట్రాలను ఫిషింగ్ హబ్‌లుగా తీర్చిదిద్దాలి. డ్రైపోర్టులు స్థాపనకు అవకాశాలు పుష్కలంగా ఉన్న నేపథ్యంలో ఆ దిశగా అడుగులు వేయాలి.

-భారత అవినాష్, జనగామ

## మామిడి రైతులను ఆదుకోవాలి

రాష్ట్రంలో పడుతున్న అకాలవర్షాలకు మామిడి రైతులు నష్టపోతున్నారు. ఈ యేడాది సరైన దిగుబడి లేక పెట్టుబడి ఖర్చులు కూడా వెళ్లడం లేదని రైతులు వాపోతున్నారు. దానికితోడు గాలివానలకు మామిడికాయలు సగంరాలిపోతున్నాయి. దీంతో రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఏ ఓటు ఏదరికో.. తెగని టెన్షన్

**సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతూ అణగదొక్కబడుతున్న వర్గాలన్నింటిని ఏకం చేయాలనే ప్రయత్నం ఈసారి కూడా సఫలీకృతం కాలేదనే చెప్పొచ్చు. ఏదిఏమైనా పథకాలు, పాపాలు పక్కనబెట్టి కొన్ని ప్రాంతాల్లో కులప్రాతిపదికపైనే ఓటువేసినట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ ఓటు ఎటో చెప్పలేని స్థితి. పైకి ఎంత గంభీరంగా కన్పించినా పత్రికావిలేకరుల సమావేశం పెట్టి తమపార్టీకే విజయం అని ఎవరికి వారు చెప్పుకుంటున్నా ప్రతినాయకుడిలో అనుమానం, భయం రాజ్యమేలుతున్నది. ఇంకొకపక్క ఎక్కడో మనసులో ఇవిఎంలపైన, వాటి భద్రతపైన అనుమానాలు పెరుగుతున్నాయి. ఇక ఎన్నికలపై కోట్లాది రూపాయల పందెలు పెడుతున్నారు.**

దామెర్ల సాయిబాబ

టెన్షన్, టెన్షన్ అందులో మామూలు టెన్షన్ కాదు. కొందరు రాజకీయ నాయకులకు, బెట్టింగ్ రాయుళ్లకు నరాలు చిట్లిపోయే టెన్షన్. ఒకటి, రెండు గంటలు కాదు. ఒకటి, రెండు రోజులు కాదు. ఏకంగా మూడు వారాలకు పైగా టెన్షన్ భరించడం మామూలు విషయం కాదు. అది అనుభవించేవారికే తెలుసు. దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికలు మొదటి, రెండు, మూడు దశల్లో అయితే ఇంకా ఎక్కువ కాలం టెన్షన్ పడాల్సి వస్తుంది. భారతదేశమంతా ఎన్నికలు ఒక ఎత్తైతే తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ఫలితాలపై పెరుగుతున్న టెన్షన్ అంతా ఇంతా కాదు. సోమవారం రాత్రి పోలింగ్ ముగిసినప్పటి నుంచి కొందరు రాజకీయ నాయకులు పడిన, పడుతున్న మానసిక సంఘర్షణ మాటల్లో వర్ణించలేం. టెన్షన్ తగ్గించుకునేందుకు ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తున్నా, పుణ్యతీర్థాలకు వెళ్తున్నా, మనసును మరల్చేందుకు ఎంత ప్రయత్నించినా వారి అంతరంగాలు మాత్రం ఇవిఎంల చుట్టే తిరుగుతున్నాయి. విదేశాలకు పోయినా, మనిషి అక్కడ ఉన్నా మనసు మాత్రం ఇక్కడే ఈవిఎంల చుట్టే తిరుగుతుంటుంది. సోమవారం రాత్రి నుంచి లెక్కల మీద లెక్కలు, అంచనాల మీద అంచనాలు కాగితాలపై వేయడం, చించడం, అటూ ఇటూ తిప్పి తమకు అనుకూలంగా తయారు చేసుకోవడం గెలుపు తమదే అన్నట్లు తాత్కాలికంగా సంతృప్తి చెందడం, మరుక్షణంలోనే అనుమానం, ఇతరులు వేసిన లెక్కలపైనే కాదు, తాము రాత్రింబవళ్లు వేసుకున్న లెక్కలపై కూడా సందేహం. ఏది నమ్మాలో, ఏది నమ్మకూడదో తెలియని అయోమయ పరిస్థితి. ఇక సెల్‌ఫోన్లకు విరామం లేకుండా పోతున్నది. అభిమానులకు, కార్యకర్తలకు నిర్విరామంగా ఫోన్ చేయడం, మండలాలవారీగా బూత్‌ల వారీగా, ఓట్ల వివరాలు సేకరించడం, అందులో తమ పార్టీకి ఎన్ని ఓట్లు పడి ఉంటాయో గుచ్చి గుచ్చి అడిగి సేకరించడం, అడిగిందే అడగడం వారు చెప్పే మాటలతో సంతృప్తి చెందడం, మళ్లీ అంతలోనే అనుమానం ప్రత్యర్థి పార్టీ లెక్కలు ఎలా ఉన్నాయో ఆరా తీయడం, కౌంటింగ్‌కు రోజులు దగ్గరకు వచ్చేకొద్దీ టెన్షన్ పెరిగిపోతున్నది. పోటీలో ఉన్న అభ్యర్థులకే కాదు పార్టీ నేతలు, సహచరులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పడుతున్న టెన్షన్ వర్ణనాతీతం. ఇప్పుడు రాజకీయాల పట్ల ప్రజల్లో కూడా కొంత ఆసక్తి పెరిగింది. ఓటింగ్ సరళిని చూస్తే అది గమనించవచ్చు. తెలంగాణలో పదిహేడు లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగడంతో ఆస్థాయిలో టెన్షన్‌లేదని చెపొచ్చు. కానీ పోటీలో ఉన్న మూడు ప్రధాన పార్టీలు ఎవరికి వారు తమకు డబుల్ నెంబర్ సీట్లు వస్తాయని చెప్పుకొంటున్నారు. ఎవరి లెక్కలు వారివి. ప్రజల్లో మాత్రం చర్చ అంతా రాజకీయాల చుట్టే తిరుగుతున్నది. ఎక్కడికి వెళ్లినా, ఎవరిని కదిలించినా ఎన్నికల ముచ్చట్లే తప్ప మరో ప్రశ్నకు తావు లేకుండాపోతున్నది. ఏ పార్టీ గెలుస్తుందనే ప్రశ్నలే. ఫలానా పార్టీ గెలవ లేదని చెప్తే అలా ఎందుకని లెక్కలు వేసి వాదనలు వినిపించి ఏదో వెయ్యి, రెండువేల ఓట్ల మెజార్టీతో గెలవదా? గెలుస్తారనే విధంగా మెప్పించి, ఒప్పించి సంతృప్తి చెందుతున్నారు. ఇక రాజకీయ పరిశీలకులు పత్రికావిలేకరులు, కేంద్ర, రాష్ట్ర నిఘా విభాగం అధికారులు, ఎవరికి తోచిన విధంగా అంచనాలు వేసి జనం మీదకు వదులుతున్నారు. వాట్సాప్‌లు అందుబాటులో ఉండడంతో అంచనాలకు కూడా అదుపు లేకుండాపోతున్నది. ఇవి చాలదన్నట్లు ఎవరికి వారు సొంత సర్వేలు చేయించుకుని లెక్కలు వేసుకొని సంతృప్తి చెందుతున్నారు. మరికొన్ని ఏజెన్సీలు సర్వేలుచేసి అంచనాలు ఆయా పార్టీలకు అందిస్తున్నాయి. బహిరంగంగా ప్రకటించడానికి ఎన్నికల కమిషన్ నిబంధనలు అంగీకరించకపోవడంతో బయటకు వెల్లడించలేకపోతున్నాయి. కానీ వారివారి సర్వేలు ఆయా పార్టీలకు అందిస్తున్నారు. కొన్ని సర్వేలు అయితే రోజుకొక తీరుగా మారిపోతున్నాయి. ఇక ఈ సర్వేల ఆధారంగా రాజకీయ నేతలు తాము అధికారంలోకి వచ్చినట్లే భావించి ప్రమాణస్వీకార

## ఒక్క మాట

కార్యక్రమాలకు కూడా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. బాధ్యత గల పదవుల్లో ఉన్న నేతలు సైతం ఈ సర్వేల ఆధారంగా పత్రికావిలేకరుల సమావేశం పెట్టి తాము అధికారంలోకి కచ్చితంగా రాబోతున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఎవరు ఎన్ని సర్వేలు చేసినా అవన్నీ వాస్తవానికి ఏమేరకు దగ్గరకు ఉంటాయో చెప్పలేం. అంతెందుకు సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశంలో మొదటిసారి డొనాల్డ్‌ట్రంప్ పోటీ చేసినప్పుడు ఆయన అధ్యక్షపీఠం అధిష్టిస్తారని ఒక సర్వే కూడా అంచనా వేయలేకపోయింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఒక రాజకీయ నాయకుడు ఒకటి, రెండు సర్వేల అంచనాలు దాదాపు ఫలితాలకు దగ్గరగా ఉండడంతో ఆయన సర్వేలకు ఎక్కడలేని ప్రాధాన్యత, ప్రాముఖ్యత లభించింది. కొన్ని ఎన్నికలు పోలింగ్ తర్వాత ఆయన సర్వేల కోసం ఎదురుచూసిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ ఆ తర్వాత ఆయన జరిపిన సర్వేలు ఘోరంగా విఫలం కావడంతో జీవితంలో సర్వేలు చేయనని రాజకీయాల నుంచి విరమించుకుంటున్నానని ప్రకటించి అన్న మాట ప్రకారం నిష్క్రమించారు. గతంలో ఎన్నోసార్లు అంచనాల్లో అపార అనుభవం ఉన్న కొమ్ములు తిరిగిన పండితులు సైతం బోర్లపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అలాని అన్ని సర్వేలు తప్పని చెప్పడం లేదు. కొన్నిసార్లు వాస్తవానికి దగ్గరై ఉండొచ్చు. రకరకాల సర్వేలు వెల్లడయినప్పుడు ఏదోఒక సర్వేనిజం కాకతప్పదు. ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కూటమి వైఎస్సార్‌సిపి మధ్య తీవ్ర పోటీ జరుగుతున్నది. అటు కూటమికానీ, ఇటు వైఎస్సార్‌సిపి పార్టీ కానీ రెండింటిలోనే ఎవరో ఒకరు గెలుస్తారు. అధికార పీఠాన్ని అధిష్టిస్తారు. కొన్ని సర్వేలు కూటమికి అనుకూలంగా ఉంటే మరికొన్ని సర్వేలు వైఎస్సార్‌సిపికి అనుకూలంగా ఉన్నాయి. ఏదో ఒకటి కచ్చితంగా నిజం కాకతప్పదు. ఇలా కరెక్ట్ అయిన వారు తమ సర్వేలు వాస్తవమని పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటారు. అంచనాలు తప్పినవారు రకరకాల కారణాలు వెతికి సమర్థించుకునే ప్రయత్నం చేస్తారు. ప్రజలు కూడా పెద్దగా పట్టించుకోరు. గత రెండు, మూడు దశాబ్దాలుగా జరుగుతున్న తుంతు ఇది. మొత్తం మీద కొందరి నేతలకు కలలో కూడా ఇవిఎంలే కన్పిస్తున్నాయి. తెలుగురాష్ట్రాల్లో ఓటర్లు మాత్రం ఈసారి చాలా గుంభనంగా ఉన్నారు. ఎవరు మీటింగ్‌లు పెట్టినా తండోపతండాలుగా వచ్చారు. ఎవరు అడిగినా మీకే మా ఓటు అన్నారు. ఎన్ని డబ్బులు ఇచ్చినా తీసుకున్నారు. మరికొందరు ఎందుకు ఇంత తక్కువ ఇస్తున్నారని నిలదీసి అడిగి పుచ్చుకున్నారు. ఎక్కువ, తక్కువ అనే కానీ అన్ని పార్టీల వద్ద డబ్బులు డిమాండ్ చేసి తీసుకొన్నారు. ఓటు మాత్రం ఎవరికి వేశారో ఆ పరమాత్ముడికే తెలియాలి. ఎన్ని నిబంధనలున్నా, మరెంత నిఘా ఉన్నా పెద్దఎత్తున డబ్బు వెదజల్లారు. కోట్లాది రూపాయలు గుమ్మరించినా వేలాది లీటర్ల మద్యం పారించినా మరొకపక్క తమకు అంతోఇంతో ఓటు బ్యాంకు ఉందని చెప్పుకున్నా కచ్చితంగా గెలుస్తామనే నమ్మకం లేదు. మళ్లీ అనేక అనుమానాలు వారిలో రేకెత్తిస్తున్నాయి. ఇచ్చిన డబ్బులు ఓటర్లకు చేరిందా? మధ్యలో వాళ్లు భోంచేశారా? ఒకవేళ చేరినా డబ్బు తీసుకున్నవారు మనకే ఓటు వేశారా? ప్రత్యర్థుల దగ్గర కూడా డబ్బులు తీసుకున్నారనే వార్తలు అన్ని పార్టీలను కలవరపరుస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో డబ్బులు ఇచ్చిన వారి డిమాండ్ మేరకు మీకే ఓటు వేస్తామని ప్రమాణాలు చేశారు. ఇలా అన్నిపార్టీల నుండి డబ్బులు తీసుకొని అందరికి ప్రమాణాలు చేయడంతో ఎవరికి ఓటు వేశారో తెలియని పరిస్థితి. అందరూ ఓటర్లు అలా చేశారని చెప్పడంలేదు. కొద్దిశాతం మాత్రమే. సొంత ఖర్చులతో విదేశాల నుండి వచ్చి ఓటు వేసిన వారెందరో ఉన్నారు. పొరుగు రాష్ట్రాల్లో ఉన్న వారు ముఖ్యంగా హైదరాబాద్‌లో ఉన్న లక్షలాది మంది ఎన్నో వ్యయప్రయాసలు భరించి స్వస్థలాలకు వెళ్లి ఓటువేసి వచ్చారు. ఈసారి ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాల్లో కులాలవారీగా ఓట్లు చీలిపోయినట్లు చెబుతున్నారు. ఇది పైకి అంతగా కన్పించకపోయినా ఓట్ల రూపంలో డబ్బాల్లో చేరుకున్నట్లు చెబుతున్నారు. గతంలో ఈ కులాభిమానాలు నేతలు అంత రంగాల్లోఉన్నా అంతగా బయటపడనిచ్చేవారు కాదు. సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతూ అణగదొక్కబడుతున్న వర్గాలన్నింటిని ఏకం చేయాలనే ప్రయత్నం ఈసారి కూడా సఫలీకృతం కాలేదనే చెప్పొచ్చు. ఏదిఏమైనా పథకాలు, పాపాలు పక్కనబెట్టి కొన్ని ప్రాంతాల్లో కులప్రాతిపదికపైనే ఓటువేసినట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ ఓటు ఎటో చెప్పలేని స్థితి. పైకి ఎంత గంభీరంగా కన్పించినా పత్రికావిలేకరుల సమావేశంపెట్టి తమపార్టీకే విజయమని ఎవరికివారు చెప్పుకుంటున్నా ప్రతినాయకుడిలో అనుమానం, భయం రాజ్యమేలుతున్నది. ఇంకొకపక్క ఎక్కడో మనసులో ఇవిఎంలపైన, వాటి భద్రతపైన అనుమానాలు పెరుగుతున్నాయి. ఇక ఎన్నికలపై కోట్లాదిరూపాయల పందాలుపెడుతున్నారు. కొందరు క్రికెట్ బుక్కిలు రంగంలో దిగినట్లు చెప్తున్నారు. ఆ బెట్టింగ్‌రాయుళ్లు పడుతున్న టెన్షన్ అంతాఇంత కాదు. ఏది ఏమైనా ఈ టెన్షన్ జూన్ నాలుగోతేదీ వరకు పడాల్సిందే. •

# విద్యుత్‌లో నేటి పొదుపే రేపటికి వెలుగు


మేకిరి దామోదర్

నేటి ఆధునిక టెక్నాలజీ కాలంలో విద్యుత్ అత్యవసరంగా మారింది. విద్యుత్ లేనిది ప్రగతి కుంటుపడి సమాజంలో కారు చీకట్లు కమ్ముకుంటాయి. ఇది నీరు, బొగ్గు, సౌరశక్తిల ద్వారా ఉత్పత్తి అవుతుంది. ఈ సహజ వనరులు మానవుల మితిమీరిన స్వార్థంతో కరిగిపోతున్నాయి. విద్యుత్ వినియోగం రోజురోజుకు గణనీయంగా పెరిగిపోతోంది. వినియోగదారుల అవసరాల మేరకు ఉత్పత్తి చేయలేకపోతున్నారు. నీరు, బొగ్గు, లభ్యమయ్యే కేంద్రాలైన ప్రాజెక్టుల్లో నీరు, బొగ్గు నిక్షేపాలు నానాటికి తరిగిపోవడం చూస్తున్నాం. పుష్కలంగా లభించే సౌరశక్తితో తయారు చేసే విద్యుత్ ఉత్పత్తి భారం అవుతుంది. ప్రభుత్వాలు విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేకశ్రద్ధ, నిధులు కేటాయించాలి. ఇది రాత్రికిరాత్రి ఉత్పత్తి చేసేదికాదు. కానీ వినియోగం మాత్రం నానాటికీ పెరిగిపోతుంది. అదేవిధంగా ప్రజలు విద్యుత్ వినియోగ డిమాండ్ మేరకు తగ్గట్టుగా ఉత్పత్తి అందని వేళ డబ్బును, నీటిని పొదుపు చేసినట్లే విద్యుత్ విలువ తెలుసుకొని దాన్ని ఎంతో పొదుపుగా వాడుకుంటే అంత మంచిది. లేకపోతే భవిష్యత్తు అంధకారమే. వృధా చేయకపోవడం అంటే ఉత్పత్తి చేయడమే. ప్రభుత్వం సౌర విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టిసారించాలి. వేసవివేళ మన రాష్ట్రం తోపాటు దేశవ్యాప్తంగా అనూహ్యంగా విద్యుత్ వినియోగం, డిమాండ్ పెరిగిపోతుంది. కేంద్ర విద్యుత్ మండలి తాజా నివేదిక ప్రకారం రాష్ట్ర విద్యుత్ వినియోగం, డిమాండ్ పెరి గిపోతుంది. ఈ యేడాది మార్చిలో 9,009 మిలియన్ యూనిట్ల వినియోగంతో తెలంగాణ దేశంలో ఆరో స్థానంలో నిలిచింది. మహారాష్ట్ర (18,795 మి.యూ), గుజరాత్ (12,948 మి.యూ), తమిళనాడు (11,929 మి.యూ), ఉత్తరప్రదేశ్ (10,507), కర్ణాటక (10,018) వరుసగా తొలి ఐదు స్థానాల్లో ఉన్నాయి. ఏపిలో (7,358 మి.యూ) విద్యుత్ వినియోగమైంది. ఏపితోపాటు



మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ తదితర రాష్ట్రాల కన్నా తెలంగాణ ముందు స్థానంలో ఉంది. ఈ మేరకు విద్యుత్ మండలి (సీఇఏ) తాజా నివేదికలో వెల్లడించింది. తెలంగాణలో రోజువారి విద్యుత్ వినియోగం కూడా నానాటికి అనూహ్యంగా పెరుగుతుంది. ఉదాహరణకు 2023 మే1న ఒక రోజు మొత్తం వినియోగం 136.89 మిలియన్ యూనిట్లు అంటే 2024లో అదే రోజు మే1న 222.58మి. యూనిట్లకు పెరిగింది. ఈస్థాయిలో వినియోగంలో ఉన్న పలురాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో నిరంతర నాణ్యమైన విద్యుత్‌సరఫరా అవుతుంది. తెలంగాణలో మాత్రం 9,009 మి. యూనిట్లు అవసరమైతే 100 శాతం సరఫరా అయింది. తెలంగాణలో మార్చి 14న అత్యధికంగా 15,623 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. రాష్ట్రంలో 24గంటల నాణ్యమైన కరెంటు సరఫరా సక్రమంగా జరుగుతుంటేనే వినియోగం బాగా పెరుగుతుంది. ఇలాంటి పరిణామాలలో పొదుపు చాలాఅవసరం. రాష్ట్రంలో సింగరేణి బొగ్గుగనులతో రామగుండం ఎన్టీపిసిలోనే కాకుండా ఇంకా చాలాప్రదేశాలకు ఈ బొగ్గును తీసుకుపోయి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. ఇలా తయారైన విద్యుత్ దక్షిణ భారతదేశానికంతా వెలుగును పంచుతుంది. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో విద్యుత్‌డిమాండ్, వినియోగం రాష్ట్రాల వారీగా గణాంకాలను కేంద్రం విద్యుత్ మండలి తాజా నివేదిక వెల్లడించింది. ఒక్క రోజు నమోదైన అత్యధిక డిమాండ్ 2.21 లక్షల మెగావాట్లకు పైగా ఉంది. మనదేశంలో అన్నిరకాల విద్యుత్ కేంద్రాలస్థాపిత ఉత్పత్తిసామర్థ్యం దాదాపు 4.42 లక్షల మెగావాట్లు ఉన్నందున కొరతలేకుండా నిరంతర సరఫరాకు అవకాశంఉంది. కానీ ఇప్పటికీ కొన్నిరాష్ట్రాల్లో అవసరమైనంత విద్యుత్ సరఫరా చేయలేక అప్పుడప్పుడకోతలు విధిస్తున్నారు. గరిష్ట డిమాండ్లో మహారాష్ట్ర (28,735 మెగావాట్లు), గుజరాత్ 21,843 మెగావాట్లు, ఉత్తరప్రదేశ్ (21,243 మెగావాట్లు), తమిళనాడు (19,054), కర్ణాటక (17,220), తొలి ఐదుస్థానాల్లో ఉన్నాయి. దేశంలోనే పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కన్నా మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడులో అత్యధికంగా కరెంటు వినియోగం ఉంది. •

# జీవ వైవిధ్యానికి భద్రత మనిషి చేతుల్లోనే..



ఐ.ప్రసాదరావు

భూమిపై జీవాల మధ్య బేధాన్నే జీవ వైవిధ్యం అంటారు. ఈ రోజు భూమిపై ఉన్న వివిధ జాతుల మధ్య వైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల పరిణామం. సుమారు 1.75 మిలియన్ జీవరాశులు ఉన్నాయి అని అంచనా. ఈ భూమి మీద జీవరాశులు కాలానుగుణంగా ఏర్పడి, ఒకదానితో ఒకటి ప్రభావమై జీవనం సాగిస్తున్నాయి. మానవ మనుగడకు జీవవైవిధ్యం అత్యంత అవశ్యకం. అతి శీతల ప్రాంతం నుంచి అతి ఉష్ణమండల ప్రాంతాల వరకూ అనేక జీవులు ఏర్పడి మనుగడ సాగిస్తున్నాయి. అయితే మానవుని చర్యల మూలంగా జీవవైవిధ్యం ప్రమాదంలో పడింది. ముఖ్యంగా పారిశ్రామికీకరణ ఆకాశహార్మ్యల నిర్మాణం, అడవుల నరికివేత (నేడు నల్లమల అడవుల్లో ఎర్రచందనం కోసం, గంధం చెక్కల కోసం, కలప స్మగ్లర్ల వ్యాపారం), గనుల ఖనిజాలు తవ్వకాలు, ప్రాజెక్టుల నిర్మాణాలు, కొండలు గుట్టలు యధేచ్ఛగా తవ్వటం, ఇసుక మాఫియా ముఖ్యంగా ప్రకృతి వనరులు దోపిడీ వలన అనేక జీవరాశులు కనుమరుగవుతున్నాయి. రాజకీయ, పెట్టుబడిదారుల చేతుల్లో ఈ రోజు ప్రకృతి వనరులు ఉంటున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు వారి ఆర్థిక ప్రయోజనాలే ముఖ్యంగా అనేక అంతర్జాతీయ చట్టాలను తుంగలో తొక్కుతున్నాయి. అందుకే 2012లో బ్రెజిల్‌లో రియాడిజనిరో జరిగిన ఎర్త్ సమ్మిట్‌లో జీవవైవిధ్యం కాపాడుకోవడానికి అన్ని దేశాలు కట్టుబడి ఉండాలని, కార్బన్ ఉద్గారాలు తగ్గించాలి అని, ఐ.పి.సి.సి నిబంధనలు పాటించాలి అని తీర్మానం చేశాయి. అయితే ఈ తీర్మానాలను బేఖాతరు చేస్తున్నారు. ప్రతీ సంవత్సరం 2.5 శాతం కీటకాలు నశిస్తున్నాయి అని అంచనా. మనదేశంలో 45 వేల వృక్షజాతులు, 77వేల జంతుజాతులు ఉన్నాయి. వీటిలో 10 శాతం ప్రమాదంలో ఉన్నాయి. ముఖ్యంగా పులులు, సింహాలు కూడా వేళ్లమీద లెక్కించే స్థితికి చేరుకున్నాయి. మన కళ్లముందే పిచ్చుకలు కనుమరుగు అవుతు



న్నాయి. నెట్ వాడకం రేడియేషన్ కారణం చేత అనేక చిన్న చిన్న ప్రాణాలు అంతరించిపోతున్నాయి. కొన్ని రకాల తాబేళ్లు, చేపలను డబ్బుల కోసం మనుగడ లేకుండా చేస్తున్నారు. అలాగే అనేక పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు సముద్రాల్లో విడుదల చేయడం, విపరీతమైన ప్లాస్టిక్ వాడకం, విపరీతమైన మాస్కులు, గ్లౌవ్స్, డిస్పోజబుల్ వస్తువులు అవని అంతా నిండిపోతున్నాయి. పంటల దిగుబడి పెంచే ఉద్దేశ్యంతో విపరీతమైన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడటం కూడా వాతావరణం, జీవరాశులు తమ ఉనికిని కోల్పోతున్నాయి. నేటికీ రెండు బిలియన్లపైబడి జనాభా వంట చెరకు ద్వారా ఆహార పదార్థాలు తయారు చేసుకుంటున్నారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజనం పథకం అమలు అవుతున్న మన రాష్ట్రంలో కూడా అనేక పాఠశాలలో గ్యాస్ వాడకుండా, వంట చెరకువాడుట మనముందే ఒక నిదర్శనం. మేధాపాట్కర్ లాంటి పర్యావరణ వేత్తలు చేపట్టిన చిప్కో ఉద్యమం నేటికీ ఆదర్శంగా తీసుకొని చెట్లు, అడవులు నరకకుండా చూడాలి. మడ అడవులు కాపాడుకోవాలి. గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు పాటించాలి. మడ అడవులను రక్షించుకోవాలి. గ్లోబల్ అసెస్మెంట్ నివేదిక 2019 ప్రకారం ప్రతీ సంవత్సరం 10 లక్షల జీవరాశులు అంతమవుతున్నాయి. ఎక్కడైతే ప్రకృతి వడిలో నివసిస్తున్న ప్రజలు (గిరిజన, ఆదివాసీలు) ఉన్నారో, అక్కడ జీవవైవిధ్యం బాగుంది అని తెలిపారు. ఉదాహరణకు మన దేశంలో మిజోరం, నాగాలాండ్, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, స్వీడన్ దేశానికి చెందిన బాలిక 'గ్రెటా తంబర్గ్' నినాదాలతో పర్యావరణాన్ని కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల పట్ల యావత్ ప్రపంచం ఆకర్షించబడుతుంది. వాయుకాలుష్యం, జలకాలుష్యం జరిగి జీవ వైవిధ్యం కోల్పోయి, కొత్త జీవులు పుట్టుకతో కొత్తకొత్త అనారోగ్యాలు వస్తున్నాయి. ప్రభుత్వ చట్టాలు, అంతర్జాతీయ సూచనలతో, వన్యప్రాణాలు సంరక్షణ వనమహోత్సవాలతో చెట్లను పెంచడం, ప్రతివ్యక్తి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని నైతికతతోమెలగాలి. ప్రస్తుతం తెలంగాణలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం జరుగుతుంది. ఇటువంటివి అన్ని చోట్లా అమలు చేయాలి. భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించుటయే జీవ వైవిధ్యం పరమార్థం. 2024 జీవ వైవిధ్య దినోత్సవాన్ని 'బీ పార్ట్ ఆఫ్ ప్లాన్' థీమ్‌తో జరుపుతున్నారు. మనం అందరం జీవవైవిధ్యాన్ని కాపాడటంలో భాగస్వామ్యం అవుదాం. భవిష్యత్తు తరాలకు, సమస్త జీవుల మనుగడకు మంచి బాటలు వేద్దాం. •

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**టెండర్ నం. 02/2024-25/Sr. DEE/Tr/HYB, తేది: 16.05.2024**

Sr.DEE/TR/HYB వారు భారత రాష్ట్రపతి తరఫున టెండర్ నం.02/2024-25/Sr. DEE/Tr/HYB తేదీ 16.05.2024కు ఇ-టెండర్లు కోరుతున్నారు. ముగింపు తేదీ 07.06.2024 15.00 గం. వద్ద. బిడ్డర్లు వారి ఒరిజినల్/ సవరించబడిన బిడ్స్‌ను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలుగుతారు. చేతిరాత ఆఫర్‌లు ఈ టెండర్‌కు అనుమతించబడవు. మరియు అటువంటి మాన్యువల్ ఆఫర్‌లు వచ్చినా పట్టించుకోబడవు.

పని వివరణ : టెండర్ నం.: 02/2024-25/Sr.DEE/Tr/HYB: హైదరాబాద్ డివిజన్ గతి శక్తి షాద్ నగర్ (SHNR), జడ్చర్ల (JCL), మేడ్చల్(MED), ధర్మాబాద్(DAB)& గద్వాల్ (GWD), వద్ద FOB ల వెడల్పు 12 మీటర్ల యొక్క ప్రతిపాదిత నిర్మాణానికి OHE సవరింపు (5నం॥ స్టేషన్‌లు) - విద్యుత్ TRD ఏర్పాట్లు

సుమారు ధర : (రూ) 71,44,380.50/- బయానా : (రూ) 1,42,900/-. పూర్తి చేయు కాలం : 6 నెలలు. ముగింపు తేది: 07-06-2024

వెబ్‌సైట్ వివరాలు: :www.ireps.gov.in

టెండర్‌కు పూర్తి వివరాలు చూపే నోటీస్ బోర్డ్ వున్న ప్రదేశం: Sr. DEE/Tr/HYB యొక్క కార్యాలయం, హైదరాబాద్ భవనం, సికింద్రాబాద్ - 500 025

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ట్రాక్షన్, హైదరాబాద్.

**టెండర్ ప్రకటన నం. G/E.29/Tr/ టెండర్ ప్రకటన/04/2024-25.**

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ ట్రాక్షన్/ గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరఫున ఈక్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

1.టెండర్ నం.: GTL-TRD-29-eTN-06-2024-25 పని పేరు: గుంతకల్ డివిజన్: అమృత భారత్ స్టేషన్ పథకం క్రింద శ్రీ కాళహస్తి,రాజంపేట, ఆదోని, మరియు మంత్రాలయం స్టేషన్‌ల ప్రతిపాదిత పునరాభివృద్ధి OHE మార్పు సవరింపు పనులు. సుమారు విలువ : (రూ) 48,95,144/- బయానా : (రూ) 97,900/-.

2.టెండర్ నం.:GTL-TRD-29-eTN-07-2024-25 పని పేరు: గుంతకల్-ముద్దనూరు సెక్షన్‌లో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ (ABS) హట్స్‌కు AT సరఫరా ఏర్పాటు. సుమారు విలువ : (రూ) 1,93,63,382.06/- బయానా : (రూ) 2,46,800/-. ముగింపు తేది, సమయం: **10.06.2024 15.00**గం॥ వద్ద

గమనిక:1 టెండర్ డాక్యుమెంట్ ఉచితంగా టెండరుదారులు www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

టెండర్ బిడ్డింగ్ మరియు యితర వివరాలకు http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి. సవరణ ఏదైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ట్రాక్షన్, గుంతకల్.

**టెండర్ నం. GTL-EM-08-2024-25 తేది: 16.05.2024**

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ నిర్వహణ/ గుంతకల్ ఈక్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. టెండర్ నం.: GTL-EM-08-2024-25 పని పేరు: గుంతకల్ డివిజన్: (Sch-A)-PAK-DMM సెక్షన్ 15 స్టేషన్‌లు (DCU, PLU, PIL, KCI, VLD, MPL,KBA, TAT, MCU, TKU, KRY, KCM, MGB మరియు CCI స్టేషన్‌లు) వద్ద పైప్‌లైన్ ఏర్పాట్లతో ప్రతిపాదిత బోర్ బావుల డ్రిల్లింగ్ పంప్ షెడ్‌తో కలిపి ఏర్పాటు, 1.00 లక్ష లీటర్ సామర్థ్యంతోMPL స్టేషన్ వద్ద OH ట్యాంక్. (Sch-B)-GTL-25RPF మహిళా RPF ఉద్యోగినులకు వసతి ఏర్పాటుకు ప్రస్తుతం వున్న బ్యారక్స్ రిప్లేస్‌మెంట్. ఫర్నిచర్, టాయిలెట్స్ వగైరాలతో సహా-విద్యుత్ ఏర్పాట్లు సుమారు విలువ : (రూ) 34,96,441.20/- బయానా : (రూ) 69,900/-.

ముగింపు తేది, సమయం: **10.06.2024 15.00**గం॥ వద్ద

టెండర్ బిడ్డింగ్ మరియు యితర వివరాలకు http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి. సవరణ ఏదైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును

గమనిక: ఈ టెండర్‌లో పాల్గొనడానికి టెండర్ దారుడు చెల్లుబాటైన DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్) కలిగివుండవలెను

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ నిర్వహణ, గుంతకల్.

భారతీయ రైల్వేలు
రైల్వే విద్యుద్దీకరణ
www.ireps.gov.in

**టెండర్ ప్రకటన నం. RESC/EL/TN/24-25/04 తేది: 17.05.2024**

భారత రాష్ట్రపతి తరఫున చీఫ్ ప్రాజెక్ట్ డైరక్టర్, రైల్వే విద్యుద్దీకరణ, సికిందరాబాద్ వారు ఈక్రింది పనులకు ఇ-టెండర్లు (ఆన్‌లైన్) కోరుతున్నారు.

టెండర్ నం.: RESCEL-SQGr207-24-25-RT08 పని వివరణ: దక్షిణమధ్య రైల్వే, నాందేడ్ డివిజన్ క్రింద సికిందరాబాద్/ రైల్వే విద్యుద్దీకరణ ప్రాజెక్ట్ యొక్క మన్మాడ్-ముద్ఖేడ్ సెక్షన్ (గ్రూప్ - 207) లో వివిధ స్టేషన్‌ల వద్ద టైప్ -IV స్టాఫ్ క్వార్టర్స్ యొక్క 8 యూనిట్‌లు మరియు టైప్-III యొక్క 14 యూనిట్‌లు, టైప్-II యొక్క 27 యూనిట్‌లు, విద్యుద్దీకరణ మరియు పర్భానీ & సేలు వద్ద SSE(సిగ్నల్) ఆఫీస్‌లు, జల్నా & నాందేడ్ వద్ద SSE (టెలి) ఆఫీస్‌లు, ఔరంగాబాద్. నాందేడ్ వద్ద ADSTE ఆఫీస్‌లు, ఔరంగాబాద్ & పర్భాని & నాందేడ్ వద్ద ADEE, TRD ఆఫీస్‌లకు విద్యుద్దీకరణ. సుమారు విలువ : (రూ) 54,67,786/- ఆన్‌లైన్‌లో చెల్లించవలసిన బయానా : (రూ) 1,09,400/-. టెండర్ ఫారం ధర: (రూ) నిల్. పూర్తిచేయుకాలం: 4 నెలలు (నాలుగు నెలలు) టెండర్ తెరచు ప్రదేశం: సికిందరాబాద్

1. వివరణ: ఇ-టెండర్ (ఆన్‌లైన్) ద్వారా టెండర్ ముగింపు, సమయం 15.00గం॥ తేదీ: 03.06.2024

2. వివరణ: ఇ-టెండర్ (ఆన్‌లైన్) ద్వారా టెండర్ తెరుచుట, సమయం 15.30గం॥ తేదీ: 03.06.2024

తదుపరి టెండర్ నియమ నిబంధనలు/ వివరాలు/టెండర్‌ల దాఖలుకు మావెబ్‌సైట్ www.ireps.gov.in దయచేసి దర్శించండి

టెండర్‌కు సంబంధించిన ఏ మార్పు/ డాక్యుమెంట్‌లు/సవరణలు/చేర్పులు/ఏవైనా అవసరమయితే పై వెబ్‌సైట్ పై మాత్రమే వుంచబడును.

చీఫ్ ప్రాజెక్ట్ డైరక్టర్ రైల్వే విద్యుద్దీ కరణ, సికిందరాబాద్

A0592

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

# కిచిడీ కూటమికి ఎవరైనా ఓటేస్తారా?

## మీ ఓటు వల్లే రామ మందిర నిర్మాణం

## యుపిలో ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, మే 17:** దేశం కోసం పని చేసే ఎన్డీయే, దేశంలో అస్థిరత్వం పెంచే ఇండియా కూటమికి మధ్య పోరు జరుగుతోందని ఈ పోరులో ఎన్డీయే సర్కార్ హ్యాట్రిక్ కొట్టబోతోందని బిజెపి అగ్రనేత, దేశ ప్రధాని నరేంద్ర మోడీ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఇండియాకూటమికి బయటి నుంచి మద్దతు ఇస్తామని మమతాబెనర్జీ చెప్పారు. రాయ్‌బరేలీ ప్రజలు దేశ ప్రధానిని ఎదుర్కొంటారని కొందరు అంటున్నారు. ఇలాంటి కిచిడి కూటమికి ఎవరైనా ఓటేస్తారా? ఓటేసి ఎవరైనా ఓటు వృధా చేసుకుంటారా? ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే వాళ్లకు మోడీని తిట్టడమే పనిగా ఇస్తారు. తిట్టడం కోసం మనం ఎవరినైనా ఎన్నుకుంటామా? అలాంటి వాళ్ల వల్ల మీకు పనులు జరుగుతాయా? మనకు పనులు చేసే వ్యక్తి కావాలి? ఎన్డీయే హ్యాట్రిక్ విజయం తప్పక సాధిస్తుంది. గెలిచాక పేదల కోసం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకో బోతున్నాం. 500 ఏళ్ల నిరీక్షణ తర్వాత రామ మందిరం కల సాకారమైంది. ఎందరో బలిదానాలు చేసిన తర్వాత మందిర నిర్మాణం జరిగింది. రామ్‌లల్లాను టెంట్‌కింద చూసి ఎందరో బాధపడ్డారు. మీ ఓటు వల్లే రామ మందిర నిర్మాణం జరిగింది. బలమైన ప్రభుత్వం ఎన్నుకోవడం వల్లే ఇది సాధ్యమైంది అని మోడీ అన్నారు. ఒకవైపు రామ మందిర నిర్మాణం జరుగుతుంటే వాళ్ల కడుపు మండిపోయింది. ఆలయ ప్రారంభోత్సవాన్ని వాళ్లు బహిష్కరించారు. రాముడితో వాళ్ల శత్రుత్వం ఏంటో ఇప్పటికీ అర్థం కావడం లేదు. రామ మందిరంపై సుప్రీంకోర్టు తీర్పును కాంగ్రెస్ మార్చాలనుకుంది. కాంగ్రెస్ వసేనత రామ్‌లల్లాను మళ్లీ టెంట్ కిందకే మారుస్తారు. వాళ్లు ఎంతటికైనా దిగజారుతారు. వాళ్లకు పరివార్, పవార్ ఇవే ముఖ్యం అని మోడీ విపక్ష కూటమిపై విరుచుకుపడ్డారు. బుల్డోజర్‌ను ఎక్కడికి తీసుకెళ్లాలి. ఎక్కడికి తీసుకెళ్లొద్దు అనేది యోగి దగ్గర ట్యూషన్ తీసుకోండి. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వొద్దని అంబేద్కర్ అన్నారు. ఒబిసిల నుంచి ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, ఒబిసిల హక్కులు కాలరాస్తే సహిస్తారా? హిందూ ముస్లిం అంటూ రాజకీయాలు చేస్తున్నారు. తిరిగి నాపై ఆరోపణలు చేస్తున్నారు. ఆ కుట్రలను గమనించి తిప్పికొట్టి బిజెపిని గెలిపించాలి అని యుపి ఓటర్లను ప్రధాని మోడీ కోరారు.

# నాకుమారుడిని మీకు అప్పగిస్తున్నా..ఆశీర్వదించండి

### రాయ్‌బరేలి ఎన్నికల ర్యాలీలో సోనియా గాంధీ

**రాయ్‌బరేలి, మే 17:** నా కుమారుడిని మీకు అప్పగిస్తున్నాను. మిమ్మల్ని ఇకపై ఎంత మాత్రం నిరాశకు గురిచేయడని ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అన్నారు. ఇప్పటివరకూ రాయ్‌బరేలికి ప్రాతినిధ్యం వహించిన సోనియా రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈసారి లోక్‌సభ ఎన్నిక లకు తల్లిస్థానంలో ఆమె కుమారుడు రాహుల్ గాంధీ పోటీచేస్తున్నారు. ఈసందర్భంగా రాయ్‌బరేలి ఎన్నికల ప్రచారానికి స్టార్ క్యాంపెయినర్‌గా సోనియా వచ్చారు. శుక్రవారం నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ర్యాలీలోసోనియా, ప్రియాంక, రాహుల్, ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేలు పాల్గొనడంతో కాంగ్రెస్‌కేడర్‌లో మంచి ఉత్సాహం కనిపించింది. ఇప్పటివరకూ నన్ను ఈ నియోజ కవర్గంనుంచి ఐదుసార్లు గెలిపించారని, తనపట్ల చూపించిన ఆదరాభిమానాలే నాకుమారుడిపైనా చూపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. తన కుమారుడు రాహుల్ ఎంతమాత్రం రాయ్‌బరేలి ప్రజలను నిరాశపరచడని ఆమె పేర్కొన్నారు. తనకు స్వర్గీయప్రధాని ఇందిరాగాంధీ, రాయ్‌బరేలి ప్రజలు బోధించిన పాఠాలే తనకుమారుడు రాహుల్; కుమార్తె ప్రియాంకకు సైతం నేర్పానని అందరినీ గౌరవించాలని, పేదలను పరిరక్షించాలని, అన్యాయంపై తిరగబడాలని, ప్రజల హక్కులను పరిరక్షించాలని బోధించానని అన్నారు. మీ మూలాలు, సంస్కృతి సాంప్రదాయాలుఎన్నో లోతులనుంచి వచ్చి నవేనని,ఎవ్వరికీ భయపడవద్దని చెప్పాననాన్నారు. ఇక్కడినుంచి ఐదుసార్లు తనను ఎంపి గా ఎన్నుకున్నందుకు రాయ్‌బరేలి ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘకాలం తర్వాత మీముందు మీలో ఒకవ్యక్తిగా మీముందుకు రాగలిగానని, ఇందుకు మీకు శిరసు వంచి ప్రణమిల్లుతున్నానాన్నరు. 20ఏళ్ల పాటు మీకు సేవలందించేందుకు తనకు ఎంతో అరుదైన అవకాశం కల్పించారని ఇపుడు తనకుమారుడిని మీకు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు.

# యుఎఇ నుంచి ఇక ‘బ్లూ రెసిడెన్సీ వీసా’



**దుబాయ్, మే 17:** పర్యావరణ పరిరక్షణ, సుస్థిరతను ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసే వ్యక్తులకు సుదీర్ఘకాల రెసిడెన్సీ వీసాను తీసుకురానుంది. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ ‘బ్లూ రెసిడెన్సీ వీసా’ల జారీకి ఆమోదం తెలిపినట్లు యుఎఇ ప్రధాన మంత్రి షేక్‌మహమ్మద్ బిన్ రషీద్ వెల్లడించారు. తమ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం అనేది పర్యావరణ సమతుల్యతతో ముడిపడి ఉందని పేర్కొన్నారు.

**ఏమిటీ వీసా..?:**

పదేళ్ల పాటు యుఎఇలో నివాసం ఉండేందుకు వీలుగా ఈ ప్రత్యేక ‘బ్లూ వీసా’లను ఇవ్వనున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా పలు రంగాల్లో అసాధారణ కృషి చేసిన వ్యక్తులకు వీటిని జారీ చేస్తారు. మెరైన్ లైఫ్, భూ ఉపరితలంపై పర్యావరణ వ్యవస్థ, గాలి నాణ్యత, సుస్థిర సాంకేతికత తదితర రంగాల్లో పనిచేస్తున్న వారు ఈ వీసాలకు అర్హులు. వీటి కోసం ఫెడరల్ అథారిటీ ఫర్ ఐడెంటిటీ, సిటిజన్‌షిప్, కస్టమ్స్ అండ్ పోర్ట్ సెక్యూరిటీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ వీసాలు పొందే వ్యక్తులకు యుఎఇలో దీర్ఘకాలిక నివాసంతోపాటు పర్యావరణ ప్రాజెక్టుల్లో సహకారం అందించే అవకాశాలు లభిస్తాయి. పర్యావరణ పరిరక్షణ కోసం వారు చేపట్టే చర్యలకు నిధులు, వనరులను కూడా ప్రభుత్వం నుంచి తీసుకునే వెసులుబాటు ఉంటుందని అధికారులు వెల్లడించారు.

కాగా.. యుఎఇ ఇప్పటికే ‘గోల్డెన్ వీసా’లను జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 యేళ్ల కాలపరితితో ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది. ఇప్పటికే మన దేశానికి చెందిన పలువురు సినీ ప్రముఖులకు ఈ వీసాలు లభించాయి. దీంతోపాటు గ్రీన్‌వీసా, రిమోట్ వర్కింగ్ వీసాలను ఇటీవల కాలంలో ప్రత్యేకంగా తీసుకొచ్చారు.

# ఎన్నికల్లో ప్రచారం చేయాలి, బెయిల్ ఇవ్వండి

### సోరెన్ తాత్కాలిక బెయిల్‌పై ఇడి వివరణ కోరిన సుప్రీం

**న్యూఢిల్లీ, మే 17:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ దాఖలుచేసుకున్న తాత్కాలిక బెయిల్ దరఖాస్తుపై సుప్రీంకోర్టు శుక్రవారం ఈడీ వివరణకోరింది. ఈనెల 20వ తేదీనాటికి సోరెన్ అభ్యర్థనపై తమ స్పందన తెలియజేయాలని ఆదేశించింది. ప్రస్తుతంజరిగే లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారంచేయాలని కోరుతూ హేమంత్ సోరెన్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు.

# మోడీపై కేజ్రీవాల్ అర్థం లేని వ్యాఖ్యలు

### రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్



**లక్నో, మే 17:** ప్రధాని మోడీపై ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు అర్థం లేనివని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీపై వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పై రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. మోడీ పదవీ విరమణ చేయనున్నారని, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను పదవినుంచి తొలగిస్తారని కేజ్రీవాల్ చేసి వ్యాఖ్యలు అర్థం లేనివని అసహనం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ రాజాజీపురంలో ఎన్నికల ప్రచారంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు.బీజేపీ పార్టీ నిబంధనల ప్రకారం 2025 లో 75 ఏళ్ల నిండిన అనంతరం ప్రధాని మోడీ రాజకీయాల నుంచి రిటైర్ అవుతారని కేజ్రీవాల్ పునరుద్ఘాటించారు.

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తదుపరి ప్రధాని కావడం ఖాయ మని, ఆయన కోసమే మోడీ ఓట్లు అడుగుతున్నారని వ్యాఖ్యానించారు. కేంద్రంలో బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే రెండు నెలల్లో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను ముఖ్య మంత్రి పదవి నుంచి పార్టీ తొలగిస్తుందన్నారు. ఈ వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ మాట్లాడుతూ ‘2024 ఎన్నికల అనంతరం మోడీ ప్రధాని పదవిలో ఉండరని కేజ్రీవాల్ అంటున్నారు. ఆయన మాటలు విని నేను ఆశ్చర్యపోయాను. ఆయన ఇప్పుడే బెయిల్‌పై బయటకు వచ్చారు. జూన్1 తర్వాత తిరిగి జైలుకు వెళ్లాలి. భారత ప్రధాని గురించి అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారు. 2024లోనే కాదు 2029లోనూ మోడీ ప్రధాని కావాలని దేశం మొత్తం కోరుకుంటోంది. యూపీ సీఎంపై కూడా కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారు. బలమైన సమర్థవంతమైన నాయకత్వం గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. అబద్ధాలతో రాజకీయాలు చేయలేమని నేను ఆయనకు చెప్పాలనుకుంటున్నాను’ అని రాజ్‌నాథ్ తెలిపారు.


# ఛాతీలో కొట్టాడు, కడుపులో తన్నాడు

## ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ సంచలన ఆరోపణలు



**న్యూఢిల్లీ, మే 17:** ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్‌పై జరిగిన దాడి కేసులో సంచలన విషయాలు వెలుగు చూశాయి. సిఎం కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ తనపై విచక్షణారహితంగా దాడి చేసినట్లు తాజాగా స్వాతి మలీవాల్ ఆరోపించారు. సిఎం నివాసంలోని డ్రాయింగ్ రూమ్‌లో ఉన్న కుమార్ తనపై భౌతిక దాడికి పాల్పడ్డాడని, చెంపదెబ్బ కొట్టాడని, ఛాతిపై తన్నాడని, లాగి పడేసినట్లు ఆమె ఆరోపించారు. ఆ సమయంలో కేజ్రీవాల్ ఇంట్లోనే ఉన్నారని పేర్కొన్నారు. కాగా ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఆయన నివాసంలో కలిసేందుకు వెళ్లిన సందర్భంగా ఆయన వ్యక్తిగత సహాయకుడు బిభవ్‌కుమార్ దాడి చేశారని ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతి ఆరోపించిన ఉదంతం తెలిసిందే. దీన్ని ఆప్ కూడా ధృవీకరించి, బిభవ్‌పై చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఈ విషయంలో స్వాతి మలివాల్ పోలీసులకు ఆలస్యంగా ఫిర్యాదు చేయగా బిభవ్‌కుమార్‌ను నిందితుడిగా పేర్కొంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆమె ఇంటికి వెళ్లి వాంగ్మూలాన్ని కూడా రికార్డు చేశారు. పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో ఆమె వాంగ్మూలాన్ని పొందు పరిచారు. దీని ప్రకారం సివిల్‌లైన్స్‌లోని మలివాల్ సిఎం నివాసానికి చేరుకుంది. ముఖ్యమంత్రి సహాయకుడిని సంప్రదించడానికి ప్రయత్నించగా ఎలాంటి స్పందన రాలేదు. అనంతరం డ్రాయింగ్ రూమ్‌లో వేచి ఉన్న సమయంలో బిభవ్‌కుమార్ గదిలోకి చొరబడి తనను దూషించడం ప్రారంభించాడని ఆమె ఆరోపించారు. కుమార్ నా ముఖంపై ఏడు,ఎనిమిది సార్లు కొట్టాడు. నన్ను వెళ్లనివ్వండి అని చెప్పినప్పటికీ ఆయన వదలకుండా ఛాతి, పొట్ట, సున్నితమైన భాగాలపై పలుమార్లు కొట్టాడు. హిందీలో దుర్భాషలాడాడు. నీ సంగతి చూస్తాం అంటూ బెదిరించాడు. కడుపులో నొప్పి వస్తుందని, నన్ను వదిలేయాలని వేడుకున్నాను. బిభవ్ చర్యలతో షాక్‌కు గురయ్యాను. సహాయం కోసం గట్టిగా అరిచాను. నన్ను నేను రక్షించుకోవడానికి అతన్ని కాలితో తన్ని దూరంగా నెట్టేశాను. నేను బయటకి పరుగెడుతుంటే నాపైకి దూసుకొచ్చాడు. నా చొక్కా పట్టుకుని వెనక్కిలాగాడు. ఛాతి, కడుపు వంటి సున్నితమైన శరీరభాగాలపై పలుమార్లు దాడి చేశాడు. పొత్తి కడుపులో విపరీతమైన నొప్పితో నడవలేకపోయా.ఎలాగో తననుంచి తప్పించుకుని బయటకు వచ్చి పోలీసులకు ఫోన్‌చేశా అని స్వాతి మలివాల్ వెల్లడించినట్లు పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈఘటనపై మలి వాల్ స్పందిస్తూ ఈదాడితో తాను తీవ్ర దిగ్భ్రాంతికి, మనోవేదనకు గురయ్యాను పేర్కొన్నారు. తనకు జరిగిన సంఘటన చాలా దురదృష్టమని, ఈ విషయాన్ని రాజకీయం చేయవద్దని విజప్తి చేశారు. దాడి ఆరోపణల నేపథ్యంలో ఆప్ ఎంపికి శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వ హించారు. ఆమె ముఖంపై అంతర్గత గాయా లైనట్లు ఈ పరీక్షలో తేలిందని వైద్యవర్గాలు వెల్లడించాయి.

# అటల్‌సేతుపై రష్మిక ట్వీట్‌కు స్పందించిన మోడీ





**ముంబయి, మే 17:** వాణిజ్యరాజధాని ముంబయిలో నిర్మించిన దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెన ముంబయి ట్రాన్స్‌పోర్ట్ హార్బర్ లింక్‌పై ఇటీవల రష్మిక ప్రయాణించింది. ఈ అటల్‌సేతను కారులోనుంచి వీక్షిస్తూ దానిగురించి మాట్లాడుతున్న విడియోను ఆమె తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుచేసింది. దీనిపై ప్రధానిమోడీ స్పందించారు. ప్రజల జీవితాలను మెరుగుపరచడం వారి జీవితాలను అనుసంధానంచేయడంకంటే మించి సంతృప్తి ఏముంటుందని సంతోషం వ్యక్తంచేసారు. మాజీ ప్రధానమంత్రి అటల్‌బిహారీ వాజ్‌పేయి గౌరవార్థం ఎంటిహెచ్‌ఎల్‌కు అటల్‌సేతుగా నామకరణంచేసారు. నవీముంబయినుంచి ముంబయి, గోవానుంచి ముంబయి, బెంగళూరునుంచి ముంబయి ఇలా అన్నిన రవయాణాలు అద్భుతమైన మౌలికసదుపాయాలకారణంగా సులభతరమైనపుడు ఎంతో గర్వంగా ఉంటుంది. భారత్‌లో ఇది సాధ్యం కాదు అనేపరిస్థితి లేదు. గతపదేళ్లకాలంలో దేశం గొప్ప ప్రగతిని సాధించింది. ఈ వంతెన ఏడేళ్లలో పూర్తయిందని నాకు ఇటీవలే తెలిసింది. ఈ 20 కిలోమీటర్లు అద్భుతం. మొదట దీనినిచూసినపుడు నాకు మాటలు రాలేదు. ఈ యువభారతం అత్యంత వేగంగా తెలివిగా దూసుకువెళుతోంది. ఇపుడు మనం అభివృద్ధికి ఓటువేయాలని జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ నటి వ్యాఖ్యానించారు. ఇపుడు ఈదృశ్యాలు నెట్టింట కూడా వైరల్ అయ్యాయి. ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్‌ను జనవరిలోప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. దేశంలోనే పొడవైన వంతెన ఇది. ముంబయిలోని సేవ్రీ నుంచి రాయ్‌గఢ్‌లోని నవాహ శేవాను కలుపుతూ 21,200 కోట్ల వ్యయంతో ఆరులేన్లుగా నిర్మించిన అటల్‌సేతు మొత్తం పొడవు 21.8 కిలోమీటర్లుకాగా అందులో 16 కిలోమీటర్లకు పైగా అరేబియా సముద్రంపైనే ఉంది.

भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वी मंज़िल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी. मानेसर, गुडगाँव,
हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

సత్యమేవ జయతే

భారత ప్రభుత్వం
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (C-PACE)
IICA బిల్డింగ్, 7వ అంతస్తు, ప్లాట్ P-6,7,8, సెక్టార్-5 , IMT మనేసార్
గుర్‌గావ్, హర్యానా- 122050
ఇ మెయిల్: roc.cpace@mca.gov.in

**ఫారం నం. STK-6**
**బహిరంగ ప్రకటన**

(2013, కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 248 యొక్క ఉప సెక్షన్(4) మరియు ఉప-సెక్షన్ (2) కు అనుసరించి మరియు కంపెనీల యొక్క నిబంధన 7 (కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి కంపెనీల యొక్క పేర్ల తొలగింపు) నిబంధనలు, 2016)

బహిరంగ ప్రకటన: **ROC/C-PACE/STK-2/248(2)/2024-25/103** తేది: **07.05.2024**

రిఫరెన్స్:

1) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248 క్రింద తెలంగాణ రాష్ట్రంలోని కంపెనీలు (32) యొక్క పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం విషయంలో, వాటికి సంబంధించి:

| S.NO | SRN | CIN | కంపెనీ పేరు |
|---|---|---|---|
| 1 | AA7408305 | U74999TG2017PTC116441 | ఇంద్రసన్ అండ్ గ్రాండ్‌సన్స్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | AA7187880 | U99999TG1994PTC018197 | కదిరిష్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 3 | AA7526902 | U70102TG2005PTC046948 | టెర్రాఫర్మా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 4 | AA7526155 | U71300TG2005PTC046360 | బ్రూక్ స్టోన్స్ హోమ్ స్యూట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 5 | AA7141948 | U24222TG2004PTC044218 | శ్రీ వజ్రా పెయింట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 6 | AA6974028 | U24232TG2008PLCO57391 | ఎకొలాజిక్ కెమికల్స్ లిమిటెడ్ |
| 7 | AA7161998 | U74900TG2008PLCO58294 | ఎకొలాజిక్ టెక్నాలజీస్ లిమిటెడ్ |
| 8 | AA7524834 | U74140TG20150PC097197 | ఆన్‌లైన్ న్యూట్రీషన్ ప్రైవేట్ లిమిటెడ్ (OPC) |
| 9 | AA7419805 | U72900TG2014PTC092383 | ట్యాక్స్‌జెనీ ఆన్‌లైన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 10 | AA7207647 | U72300TG2015PTC102054 | థింక్ డిజిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 11 | AA7122462 | U67190TG2017PTC117030 | సలద్ ఫైనాన్షియల్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 12 | AA7210041 | U36999TG2017PTC117224 | శ్రీ సిద్ధిధాత ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 13 | AA7233303 | U15120TG2018PTC126547 | ప్రవర ఇన్నొవేటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 14 | AA7280397 | U72901TG20190PC132605 | ట్రిటిల్లి టెక్నోలజీస్ (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 15 | AA7563825 | U93090TG2019PTC136585 | రేణు ఎల్లైడ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 16 | AA7234346 | U74999TG2020PTC141399 | లైసెన్స్‌బానో ఫుడ్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 17 | AA7545333 | U74900TG2020PTC138554 | మిత్రా మ్యారేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 18 | AA7230697 | U72900TG2020PTC143113 | ఆధియన్ డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 19 | AA7525777 | U85110TG2020PTC145313 | ప్రథమ్ ఆర్గానిక్స్ ఎంటర్‌ప్రైజ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 20 | AA7323414 | U63040TG2021PTC148569 | బ్లాక్ క్లోవర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 21 | AA7222346 | U92190TG2020PTC146609 | AH న్యూస్ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ |
| 22 | AA7526154 | U74999TG2020PTC146047 | నిస్వక్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 23 | AA7623512 | U72200TG2021FTC150916 | డొజొకొ టెక్నోలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 24 | AA7449861 | U26940TG2021PTC154123 | RKON RMC ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 25 | AA7287059 | U93090TG2021PTC148978 | టార్టోయిస్ క్రియేటివ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 26 | AA7263219 | U45202TG2021PTC153365 | మైనెస్ట్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 27 | AA7620701 | U72900TG2021PTC153805 | క్రిప్టోస్ స్క్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 28 | AA7336742 | U72900TG2021PTC156984 | EDU121 ప్రైవేట్ లిమిటెడ్ |
| 29 | AA7186035 | U72900TG2021PTC158316 | ఆన్ హెర్ వే ప్రైవేట్ లిమిటెడ్ |
| 30 | AA7248469 | U74999TG2022PTC160143 | నేటివ్ హార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 31 | AA7403556 | U74999TG2021PTC156670 | ఫింగర్ క్లాప్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 32 | AA7566025 | U74999TG2022PTC169721 | ఎన్‌రిచ్3D మేనుఫ్యాక్చరింగ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |

2) పైన పేర్కొనబడిన కంపెనీల నుండి కంపెనీల యొక్క రిజిస్ట్రార్‌కు కంపెనీల చట్టం 2013 యొక్క 248(2) సెక్షన్ క్రింద కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి వారి పేరు(లు) తొలగించడానికి దరఖాస్తులు అందాయని ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమైనది. వారి కంపెనీ ఇన్‌కార్పొరేషన్ తర్వాత ఒక సంవత్సరంలోపుగా వ్యాపారం ప్రారంభించడంలో విఫలమైన కారణం కానీ లేదా ముందు వెనువెంట వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల కాలానికి ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం కారణంగా కానీ, మరియు అటువంటి కాలంలో నిద్రాణమైన కంపెనీ స్థితి పొందడానికి కారణంగా కానీ కంపెనీల చట్టం 2013 యొక్క 455 సెక్షన్ క్రింద ఎటువంటి దరఖాస్తు(లు) పెట్టకపోవడం కారణంగా కానీ లేదా కంపెనీ(లు) నిద్రాణ కంపెనీ/ చందాదారులుగా నిద్రాణ స్థితి పొంది మెమొరాండంకు కంపెనీ ఇన్ కార్పొరేషన్ సమయంలో చెల్లించవలసిన చందా చెల్లించకపోవడం వలన కారణంగా కానీ మరియు దాని ప్రభావం కలిగించే డిక్లరేషన్ ఇన్‌కార్పొరేషన్ నుండి ఒక వంద మరియు ఎనభై రోజులలోపుగా ఫైల్ చేయకపోవడం వలన కానీ సెక్షన్ 10(A)/యొక్క సబ్ సెక్షన్(1) క్రింద ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం వలన గానీ, సెక్షన్ 12 యొక్క సబ్ సెక్షన్(9) క్రింద భౌతికంగా తనిఖీ తెలిపిన ప్రకారం ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ చేయకపోవడం వలన కానీ, వారికి దాని/ వారి కంపెనీలుగా రిజిస్ట్రేషన్ కొనసాగింపునకు ఇక కోర్కెలేదని మరియు తొలగింపు/కొట్టివేయడానికి అర్థించారని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

3) ఆ ప్రకారం, కంపెనీల యొక్క రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లు, కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించుట/ కొట్టివేయుట ప్రతిపాదిస్తున్నారు.

4) కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం ప్రతిపాదనపై ఏ వ్యక్తికైనా అభ్యంతరం వుంటే అతడు లేదా ఆమె అభ్యంతరాన్ని ఈ ప్రకటన ప్రచురింపబడిన తేది నుండి ముప్పది రోజులలోగా పైన పేర్కొనబడిన కార్యాలయం చిరునామాకు పంపవచ్చును.

ఇర్ఫాన్ టిర్కీ
అసిస్టెంట్ రిజిస్ట్రార్
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్

CBC 07123/11/0076/2425

# అమ్మ చావులో.. ఆస్తి పంచాయితీ!


లక్ష్మమ్మ (ఫైల్)

**కుటుంబసభ్యుల మధ్య తేలని తగాదా**
**రెండు రోజులు ఫ్రీజర్ బాక్స్‌లోనే మృతదేహం**
**ఆస్తి పంపకాల తర్వాతే జరిగిన అంత్యక్రియలు**
**దిగజారుతున్న మానవ విలువలకు ఇదో ఉదాహరణ**

**నేరేడుచర్లటౌన్, మే 17, ప్రభాతవార్త:** తల్లి తండ్రి కుటుంబసభ్యుల బంధాల కంటే తమకు ఆస్తే ముఖ్యమని తల్లి మృతదేహాన్ని రెండు రోజులపాటు ఫ్రీజర్ బాక్స్‌లో ఇంటివద్ద ఉంచి ఆస్తి తగాదా పరిష్కారమైన తర్వాతనే దహన సంస్కారాలు చేసిన సంఘటన నేరేడుచర్ల మండలం కందులవారిగూడెంలో జరిగింది. నవ మోసాలు మోసి కని పెంచి పెద్ద చేసిన తల్లికి కనుమూసిన తర్వాత కుటుంబసభ్యులు నిర్వహించే దహన సంస్కారాలను నిర్వహించ కుండా తన ఆస్తి కోసం తగాదాలు పెట్టుకున్న కుటుంబ సభ్యుల తీరు దిగజారుతున్న మానవ విలువల పరిస్థితిని తెలియజేస్తున్నాయి. వివరాల లోకి వెళితే గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కందులవారిగూడేనికి చెందిన వేము వెంకట రెడ్డి లక్ష్మమ్మ(80) దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. గతంలోనే లక్ష్మమ్మ భర్త వెంకటరెడ్డి, చిన్న కుమారుడు చనిపోయారు. దీంతో ఆమె నేరేడుచర్లలో ఉంటున్న చిన్న కుమార్తె వద్ద 5 సంవత్సరాలుగా ఉంటుంది. కాగా లక్ష్మమ్మ ఇటీవల కాలుజారి కింద పడింది. దాంతో ఆమెను మిర్యాలగూడలోని ఒక ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు.

ఈ సందర్భంలో ఆమె పరిస్థితి విషమంగా మారడంతో ఇంటికి తీసుకెళ్లండి, ఆక్సిజన్‌తోనే ఆమె బతుకుతుందని, ఆక్సిజన్ పైపు తీసివేస్తే చనిపోతుందని వైద్యులు బుధవారం తేల్చి చెప్పారు. దీంతో లక్ష్మమ్మను ఆక్సిజన్‌తోనే చిన్న కుమార్తె తమ ఇంటి వద్దకు తీసు కు వెళ్లింది. ఈనెల 15న రాత్రి 9 గంటలకు ఇంటి ముందు ఉన్న వెంచర్ వద్ద అంబులెన్స్ పార్క్ చేయించగా లక్ష్మమ్మ ఆక్సిజన్‌తో అందులోనే ఉండిపోయారు. ఈలోగా లక్ష్మమ్మ కుమారుడు అక్కడకు చేరుకొని పెద్ద మనుషులతో పంచాయితీ పెట్టించారు. లక్ష్మమ్మను కందులవారిగూడెంకు తీసుకు వెళతానని చెప్పడంతో మిగతా కూతుళ్లు ఆస్తి పంపకాల లెక్కలు తేలే వరకు అంబులెన్స్ కదిలేది లేదని భీష్మించుకొని కూర్చున్నారు. ఇదే సందర్భంలో చివరకు రాత్రి 11గం.ల సమయంలో లక్ష్మమ్మ కన్నుమూశారు. ఈ ఘర్షణలో ఎట్టకేలకు పెద్ద మనుషులు కుటుంబసభ్యుల మధ్య ఒక ఒప్పందాన్ని కుదిరించి రాజీ చేశారు. దీంతో కుమారుడు మృత దేహం కందులవారిగూడెంకు తరలించినా అక్కడ కూడా కొడుకు, కూతుళ్ల పంచాయితీ మాత్రం ఆగలేదు.

లక్ష్మమ్మ గతంలో రూ.21 లక్షలు వరకు పలువురికి అప్పులిచ్చారు. ఆమె ఒంటిపై 20 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయి. అయితే లక్ష్మమ్మ వైద్య ఖర్చులు భరించిన చిన్న కూతురికి రూ.6 లక్షలు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. మిగిలిన రూ.15 లక్షలకు సంబంధించిన పేపర్లను కొడుకు అప్పజెప్పారు. 20 తులాల బంగారు ఆభరణాలను ముగ్గురు కూతుళ్లు పంచుకున్నారు. అంతా అయిపోయిందిలే అనుకున్న సమయంలోనే కుమారుడు కొత్త పేచీ పెట్టాడు.

తాను అంత్యక్రియల ఖర్చు భరించలేనని, తనకు డబ్బులిస్తేనే తలకొరివి పెడతానని మొండికేయడంతో తిరిగి వారి పంచాయితీ మళ్లీ మొదటకొచ్చింది. ఎట్టకేలకు శుక్రవారం పెద్ద మనుషులు నగదు, బంగారం పంపకాన్ని యధావిధిగా కొనసాగించాలని, కుమారుడు అంత్యక్రియలు చేపట్టాలని పంచాయితీ పరిష్కరించి చెప్పడంతో చివరకు అంత్యక్రియలు జరిపారు. ఈ విషయం తెలిసిన ప్రజలు కుటుంబ సభ్యులు ప్రవర్తించిన తీరు పట్ల బాధను వ్యక్తం చేసి ఆస్తి కోసం తల్లి మృతదేహం వద్ద పంచాయితీ చేయడాన్ని తప్పు పడుతూ సమాజంలో కుటుంబ విలువలకు చోటు లేకుండా పోతుందని డబ్బు కోసం దిగజారుడుతనం చేస్తున్న తీరును నిరసిస్తూ ముక్కున వేలు వేసుకొని విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# వెంకట్రామిరెడ్డిని డిస్‌క్వాలిఫై చేయండి.. లేకపోతే ఢిల్లీకి వెళ్లి ఫిర్యాదు చేస్తా

**సిఇఒను కలిసిన బిజెపి మెదక్ ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు**


శుక్రవారం సిఇఒ వికాస్‌రాజ్‌ను బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు కలిసి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 17:** తెలంగాణ సిఇఒ వికాస్‌రాజ్‌ను బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు శుక్రవారం కలిశారు. లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డి డిస్‌క్వాలిఫై చేయాలంటూ సిఇఒకు రఘునందన్‌రావు ఫిర్యాదు చేశారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఒక్కో ఓటర్‌కు వెంకట్రామిరెడ్డి రూ.500 పంపిణీ చేశారంటూ రఘునందన్‌రావు తన ఫిర్యాదులో తెలిపారు. పోలింగ్ బూత్‌ల వారీగా లెక్కలు కట్టి ఎన్వలప్ కవర్‌లలో ఒక్కో గ్రామానికి డబ్బుల పంపిణీ చేశారంటూ రఘునందన్‌రావు ఆరోపించారు. దీనిపై స్థానిక పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. 20కి పైగా కార్లు ఉన్నాయని ఫిర్యాదు చేస్తే చేగుంట ఎస్ఐ ఒక్క కారును పట్టుకున్నారని, అందులో డబ్బులు దొరికాయన్నారు. దీనిపై సిద్దిపేట సీపీ, మెదక్ ఎస్పీకి సరైన ఆధారాలతో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పారు. తెలంగాణలో ఇంకా బిఆర్‌ఎస్ అధికారంలో ఉందని పోలీసులు అనుకుంటున్నారని మండిపడ్డారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో హరీశ్‌రావు, మరో ఆరుగురు ఎమ్మెల్యేలు డబ్బుల పంపిణీ చేశారని ఆరోపించారు. రూ.84లక్షలు 27 పోలింగ్ బూత్‌లకు పంపిణీ చేసే డబ్బులు ఒక్క కారులో దొరికాయని ఆరోపణలు చేశారు. ఇక్కడ న్యాయం జరగకపోతే ఢిల్లీకి పోయి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఎఫ్ఐఆర్‌లో వెంకట్రామిరెడ్డి పేరును ఏ5గా చేర్చారనేది ఎలక్షన్ కమిషన్ గుర్తించాలని సూచించారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 926 కేంద్రాలు

**విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు జారీ**
**4.26 లక్షల మంది దరఖాస్తు**
**ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా**

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి సంబంధించి విద్యార్థుల హాల్ టికెట్లను బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఇందుకు సంబంధించి విద్యార్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్ టికెట్లపై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినప్పటికీ డౌన్‌లోడ్ హాల్ టికెట్లను అనుమతించాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ ఆఫీసర్స్ (సీఎస్‌వో)లను బోర్డు కార్యదర్శి ఆదేశించారు. విద్యార్థుల హాల్ టికెట్‌లో ఏమైనా పొరపాట్లు జరిగి ఉంటే సవరించుకోవాలని సూచించారు. ఫోటో సరిగా ఉందా? లేదా? సంతకం సరిగా ఉందా? పేరు, మీడియం, పరీక్ష రాబోయే సబ్జెక్టుల వివరాలు అన్ని సరిగా ఉన్నాయా? లేదా సరి చూసుకోవాలని.. ఏమైనా పొరపాట్లు ఉంటే వెంటనే కాలేజీ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లాలని.. లేదా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి(డీఐఈవో) దృష్టికి తీసుకెళ్లాలని విద్యార్థులకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా సూచించారు. పరీక్షలను ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 926 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 2,54,100 మంది, ఒకేషనలన విద్యార్థులు 18,896 మంది దరఖాస్తు చేసుకోగా.. ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 1,37,994 మంది, ఒకేషనల్ విద్యార్థులు 15,085 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 4,26,075 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు నిర్వహించనున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తారు. ఇంటర్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలను జూన్ 4 నుంచి 8 వరకు నిర్వహిస్తారు.

# అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ రోడ్డు ప్రమాదంలో మృతి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మే 17, ప్రభాతవార్త:** అమెరికాలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ రోడ్డు ప్రమాదం నుంచి బయటపడి మరో కారు ఢీకొని దుర్మరణం చెందాడు. అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అబ్బరాజు పృథ్వీరాజ్(30) దుర్మరణం పాలయ్యారు. విద్యుత్తు శాఖ రిటైర్ ఉద్యోగి అబ్బరాజు వెంకటరమణ కుటుంబం హైదరాబాద్ చైతన్య పురి పోలీసు స్టేషన్ పరిధిలోని అలకాపురిలో నివాసం ఉంటున్నారు. అబ్బరాజు వెంకటరమణ 2021లో రెండేళ్ల కిందటే అనారోగ్య కారణంగా మృతి చెందారు. వెంకటరమణ కుమారుడు పృథ్వీరాజ్ ఎనిమిదేళ్లుగా యూఎస్ లోని నార్త్ కరోలినాలో అడ్వో సాఫ్ట్వేర్ కంపెనీ లో ఇంజినీర్ గా పనిచేస్తున్నారు.


పృథ్వీరాజ్ (ఫైల్)

2022 సంవత్సరంలో ఏప్రిల్ 21న శ్రీప్రియతో వివాహం కూడా జరిగింది. భార్యతో కలిసి ఈనెల 15వ తేదీ బుధవారం కారులో ప్రయాణిస్తున్నారు. వర్షం కారణంగా ముందు వెళ్తున్న మరో కారును ఢీ కొట్టారు. అది పల్టీలు కొట్టడం, తమ కారులో బెలూన్లు తెరుచుకోవడంతో దంపతులిద్దరూ సురక్షితంగా బయటపడ్డారు. భార్యను కారులోనే కూర్చోబెట్టి బయటికి వచ్చిన పృథ్వీరాజ్ ప్రమాద ఘటనపై పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం చెరవేస్తుండగా వేగంగా వచ్చిన మరో కారు ఆయన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పృథ్వీరాజ్ మృతి చెందాడు. అమెరికాలో పృథ్వీరాజ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని సమాచారం తెలిసిన తల్లి, చెల్లెలు విలపించారు. అమెరికాలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని ఆదివారం హైదరాబాద్‌కు తీసుకు రానున్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు.

# గృహ సహకార సంఘాలకు త్వరలో ఎన్నికలు

**వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త :** తెలంగాణలోని పదవీ కాలం ముగిసిన గృహ సహకార సంఘాలు (హౌసింగ్ సొసైటీలు)కు త్వరలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సెక్రటేరియట్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కొత్త రైస్ మిల్లుల ఏర్పాటు, మిల్లుల ఆధునీకరణను ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ, ఉద్యాన, సెరికల్చర్, జౌళి శాఖల్లో ఒకే విధమైన కార్పొరేషన్లను ఒకే గొడుగు కిందికి తెస్తామని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తద్వారా అకాల వర్షాల వల్ల రైతులు పంట నష్టపోకుండా ఉండేందుకు గిట్టుబాటు కల్పించేలా ప్రతీ జిల్లాలోనూ వీటిని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నేత కార్మికులకు ఏడాది పొడవునా పని కల్పించేలా చర్యలు తీసుకోనున్నామన్నారు. నేత పరిశ్రమ ఆధునీకరణకు 350 కోట్ల రూపాయలు కేటాయిస్తా మని వెల్లడించారు. కోహెడ్ మార్కెట్లో అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగే చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మార్కెటింగ్, గిడ్డంగుల సంస్థలకు చెందిన గోడౌన్లపైన సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు దిశగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అంతేకాకుండా బుగ్గపాడు మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో వచ్చే నెలలో పరిశ్రమల ప్రారంభోత్సవం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఆర్‌ఎంపిల పేరుతో వైద్యం చేస్తే కఠిన చర్యలు

**తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్**

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త :** ఆర్‌ఎంపిలు వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలకు ముప్పు తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (టీఎస్‌ఎంసి) హెచ్చరించింది. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లింగాపూర్ గ్రామంలో డా.రాజ్‌కుమార్ నేతృత్వంలో టీఎస్‌ఎంసి ప్రత్యేక బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. అక్కడ ఆర్‌ఎంపి వైద్యురాలు మమత ఎలాంటి అర్హతలు లేనప్పటికీ కనకవ్వ అనే మహిళకు హైడోస్ యాంటీబయాటిక్స్ ఇతర మందులను సెలైన్‌లో కలిపి ఇచ్చిన కారణంగా ఆమె ప్రాణాలకు ముప్పు ఏర్పడింది. ఈ విషయంపై టీఎస్‌ఎంసి ప్రత్యేక బృందం బాధితురాలిని ఆరా తీసింది. ఇలాంటి నకిలీ వైద్యులపై నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామనీ, ఇకపై క్రమం తప్పకుండా తనిఖీలు జరిపి ఎన్‌ఎంసి చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# రిజర్వేషన్లు పెంచాకే సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు నిర్వహించాలి

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి.ఆర్.కృష్ణయ్య**


సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, లాల్‌కృష్ణ, నీలం వెంకటేష్ తదితరులు

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం కులగణన చేసి ,జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాకనే సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం కాచిగూడలో నిర్వహించిన వివిధ బిసి సంఘాల సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే యోచనలో ఉన్నట్లు తెలుస్తుందని బిసి రిజర్వేషన్లు పెంచకుండా వాటిని నిర్వహించొద్దన్నారు. ఒకవైపు కులగణన చేస్తామని చెప్పి ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా బహిరంగ సభల్లో ప్రతిరోజు కులగణన జరుపుతామని, దాని ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు పెంచి బడ్జెట్ కేటాయిస్తామని బిసి ఎజెండా ఎత్తుకుని బిసిల అభిమానం చూరగొంటుంటే ఇక్కడ బిసిలకు అన్యాయం చేయడం తగు న్యాయమా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 42శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు జరపాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. లాల్‌కృష్ణ,గుజ్జకృష్ణ, నీలం వెంకటేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసమావేశానికి దానకర్ణాచారి,జనార్ధన్, నందగోపాల్, వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కెఎ పాల్‌పై చీటింగ్ కేసు నమోదు

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కిలారి ఆనంద్ పాల్ (కెకె పాల్)పై నగరంలోని పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదయ్యింది. గత నవంబర్ నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్‌బి నగర్ నుంచి తనకు ఎంఎల్‌ఎ టికెట్ ఇస్తానని నమ్మించి 50 లక్షల రూపాయలు తీసుకున్న పాల్ ఆ తరువాత తనకు టికెట్ ఇవ్వకుండా మోసం చేశాడని రంగారెడ్డి జిల్లాకు చెందిన కిరణ్ కుమార్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదయ్యింది. కెఎ పాల్‌కు తాను 30 లక్షల రూపాయలు ఆన్‌లైన్‌లో చెల్లించి మిగతా సొమ్మును పలు దఫాలుగా నేరుగా ఇచ్చానని బాధితుడు పోలీసులకు తెలిపాడు. దీనికి సంబంధించి అతను కొన్ని ఆధారాలను పోలీసులకు ఇచ్చాడు. కాగా ఈ నెల 13వ తేదీన జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పాల్ వైజాగ్ నుంచి పోటీ చేయడం తెలిసిందే.

# హార్డ్‌వేర్ దుకాణంలో అగ్నిప్రమాదం

**రూ.2 కోట్లు ఆస్తినష్టం**
**ముగ్గిరిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది**


హార్డ్‌వేర్ దుకాణంలో కాలి బుడిదైన సామాగ్రి

**వికారాబాద్, మే 17, ప్రభాతవార్త:** హార్డ్‌వేర్ దుకాణంలో విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా మంటలు చేలరేగి అగ్ని ప్రమాదం సంభవించింది. మంటల్లో చిక్కుకున్న ఇద్దరు చిన్నారులను, ఓ వృద్ధురాలిని అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు రెస్క్యూ చేసి ప్రాణాలు కాపాడారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ధారూరు మండలం కుమ్మరిపల్లి తాండకు చెందిన నెనావత్ కృష్ణ కొన్ని సంవత్సరాల క్రితం వికారాబాద్‌లోని రామయ్య గూడ రోడ్డులో తన తల్లి నాగలక్ష్మీ పేరుతో హార్డ్‌వేర్ దుకాణం ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేసుకుంటున్నారు. నెనావత్ క్రిష్ణ అతని భార్య, పిల్లలు, తల్లి నాగలక్ష్మీ హార్డ్‌వేర్ దుకాణంపై అంతస్తులోనే నివాసం ఉంటున్నారు. శుక్రవారం తెల్లవారు జామున 3.30 గంటలకు దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. స్థానికులు పెద్ద ఎత్తున చేరుకుని స్థానిక పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. పైఅంతస్తులో ఉన్న తన తల్లి నాగలక్ష్మీ, ఇద్దరు చిన్నారులను కాపాడాలని కోరుతూ అగ్నిమాపక సిబ్బందికి పోలీసులకు బాధితుడు కృష్ణ మొరపెట్టుకున్నారు. సిఐ నాగరాజు, అగ్నిమాపక సిబ్బంది రెస్క్యూ చేసి ఇద్దరు చిన్నారులను, వృద్దురాలిని కాపాడారు. 4 గంటల పాటు అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను ఆర్పి వేశారు. అప్పటికే దుకాణంలోని సామాగ్రి కాలి బుడిదైంది. దాదాపు రూ.2 కోట్ల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు కృష్ణ తెలిపారు.

**ఆర్థిక సాయం అందించిన పలువురు ప్రముఖులు**

అగ్ని ప్రమాదం విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు బాధితుడు నెనావత్ కృష్ణను కలిసి పరామర్శించి తోచిన విధంగా ఆర్థిక సహాయం చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకం రెడ్డి బాధితుడికి రూ.25 వేలు ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా వ్యాపారి అశోక్ రూ.10 వేలు, కౌన్సిలర్ సురేశ్ రూ.5 వేలు, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల సైతం ఆర్థిక సాయం అందజేశారు.

# భారత్ విద్యార్థులకు ఫీజు రాయితీల పేరిట టోకరా

**సిసిఎస్‌కు చిక్కిన కేటుగాడు**

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** అమెరికాలో చదువుతున్న భారత విద్యార్థులకు ఆయా యూనివర్శిటీలు జారీచేసే సెమిస్టర్ ఫీజులో పది శాతం రాయితీ ఇస్తానని నమ్మించి ఇక్కడ వున్న విద్యార్థుల తల్లిదండ్రులను నిండా ముంచుతున్న ముగ్గురు కేటుగాళ్ల భాగోతం ఇది. ఈ కేసు కు సంబంధించి ఒక నేరగాడిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి శ్వేత శుక్రవారం నాడు మీడియాకు వెల్లడించారు. ఎపికి చెందిన కనోలి యా అశోక్ కుమార్ (28) తన మిత్రులు అమెరికాకు చెందిన తరుణ్ రావు, ఢిల్లీకి చెందిన వకార్ లతో కలిసి ఢిల్లీలో పలు కన్సల్టన్సీ కంపెనీలలో పనిచేశాడు. ఈ కంపెనీలు భారత్‌కు చెందిన విద్యార్థులను అమెరికాలోని పలు యూనివర్శిటీలకు పంపుతుంటాయి. ఈ క్రమంలో అశోక్‌కు మార్కు అమెరికా యూనివర్శిటీలకు సంబంధించి కొంత అవగాహన ఏర్పడింది. దీనినే పెట్టుబడిగా పెట్టిన అశోక్ కుమార్ తన మిత్రులు తరుణ్ రావు, వకార్‌లతో కలిసి మోసాలకు తెరలేపాడు. తనకు అమెరికాలోని చాలా యూనివర్శిటీలు తెలుసునని, అక్కడి అధికారులతో మాట్లాడి సెమిస్టర్ ఫీజులో పది శాతం రాయితీ ఇప్పిస్తానని పలువురిని మోసం చేయసాగాడు.


సిసిఎస్‌కు చిక్కిన కేటుగాడు

అమెరికాలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు భారత్‌లో వున్న విషయాన్ని గ్రహించి వారికి టోకరా వేయసాగాడు. ఇతని మాటలకు నమ్మి నగరంలోని తిరుమల్‌గిరికి చెందిన ఓ వ్యక్తి నాలుగు లక్షల 38 వేల 599 రూపాయలు మోసపోయాడు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు మోసగాళ్ల త్రయంలో అశోక్ కుమార్‌ను అరెస్టు చేశారు. నింది తుడి వద్ద ఒక మొబైల్ ఫోన్‌ను జప్తు చేశారు. కాగా ఈ తరహా మోసాలపట్ల ప్రజలు జాగ్రత్తగా వుండాలని డిసిపి శ్వేత కోరారు.

# బిఆర్‌ఎస్ పార్టీ ఉండదన్న వ్యాఖ్య సమంజసం కాదు

**కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి ఆసక్తికర ట్వీట్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 17:** తెలంగాణలో బిఆర్‌ఎస్ పార్టీ ఉండదు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అనడం సమంజసం కాదని కాంగ్రెస్ నేత,మాజీ ఎంపీ విజయశాంతి అన్నారు. బిఆర్‌ఎస్‌పై కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె ఎక్స్(ట్విట్లర్) వేదికగా ఖండించారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ అనే పార్టీ ఇక ఉండదు అని అంటున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుల వారి అభిప్రాయం సమంజసం కాదని, ప్రాంతీయ భావోద్వేగాలు ప్రజా మనోభావాలను వారి ఆత్మాభిమానం వైపు నడిపిస్తూనే వస్తుండటం దక్షిణాది రాష్ట్రాల సహజ విధానం అని తెలిపారు.

ఇది అర్థం చేసుకోకుండా వ్యవహరించే వారికి... దక్షిణాది దశాబ్దాలుగా కరుణానిధి, ఎంజీఆర్, ఎన్టీఆర్,రామకృష్ణ హెగ్డే, జయలలితల నుంచి ఇప్పటి బిఆర్‌ఎస్,వైసీపీ దాకా ఇస్తున్న రాజకీయ సమాధానం విశ్లేషించుకోవాల్సిన తప్పని అవసరం ఉందన్నారు. ఎన్నడైనా ఇది వాస్తవమన్నారు. దక్షిణాది స్వీయ గౌరవ అస్థిత్వ (ఆత్మగౌరవం) ఉందన్న సత్యం కాంగ్రెస్ అర్థం చేసుకున్నట్లు... బిజెపి కనీసం ఆలోచన చేయలేదని కిషన్‌రెడ్డి మాటల ద్వారా తెలుస్తుందన్నారు. ఆమె చివరలో హరహర మహాదేవ్, జై తెలంగాణ అంటూ ముగించారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ నేతగా ఉన్న విజయశాంతి బిఆర్‌ఎస్‌పై చేసిన విమర్శలకు స్పందించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది. దక్షిణాది మీద ఉన్న ప్రేమతో కౌంటర్ ఇచ్చారా? లేక కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు అభించట్లేదని ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

# పోలీసు అధికారిగా మారి.. మహిళ నుంచి రూ.60 లక్షలు కాజేసిన సైబర్ నేరగాడు

**గంటలోనే సొమ్మంతా జప్తు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో!**

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల మాయమాటలతో అమాయకులను బెదిరించి దోచుకోవడం ఆగడంలేదు. అయితే ఇదే సమయంలో దీనిపై బాధి తులు వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి ఫోన్ చేస్తే చాలావరకు నేరాలను నివారించే వీలుండడంతో పాటు వారు పోగొట్టుకున్న సొమ్ములో చాలా వరకు జప్తు చేసే అవకాశం వుంది. కొన్నిసార్లు మొత్తం సొమ్ము నేరగాళ్ల బ్యాంకు ఖాతాలో వుండగానే పోలీసులు జప్తు చేస్తున్నారు. ఇలాంటి ఓ ఘటన ఇది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్ దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం మీడియాకు వెల్లడించారు. సైబరాబాద్ పరిధిలో నివసించే ఓ మహిళకు ఈ నెల 15వ తేదీ రాత్రి మహారాష్ట్ర నుంచి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌చేసి తాను మహారాష్ట్రకు చెందిన పోలీసు అధికారినని, మీపై మనీ లాండరింగ్ కేసు నమోదయ్యిందని, ఈ కేసు నుంచి బయటపడాలంటే తనకు వెంటనే భారీగా డబ్బులు ముట్టచెప్పాలని డిమాండ్ చేశాడు. ఆరోజు రాత్రంతా ఆ నేరగాడు సదరు మహిళతో స్కైప్ వీడియో ద్వారా పలుమార్లు బెదిరించి చివరకు 60 లక్షల రూపాయలు ఫోన్ ద్వారా పలుదఫాలు రాబట్టుకున్నాడు. దీనిపై బాధిత మహిళ మరుసటి రోజున అంటే ఈ నెల 16వ తేదీన వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి ఫోన్ చేసి తనకు ఎదురైన అనుభవాన్ని చెప్పింది. దీనిపై హెల్ప్‌లైన్ సిబ్బంది వెంటనే స్పందించి బాధిత మహిళ వివరాలు తీసుకుని ఆమె ఫోన్ ద్వారా నగదు బదలాయింపు జరిగిన బ్యాంకు వివరాలను సిఎఫ్‌సిఎఫ్ఆర్ఎంఎస్ పోర్టల్ ద్వారా తెలుసుకున్నారు. ఆ నగదు బదలాయింపు ఎస్‌బిఐ బ్యాంకు ద్వారా జరిగిందని తెలుసుకుని, ఇవి ఏ బ్యాంకు ఖాతాకు వెళ్లిందో కూడా నిమిషాల వ్యవధిలోనే తెలుసుకున్నారు. అనంతరం దీనిపై ఎస్ బిఐ అధికారులతో పాటు నగదు వెళ్లిన బ్యాంకు అధికారులకు సమాచారం అందించి ఆ ఖాతాలో వున్న బాధిత మహిళకు చెందిన 60 లక్షల రూపాయలను సైబర్ నేరగాడు విత్‌డ్రా చేయకుండా చూడగలిగారు. దీంతో బాధిత మహిళ సైబర్ నేరగాడి మాటలకు భయపడి ఇచ్చిన 60 లక్షల రూపాయలు వెనక్కి వచ్చినట్లయ్యింది. ఇదంతా కేవలం గంట వ్యవధిలోనే జరగడం గమనార్హం. కాగా ఈ కేసులో బాధిత మహిళ ఫిర్యాదుపై వెంటనే స్పందించి ఆమె పోగొట్టుకున్న 60 లక్షల రూపాయల నగదును నేరగాడు కాజేయకుండా ఆపడంలో కీలకంగా వ్యవహరించిన 1930 కాల్ సెంటర్ ఎస్ఐ శిరీషా కానిస్టేబుళ్లు రెహమాన్, కృష్ణను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్ అభినందించి వారికి రివార్డు ప్రకటించారు. సైబర్ నేరగాళ్ల మాయమాటలకు ఎవరూ భయపడవద్దని, ఒకవేళ ఎవరైనా మోసపోతే వెంటనే 1930కి ఫోన్ చేయాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ కోరారు.



మాదాపూర్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శుక్రవారం ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో 2వ ఎడిషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులు

# గ్రీన్ హోమ్‌లతో ఆరోగ్యకరమైన జీవనం

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## గ్రీన్ బిల్డింగ్ పద్ధతులకు ప్రభుత్వ ప్రోత్సాహం: మంత్రి శ్రీధర్‌బాబు

## హైటెక్స్‌లో ప్రారంభమైన ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మే 17; ప్రభాతవార్త:** గ్రీన్ హోమ్‌లు ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించడంతో పాటు మన సహజ వనరులను పరిరక్షించేందుకు ఉపయోగపడుతాయని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మాదాపూర్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో 2వ ఎడిషన్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం వరకు మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ ప్రాపర్టీ షోను శుక్రవారం తెలంగాణ ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హరిత భవనాల ఉద్యమంలో ఐజిబిసితో పాటు పలు సంస్థలు ఎనలేని కృషి చేస్తున్నాయన్నారు. గ్రీన్ బిల్డింగ్ పద్ధతులను అవలంభించడంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అద్భుత పురోగతిని ఈ ప్రదర్శన చూపిస్తుందని తెలిపారు. గ్రీన్ బిల్డింగ్ పద్ధతుల మీద మరింత అవగాహన అవసరమని, ఇటువంటి ప్రదర్శనలతో ప్రజల్లో గ్రీన్ బిల్డింగ్‌ల మీద అవగాహన పెరుగుతుందన్నారు. నీటి సంరక్షణ, సహజ వనరుల పరిరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదల గ్రీన్ హోమ్‌లతో కలుగుతుందని అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గ్రీన్ బిల్డింగ్ పద్ధతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. పర్యావరణ స్పృహ, సుస్థిర అభివృద్ధి మీద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో తేటతెల్లం చేస్తుందన్నారు. మన రాష్ట్రంతో పాటు దేశం పచ్చటి భవిష్యత్తుకు దోహదపడే నిర్ణయాలు తీసుకునేందుకు ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో ఒక వేదికగా నిలుస్తుందన్నారు. ఐజిబిసి జాతీయ వైస్ చైర్మన్ సి.శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో ప్రారంభమైన రోజునే డెవలపర్లు, కొనుగోలుదారుల నుంచి అద్భుత ప్రతిస్పందన లభించడం సంతోషకరమని అన్నారు. ఇంధన సామర్థ్యం, నీటి సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనం, హరిత భవనాల ప్రాముఖ్యతపై మూడు రోజుల ప్రాపర్టీ షో అవగాహన కల్పిస్తుందన్నారు. ఆదివారం సాయంత్రం వరకు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రాపర్టీ షో కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో నిర్వహిస్తున్న ఈ ప్రాపర్టీ షోలో 70మందికి పైగా బిల్డర్లు, డెవలపర్లు, ఆర్థిక సంస్థలు, కొనుగోలుదారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజిబిసి గ్రీన్ హోమ్స్ ఈడి ఎం.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పిజి ఇసెట్-2024 పరీక్షల తేదీల్లో మార్పులు

## జూన్ 10 నుంచి 13 వరకు నిర్వహణ

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంజనీరింగ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్-2024కి సంబంధించిన పరీక్షల తేదిల్లో మార్పులు చేశారు. మొదట ప్రకటించినట్టుగా జూన్ 6 నుంచి 9 వరకు కాకుండా.. జూన్ 10 నుంచి 13 వరకు నిర్వహించనున్నారు. జూన్ 6 నుంచి 9 వరకు జాతీయ స్థాయిలోని స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ) పరీక్షతోపాటు.. టీఎస్పీఎస్సీ నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షలు ఉన్న నేపథ్యంలో పరీక్షల తేదిల్లో మార్పులు చేసినట్టు పీజీఈసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ అరుణ కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీఈసెట్-2024 నోటిఫికేషన్ మార్చి 12న జారీ చేయగా.. మార్చి 16 నుంచి ఈ నెల 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించారు. పరీక్షలను హైదరాబాద్, వరంగల్‌న రీజినల్ కేంద్రాల్లో

# టిఎస్ఆర్టీసీకి భారీగా ఎన్నికల ఆదాయం

## పోలింగ్ కోసం ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలు టీఎస్ఆర్టీసీకి భారీగా ఆదాయాన్ని తెచ్చిపెట్టాయి. ఏపీలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంటుతో పాటు తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల కోసం టీఎస్ఆర్టీసీ ప్రత్యేకంగా 2500 పైగా బస్సులను టీఎస్ఆర్టీసీ నడిపింది. వీటిలో తెలంగాణలో సుమారు 1500, ఏపీకి 1000 ప్రత్యేక బస్సు సర్వీసులను తిప్పింది. ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి ప్రధాన బస్టాండ్లతో పాటు ఎల్బీనగర్, కూకట్‌పల్లి, ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, మియాపూర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను నడిపింది.

ఏపీకి వెళ్లే ప్రయాణికులు విజయవాడ రూట్‌లో ముందస్తు రిజర్వేషన్‌తో పాటు తిరుగు ప్రయాణానికి కూడా టికెట్ బుక్ చేసుకుంటే 10 శాతం రాయితీని ప్రకటించింది. దీంతో టీఎస్ఆర్టీసీకి భారీ స్థాయిలో ఆదాయం సమకూరింది. రెండు తెలుగు రాష్ట్రాలలో పోలింగ్ రోజైన ఈనెల 13న ఆర్టీసీ బస్సులో సుమారు 54 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించారు. తద్వారా సంస్థకు రూ.24.22 కోట్ల ఆదాయం సమకూరింది. ఇక ఎన్నికల మరుసటి రోజు కూడా అంతే సంఖ్యలో ప్రయాణికుల సంఖ్య ఉండగా, వారి ద్వారా రూ.15 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులో మహాలక్ష్మి ఉచిత ప్రయాణంతో రూ.9 కోట్లు ఉన్నట్లు ఆర్టీసీ వర్గాలు వెల్లడించాయి.

# వాంఖడేలో లక్నో సూపర్‌జెయింట్స్ భారీ స్కోరు

## సొంత గడ్డపై ఓటమి దిశగా ముంబయి ఇండియన్స్

**వాంఖడే(ముంబయి), మే 17:** ఐపిఎల్ 17వ సీజన్ చివరిమ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్ కొండంత స్కోరు సాధించింది. ముంబయి ఇండియన్స్ కంచుకోటలో చిచ్చరపిడుగు నికోలస్ పూరన్ 75, కెప్టెన్ కెఎల్‌రాహుల్ 55 పరుగులతో విధ్వంసం సృష్టించారు. పోరాడితే పోయేదేమీ లేదన్నట్లుగా వీళ్లు చెలరేగి నాలుగో వికెట్‌కు 109 పరుగులజోడించి భారీ స్కోరుకు బాటలువేసారు. తర్వాత ఆయుష్ బదౌని 22 పరుగులు, కృనాల్‌పాండ్యా 12పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచారు. లక్నో జట్టు ఆరువికెట్ల నష్టానికి 214 పరుగులుచేసింది. బ్యాటింగ్ పిచ్ అయిన వాంఖడేలో ముంబయికి ఇది ఏమంత కష్టమైన లక్ష్యం కాకపోయినా తడబడుతోంది. టాస్ ఓడిన లక్నోకు ఆదిలోనే ముంబయి పేసర్ నువాన్ తుషార షాకిచ్చాడు. ఓపెనర్‌గా వచ్చిన దేవ్‌దత్ పడిక్కల్‌ను ఇన్‌స్వింగర్‌తో గోల్డెన్ డక్‌గా వెనక్కు పంపించాడు. దాంతో లక్నో ఒక్కపరుగుకే తొలి వికెట్‌నష్టపోయింది. తర్వాత వచ్చిన మార్కస్ స్టొయినిస్ 28పరుగులు, ఆతనికిఅండగా కెఎల్‌రాహుల్ 55 పరుగులుచేసి ఇన్నింగ్స్ నిర్మించాడు. అర్జున్ టెండూల్కర్ బౌలింగ్‌లో రివ్యూతో బతికిపోయిన స్టొయినిస్ అన్షు కాంబోజ్ ఓవర్‌లో హ్యాట్రిక్‌ఫోర్లు బాది మంచి ఊపుతెచ్చాడు. మరో ఎండ్‌లో రాహుల్‌కూడా వేగంపెంచాడు. ఈజోడీని విడదీసిన పియూష్ చావ్లా తర్వాత ఓవర్‌లో దీపక్ హుడాను 11 పరుగుల వద్ద పెవిలియన్‌కు పంపాడు. 69 పరుగులకే మూడు వికెట్లుపడిన వేళ క్రిజులోకి వచ్చిన నికోలస్ పూరన్ 75 పరుగులచేసి చెలరేగిపోయాడు. కెప్టెన్ రాహుల్‌తో పోటాపోటీగా బౌండరీలు బాదిన ఈచిచ్చర పిడుగు 29 బంతుల్లోనే 75 పరుగులుచేసాడు. చివరిలో కృనాల్ పాండ్యా 12 పరుగులచేసి నాటౌట్‌గా నిలిచాడు. అలాగే ఆయుష్ బదౌని కూడా 22 పరుగులుచేసి నాటౌట్‌గా కొనసాగారు. రొమారియో షెపర్డ్ వేసిన 20వ ఓవర్‌లోబదౌని రెండు సిక్సర్లు బాదడంతో లక్నో రెండొందలు చేసింది. ఇదిలా ఉండే వాంఖడే మ్యాచ్‌కు వర్షం అతరాయం కలిగించింది. కొద్దిసేపు మ్యాచ్ నిలిపివేసిన అంపైర్లు తిరిగి 10.50 నిమిషాలకు మ్యాచ్ మళ్లీప్రారంభించారు. తర్వాత బ్యాటింగ ప్రారంభించిన ముంబయి ఇండియన్స్ 18 ఓటర్లలో ఐదు వికెట్ల నష్టానికి 152 పరుగులుచేసింది. 17 బంతుల్లో కేవలం 63 పరుగుల అవసరం అయిన తరుణంలో వర్షం కారణంగా మరింత ఆలశ్యం అయింది. ప్రస్తుత బ్యాటింగ్ సరళిని చూస్తే ముంబయి ఓటమిదిశగా వెళుతున్నట్లు తెలుస్తోంది.



# వానొస్తే రోడ్లన్నీ చెరువులే!

**• కబ్జాకు గురవుతున్న రహదారులు •వరద నీరు వెళ్లే దారిలేక నీట మునక •రోడ్ల నిర్వహణను పట్టించుకోని అధికారులు**

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసిన ప్రతీసారి రహదారులన్నీ నదులను తలపిస్తున్న వైనం సర్కారీ విభా గాల వైఫల్యాలకు పరాకాష్టగా నిలుస్తున్నాయి. వేసవి కాలంలో ఉపరితల ఆవర్తనం వల్ల, వర్షాకాలంలో రుతుపవరాల వల్ల వానలు పడ్డప్పుడు రహదారులపై నీరు చే రడం సాధారణమని, ట్రాఫిక్ జాంలు కూడా మామూలేనని అధికారులంటుండడంపై అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం సాయంత్రం జ ంట నగరాలు, శివారు ప్రాంతాలలో భారీ వర్షం ధాటికి రహదారులు చెరువులను తలపించగా గంటల కొద్దీ ట్రాఫిక్‌జాం ఏర్పడి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గు రిచేయడం తెలిసిందే. ఇలాంటి పరిస్థితులు ఎప్పుడో ఒకసారి తలెత్తితే పరవాలేదు కానీ భారీ వర్షం కురిసిన ప్రతీసారి రహదారులపై వరదనీరు గంటల తరబడి అలా గే వుండడం ప్రజలకు కష్టాలను తెచ్చిపెడుతోంది. వర్షాల వల్ల రహదారులపై వస్తున్న వరద నీరు సాఫీగా వెళ్లేందుకు గతంలో వున్న మార్గాలు కబ్జాలకు గురైనా పట్టి ంచుకోక పోవడం, ఆఖరుకు కొన్నిచోట్ల వర్షం నీరు వెళ్లేందుకు అవకాశం వున్న చోట కూడా పాలకులు, అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వుండడం గమనార్హం. హైదరాబాద్ మహా నగరం గురించి ఎంత చెప్పినా తక్కువేనని అందరికి తెలిసిందే. నగరంలోని అనేక ప్రాంతాలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం విది తమే. అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. రెండవ వైపు వున్న అంశాలు సర్కారీ విభాగాల చేతకానితనం, అడ్డగోలు వైఖరి వంటివి అనేకం వున్నాయి. జం ట నగరాల అభివృద్ధికి సర్కారు చేబడుతున్న పథకాల అమలులో మంత్రులు లేదా ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా పాల్గొనే సమయా లలో తప్పించి మిగతా వేళ ప్రజా సమస్యల గురించి పట్టించుకునే నాథుడు వుండడం లేదని ఏ బస్తీలో అడిగినా అక్కడి ప్రజలు చెబుతుంటారు. ఇక అసలు విషయానికి వస్తే నగరంలో ఐదేళ్లుగా తరచూ భారీ వర్షాలు కురుస్తుండడం తెలిసిందే. ఇదే సమయంలో అనేకచోట్ల రహదారులు నదులను తలపిస్తుండడం సాధారణ అంశంగా మారింది. కాలనీలు నీట మునగ డం వెనుక అనేక కారణాలు వున్నా రహదారులు నదులను తలపించడం విచిత్రమైన విషయంగా చెప్పాలి.

రహదారులపై ఎప్పుడో ఒకప్పుడు వరదనీరు రావడం, కొన్ని సార్లు ఇబ్బందులు తలెత్తడం మామూలే అయినా తరచూ ఇదే పరిస్థితులు తలెత్తుతుండడం ఎందుకనేది అధికారులకే తెలియాలి. ప్రధాన రహదారులతో పాటు సమాంతర మార్గాలకు పక్కనే వున్న నాలాలలో వరదనీరు వెళ్లే విధంగా ఏర్పాట్లు చేస్తే చాలావరకు సమస్య సమసి పోయే వీలున్నా దీని గురించి పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. ఇదే సమయంలో నాలాలను విస్తరిస్తే వర దనీరు సాఫీగా వెళ్లే అవకాశం వున్నా ఇది కూడా అమలు కాలేదు. నగరంలోని కీలక రహదారి పంజాగుట్ట కూకట్‌పల్లి మార్గంలో భారీ వానలు కురిస్తే కూకట్‌పల్లి వద్ద గల ఐడిఎల్ చెరువు నుంచి వరదనీరు నేరుగా రహదారిపై వచ్చి చేరి, ఇదికాస్త పోటెత్తే నదిని తలపిస్తుంటుంది. గురువారం సాయంత్రం సరిగ్గా ఇలాగే జరిగింది. దీని కారణంగా సమీపంలోని అనేకచోట్ల నాలుగు అడు గుల మేరకు నీరు నిలిచిపోయింది. దీంతో పాటు సమీపంలోని పలు బస్తీలు, దాదాపు అన్ని మార్గాలలో వరదనీ రు భారీగా చేరడంలో ఇళ్లలోకి నీరుచేరింది. ఖైరతాబాద్, లక్డికాపూల్ చౌరస్తాలు వరదనీటిలో మునగడంతో వాహనదారులు పడరాని పాట్లు పడ్డారు. దీంతో పంజాగుట్ట, బేగంపేట్ మార్గంలో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. మలక్‌పేట్‌లో భారీ వర్షం కురిస్తే రైల్వే అండర్ పాస్ వద్ద వరదనీరు వచ్చి చేరడం పరిపాటిగా మారుతోంది. ఆఖరుకు సచివాలయం వద్ద వరదనీరు చేరినా ఈ నీటిని వెంటనే తొలగించే వ్యవస్థ లేక పోవడం గమనార్హం. శివార్లలోని అనేక ప్రాంతాలలోనూ వరదనీరు రహదారులపై చేరడంతో ట్రాఫిక్‌కు ఇక్కట్లు ఎదురవుతున్నాయి. షేక్‌పేట్ మార్గంలో వరదనీరు బీభత్సం సృష్టించి అనేక కాలనీలను జలమయం చేశాయి. దీంతో షేక్‌పేట్ వద్ద గల రెండు ఫ్లై ఓవర్లపై ట్రాఫిక్ భారీగా స్తంభించింది. ఇక నగరం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే బెంగళూరు, విజయవాడ, ముంబాయి జాతీయ రహదారుల పైనా ఇలాంటి పరిస్థితుల్లే వున్నాయి. జాతీయ రహదారుల పక్కన గల చెరువులు వర్షం కురిసిన ప్రతీసారి పొంగుతుండడంతో ఆ నీరంతా రహదారులపై చేరి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించసాగింది.



**వరద కాలువల పునరుద్ధరణ ఒక్కటే మార్గమంటున్న నిపుణులు**

ఇదిలా వుండగా నగరంలో భారీ వర్షం కురిసిన ప్రతీసారి వరదనీరు రహదారులను ముంచెత్తకుండా వుండాలంటే యుద్ధ ప్రాతిపాదికన వరదనీటి కాలువలను పునరు ద్ధరించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# రోడ్ల మౌలిక స్వరూపం మార్పుతో ప్రమాదాల నివారణ

**శీఘ్రంగా బ్లాక్‌స్పాట్ రోడ్ అలైన్‌మెంట్ మార్పులు చేపట్టాలి**

**చౌటుప్పల్‌లో సోమవారం నుంచి పనులు మొదలు పెట్టాలి**

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**హైదరబాద్, మే 17, ప్రభాతవార్త:** రోడ్ల మౌలిక స్వరూపం మార్పుతోనే అత్యధిక సంఖ్యలో ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని హైదరాబాద్-విజయవాడ ఎన్‌హెచ్ (65)పై నిత్యం పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం ఇక ఉండకూడదని ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సచివాలయంలో శుక్రవారం రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కొమటిరెడ్డి మాట్లాడుతూ శీఘ్రంగా బ్లాక్‌స్పాట్ రోడ్ల అలైన్‌మెంట్ మార్పుకు అవస రమైన చర్యలు చేపట్టాలని లేదా ఓవర్‌ప్లెయ్ అండర్‌పాస్‌లు వంటి వాటిని వెంటనే నిర్మిం చాలని సూచించారు.

చౌటుప్పల్ సోమవారం నుంచి పనులు మొదలు కావాలని భువనగిరి కలెక్టర్‌కు చెప్పి ఆర్‌డివోను కూడా అక్కడ స్పెషల్‌గా పర్యవేక్షణ చేయిస్తా మని ఇంజనీర్ అధికారులకు వివరించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వరకు మొత్తం 17బ్లాక్‌స్పాట్స్ ఉన్నా యని అక్కడ రోడ్డు మౌలిక స్వరూప అభివృద్ధి కోసం రెండు పర్యాయాలు టెండర్లు పిలిచినినా రాలేదని ఇక టోల్‌రోడ్ కాంట్రా క్టరుకు కొన్ని రిలాగ్జేషన్‌తో అవకాశం కల్పించాల్సి వచ్చిందని ఆయన గుర్తు చేసుకున్నారు. చౌటుప్పల్, పెదకాపర్తి, చిట్యాల, కట్టంగూర్, ఇనుపాముల,టేక్మల్,ఎస్వి కాలేజి జనగాం ఎక్స్ రోడ్,ఈనాడు జంక్షన్, దురాజ్‌పల్లి జంక్షన్, ముకుందాపురం, ఆకుపాముల కొమరబండా ఎక్స్ రోడ్,కాటకమ్మగూడెం, మేళ్ల చెరువు, శ్రీరంగాపురం,రామాపురం ఎక్స్ రోడ్, నవాబ్‌పేట జంక్షన్ వూళ్ల పేర్లు స్క్రోలింగ్‌లో కనపడితే అమ్మో ఎంత మంది చనిపోయారో అనే భయం కలుగుతోందని ఇక్కడ అత్యధికంగా రోజు తరుచుగా ప్రమాదాలు జరుగుతుంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు మరమ్మతు పనులు జరుపుతున్నప్పుడు కూడా ప్రత్యామ్నాయ రోడ్లు కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. దీనికి ఇంజనీరు అధికారి స్పందిస్తూ సర్వీసు రోడ్లు వేస్తున్నామని తెలిపారు.చౌటుప్పల్ ఇరువైపులా ఏడున్నర మీటర్ల నిడివితో సర్వీస్ రోడ్లు వేయాలని ఆయన సూచించారు. ఆరులైన్‌రోడ్ల నిర్మాణం వంటివి కూడా అవసరమైన చోట చేయాలని మంత్రికొమటిరెడ్డి సూచించారు. జంక్షన్‌లను అభివృద్ధి పరచాలని కూడా కోరారు. హెచ్చరిక బోర్డులు, వాహనం వేగం నియంత్రించుకోవడానికి అవసరమైన సలహాలతో కూడిన బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని కోరారు.

బ్లాక్ స్పాట్స్ నివారణకు ప్రభత్వం అవసరమైతే భూసేకరణ చేసి రోడ్డు మౌళిక స్వరూపం అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉందని రోడ్డు ప్రమాదాల బాధితుల బాధ నాకు తెలుసని కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. టిఆర్‌బి స్పెషల్ సెక్రటరీ ఇందిరాబోయ, ఇఎన్‌సి గణపతిరెడ్డి, రీజనలన ఆఫీసర్ రజాక్ ఎస్ ఇ ధర్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పురుషోత్తం గజ్వేల్ మహబూబ్‌నగర్ పిడిలు తదితరులు పాల్గొన్నారు.



సచివాలయంలో శుక్రవారం రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

# త్వరలో గ్రూప్-4 మెరిట్ జాబితా

**అభ్యర్థులు సర్టిఫికెట్లను సిద్ధం చేసుకోవాలి: టిఎస్‌పిఎస్‌సి**

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ఏడాది నిర్వహించిన గ్రూప్-4 పరీక్షలకు సంబంధించిన షార్ట్ లిస్టును ప్రకటించను న్నారు. ఇప్పటికే జనరల్ ర్యాంకులను ఫిబ్రవరి 9న ప్రకటించిన విషయం తెలిసిందే. మెరిట్ జాబితాలో భాగంగా జనరల్ అభ్యర్థులను 1 నిష్పత్తి 3గా.. అలాగే పీడబ్ల్యూడీ అభ్యర్థులను 1 నిష్పత్తి 5 ప్రకటించనున్నట్లు కమిషన్ శుక్రవారం ప్రకటనలో పేర్కొంది. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను రెడీ చేసి పెట్టుకోవాలని సూచించింది. గ్రూప్-4 అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్ లిస్టు(జీఆర్‌ఎల్)ను ఫిబ్రవరి 9న జారీ చేసింది. 7,26,837 మందికి జీఆర్‌ఎల్‌ను జారీ చేసింది. రిజెక్ట్ అయిన అభ్యర్థులు, ఇన్‌వాల్విడ్ అయిన అభ్య ర్థులకు జీఆర్‌ఎల్‌ను జారీ చేయలేదని కమిషన్ స్పష్టం చేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 8180 గ్రూప్-4 పోస్టులకు 2022లో నోటిఫికేషన్ నంబర్ 19/2022ను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది. గ్రూప్-4 పరీక్షలను ఓఎంఆర్ విధానంలో జులై 1, 2023న పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే.

# రాష్ట్రంలోని కోర్టుల్లో రూఫ్‌టాప్ పవర్ ఏర్పాటు

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కోర్టు సముదాయల్లో రూఫ్‌టాప్ విద్యుత్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిఎస్ రెడ్కో) నిర్ణయించింది. దీనికి సంబంధించి 1120 కిలోవాట్ల రూఫ్ టాప్ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్టును చేపట్టనుంది. ఈ ప్రాజెక్టు కింద రాష్ట్ర వ్యాప్తంగా 57 కోర్టు సముదాయాల్లో సోలార్ ప్యానల్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు రెడ్కో అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టులో మోనో పిఇఆర్‌సి, సోలార్ మాడ్యుల్స్‌తో ఆన్ గ్రేడ్ రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ల రూపకల్పన, సరఫరా, ఇన్‌స్టాలేషన్, కమిషన్ చేయాల్సి ఉంటుంది. 1120 కిలోవాట్ల సామర్థ్యం, మానో పిటిఆర్‌సి సోలార్ మాడ్యుల్స్‌తో కూడిన రూఫ్‌టాప్ ఎస్‌పివి హైబ్రిడ్ పవర్ ప్లాంటు, నెట్ మీటరింగ్ కింద ఏర్పాటు చేయబడుతుందని అధికారవర్గాలు వెల్లడించాయి.

# కామారెడ్డి జిల్లా వైద్యాధికారిని సస్పెండ్ చేయాలి

**తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్**

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త :** కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ మహిళా వైద్యులను లైంగిక వేధింపులకు గురి చేసిన జిల్లా వైద్యాధికారి డా.లక్ష్మణ్ సింగ్, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీను నాయక్‌ను సస్పెండ్ చేయాలని తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈమేరకు కామారెడ్డి జిల్లా మహిళా వైద్యులు వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డా.కత్తి జనార్ధన్ మాట్లాడుతూ బాధ్యతాయతమైన పదవిలో ఉండి తోటి మహిళా వైద్యులను విధులు నిర్వర్తించడంలో మార్గ నిర్దేశం చేస్తూ అండగా ఉండాల్సింది పోయి లైంగిక వేధింపులకు పాల్పడుతూ కించపరిచే విధంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. బయటకు చెబితే మీ అంతు చూస్తానని బెదిరిస్తూ మహిళా వైద్యులను మానసిక క్షోభకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, కామారెడ్డి జిల్లా వైద్యాధికారిపై తమకు ఎన్నో సందేహాలు ఉన్నాయనీ, విచారణ కమిటీకి మహిళా ఉన్నతాధికారిని నియమించాల్సి ఉండగా, జిల్లా వైద్యాధికారికి సన్నిహితుడినే విచారణాధికారిగా నియమించడంతో బాధిత మహిళలకు న్యాయం జరిగే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. జిల్లా వైద్యాధికారి డా.లక్ష్మణ్ సింగ్, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీను నాయక్‌లను వెంటనే సస్పెండ్ చేసి మహిళా ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించాలి

**జిల్లా కలెక్టర్లతో సిఎస్ శాంతికుమారి వీడియో కాన్ఫరెన్స్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 17:** కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లాల కలెక్టర్లకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. వర్షంలో తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి కొంత మంది జిల్లాల కలెక్టర్లు తీసుకున్న చర్యలను సిఎస్ అభినందించారు. ఇదే విధానాన్ని అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా రైతులు నష్టపోకుండా ఉండేలా అన్ని జిల్లాల కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే తేదీ జూన్ 12లోగా అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలలు తెరిచే రోజున ప్రతి విద్యార్థికి నోట్‌బుక్‌లు,పాఠ్య పుస్తకాలు,ఒక జత స్కూల్ యూనిఫాం అందేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నపాటి మరమ్మతు పనులు,విద్యుద్దీకరణ, మరుగుదొడ్లు, తాగునీరు, పెయింటింగ్, ఫర్నీచర్ పనులు నాణ్యతగా జరిగేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశిం చారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద పనులు పురోగతిని వేగవంతం చేసి పూర్తి చేస్తున్నందుకు జిల్లా కలెక్టర్లను సిఎస్ అభినందించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్,పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్,మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య,పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.



# బోగస్ ఓటింగ్ అంటూ సోషల్ మీడియాలో మార్ఫింగ్ విడియో

**బిజెపి కార్పొరేటర్ సహా నలుగురిని అరెస్టు చేసిన సైబర్‌క్రైం పోలీసులు**

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల నాయకుల అనుచిత ప్రవర్తన మరోసారి వెలుగు చూసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటనలో వుండగా ఆయన ప్రసంగం అంటూ మార్ఫింగ్ వీడియో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు దేశ వ్యాప్తంగా ప్రచారం లోకి తేవడం తెలిసిందే. ఇదే కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసులు కూడా వేరుగా కేసు నమోదు చేసి మరో కాంగ్రెస్ నాయకుడిని అరెస్టు చేశారు. ఈ కేసు విచారణలో వుండగానే నగరంలోని ఉస్మానియా వర్శిటీ హాస్టల్ కరెంటు కోత, నీటి సమస్య కారణంగా మూసివేస్తున్నట్లు అధికారులు చెప్పినట్లుగా ఒక నకిలీ జిఓను బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు క్రిశాంత్ సో షల్ మీడియాలో వుంచడంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. చివరకు ఇది బోగస్‌గా తేలడంతో అధికారుల ఫిర్యాదు మేరకు దీనికి కారకుడైన క్రిశాంక్‌తో పాటు మరో నాయకుడిని పోలీసులు అరెస్టు చేశారు.

మల్కాజిగిరికి చెందిన బిజెపి నేత మల్కాజిగిరి కార్పొరేటర్ వూరపల్లి శ్రవణ్ తన అనుచరులు ముగ్గురితో కలిసి ఈ నెల 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బహదూర్‌పురా పరిధిలో ఒకే వ్యక్తి పలుమార్లు ఓటు వేసినట్లు బోగస్ వీడియోను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేశాడు. వాస్తవానికి ఈ వీడియో 2022లో పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఎన్నికల నాటిది. ఈ మార్ఫింగ్ వీడియో 14వ తేదీన సోషల్ మీడియాలో రాగా దీనిపై ఆయా ప్రాంతాల ప్రజలు భిన్నంగా చర్చించుకున్నారు. దీనిపై వెంటనే స్పందించిన సైబర్ క్రైం పోలీసులు ఈ గోల్‌మాల్‌కు పాల్పడిన నలుగురిని గుర్తించారు. మార్ఫింగ్ వీడియో కోసం నలుగురు నిందితులు వాడిన నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. నిందితులను శుక్రవారం నాడు కో ర్టులో హాజరు పరిచారు. కాగా ఈ తరహా ఘటనలపై తీవ్రంగా వ్యవహరిస్తామని సైబర్ క్రైం డిసిపి కవిత తెలిపారు.

# వరుణ్ సందేశ్ 'నింద' టీజర్

కాండ్రకోట మిస్టరీ అంటూ యథార్థ సంఘటనల ఆధారంగా 'నింద' అనే చిత్రం రాబోతోంది. వరుణ్ సందేశ్ ఈ చిత్రంలో హీరోగా నటించారు. ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నిర్మించిన ఈ మూవీని రాజేష్ జగన్నాథం నిర్మించడమే కాకుండా కథ, కథనాన్ని రాసి దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ పోస్టర్, ఫస్ట్ లుక్ పోస్టర్ ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా ఈమూవీ టీజర్‌ను విలక్షణ నవీన్ చంద్ర విడుదల చేశారు. టీజర్ విడుదల చేసిన అనంతరం చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. 'జీవితంలో కొన్నిసార్లు తప్పని తెలిసినా చేయక తప్పదు' అనే డైలాగ్‌తో మొదలైన ఈ టీజర్‌లో ఎన్నో కోణాలున్నాయి. అందమైన ప్రేమ్ కథ కనిపిస్తోంది. ఇక ఈ టీజర్‌లోని విజువల్స్ ఎంతో న్యాచురల్‌గా ఉన్నాయి. మరీ ముఖ్యంగా ఆర్ఆర్



అయితే మూడ్‌కు తగ్గట్టుగా సాగింది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను ఫీల్ అయ్యేలా నేపథ్య సంగీతం సాగింది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. **నటీనటులు:** వరుణ్ సందేశ్, అనీ, తనికెళ్ల భరణి, భద్రం, సూర్య కుమార్, చత్రపతి శేఖర్, మైమ్ మధు, సిద్దార్థ్ గొల్లపూడి, అరుణ్ దల్లై, శ్రేయా రాణి రెడ్డి, క్యూ మధు, శ్రీరామ్ సిద్దార్థ్ కృష్ణ, రాజ్ కుమార్ కుర్రా, దుర్గా అభిషేక్ తదితరులు. **సాంకేతిక బృందం: బ్యానర్:** ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్, **నిర్మాత:** రాజేష్ జగన్నాథం, **రచన, దర్శకత్వం:** రాజేష్ జగన్నాథం, **సంగీతం:** సంతు ఓంకార్. **కెమెరామెన్:** రమీజ్ నవీత్, **ఎడిటింగ్:** అనిల్ కుమార్, **కాస్ట్యూమ్ డిజైనర్:** అర్చనా రావు, **సౌండ్ డిజైన్:** సింక్ సినిమా, **పిఆర్వో:** ఎస్ఆర్ ప్రమోషన్స్ (సాయి సతీష్).

# థియేటర్ల బంద్ ఎగ్జిబిటర్స్ వ్యక్తిగత నిర్ణయం..

**ఫిలిం ఛాంబర్‌కు ఎలాంటి సంబంధం లేదు..**



తెలంగాణ రాష్ట్రంలో రెండు వారాల పాటు సినిమా థియేటర్స్‌లో ప్రదర్శనలు నిలిపివేస్తున్నట్లు థియేటర్స్ యాజమాన్యం ఇప్పటికే ప్రకటించింది. అయితే ఈ ప్రకటనపై తాజాగా తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్పందించింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లను మూసివేయాలన్నది ఎగ్జిబిటర్ల వ్యక్తిగత నిర్ణయం. ఈ నిర్ణయం తీసుకునే ముందు ఎగ్జిబిటర్స్ తమను సంప్రదించలేదు' అని ఫిలిం ఛాంబర్ ఒక నోట్ విడుదల చేసింది. ఈ నిర్ణయం ఎగ్జిబిటర్స్ వ్యక్తిగతంగా తీసుకున్నారని దీనిపై తెలంగాణ ఫిలిం ఛాంబర్‌కు ఎలాంటి సంబంధం లేదని తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షురాలు సునీల్ నారంగ్, సెక్రటరీ కె అనుపమ్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు.

# 'లవ్ మీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో దిల్‌రాజు

యంగ్ హీరో ఆశిష్, వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ మీద హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగమల్లి నిర్మించిన చిత్రం 'లవ్ మీ'. ఈ చిత్రాన్ని అరుణ్ భీమవరపు దర్శకత్వాన్ని వహించారు. 'ఇఫ్ యు డేర్' అనేది ఉప శీర్షిక. ఈ హారర్ థ్రిల్లర్‌ను ప్రపంచ వ్యాప్తంగా మే 25న రిలీజ్ చేస్తున్నారు.
దిల్‌రాజు మాట్లాడుతూ, అరుణ్, నాగ ఈ చిత్రానికి బలం. ఇంత వరకు నేను దర్శకుల్ని పరిచయం చేశాను. మొదటిసారి నాగను నిర్మాతగా పరిచయం చేస్తున్నాను. ఆడియెన్స్‌కు నచ్చితేనే సినిమా హిట్ అవుతుంది. మే 25న ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చి పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను. సినిమా టీం అందరికీ థాంక్స్. అరుణ్ భీమవరపు మాట్లాడుతూ, ఈ మూవీతో ఓ దర్శకుడి పుట్టుకను చూడబోతున్నారు. సీతమ్మ, సతీదేవి ఇలా అందరూ చనిపోయే దేవతలు అయ్యారు. దివ్యవతి చనిపోయి దెయ్యం ఎందుకు అయింది. అంటూ అర్జున్ చేసే ప్రయాణమే ఈ చిత్రం. అర్జున్ అనే పాత్రలో ఆశిష్ కనిపిస్తాడు. అర్జున్ కారెక్టర్ లో శివుడి రిఫరెన్సులు కనిపిస్తాయి. వైష్ణవి చైతన్య మాట్లాడుతూ, 'లవ్‌మీ' ఇఫ్‌యు డేర్ ట్రైలర్ ఇప్పుడే రిలీజ్ అయింది. ఇదొక డార్క్ లవ్‌స్టోరీ, షాకింగ్ ఎలిమెంట్స్, ప్రేమ, రొమాన్స్, థ్రిల్స్ ఇలా అన్ని అంశాలుంటాయి. పీసీ శ్రీరామ్‌గారి విజువల్స్, కీరవాణిగారి మ్యూజిక్, అవినాష్ గారి అద్భుతమైన సెట్స్ అన్నీ ఆశ్చర్యపరుస్తాయి.

ఆశిష్ మాట్లాడుతూ, ఇంత మంచి స్క్రిప్ట్‌ను నాకు ఇచ్చిన అరుణ్, నాగలకు కృతజ్ఞతలు. మా చిత్రానికి మేజర్ అస్సెట్ అయిన పీసీ శ్రీరామ్, కీరవాణి గార్లకు కృతజ్ఞతలు. టీజర్, ట్రైలర్ బాగుంటే సినిమాను చూస్తారు. సిమ్రాన్ చౌదరి మాట్లాడుతూ, స్కిల్ రీకన్‌స్ట్రక్షన్ ఆర్టిస్ట్ పాత్రలో ఈ చిత్రంలో కనిపిస్తాను. దిల్‌రాజు గారి ప్రొడక్షన్స్‌లో పని చేయడం ఆనందంగా ఉంది. నాకు మంచి పాత్రను ఇచ్చిన దర్శకుడికి కృతజ్ఞతలు. మే 25న చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.



రవికృష్ణ మాట్లాడుతూ, 'విరూపాక్ష చేసిన టైంలో ఎలాంటి ఫీలింగ్ కలిగిందో ఈ మూవీని చేసినప్పుడు కూడా అలాంటి ఫీలింగే కలిగింది. ఇంత మంచి చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. వైష్ణవి, ఆశిష్‌లతో పని చేయడం ఆనందంగా ఉంది. మే 25న ఈ చిత్రం రాబోతోంది. అందరూ చూసి ఆదరించండి' అని అన్నారు.




# తొలివారంలోనే బ్రేక్ ఈవెన్ సాధించిన 'కృష్ణమ్మ'

సూపర్ టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ తాజా చిత్రం 'కృష్ణమ్మ'తో మరోసారి అందరి దృష్టిని తనవైపు తిప్పుకున్నారు. రా అండ్ రస్టిక్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ చిత్రంగా 'కృష్ణమ్మ' మే 10న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను రిలీజ్ చేసిన ప్రముఖ డిస్ట్రిబ్యూషన్స్ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని విడుదల చేశాయి. సత్యదేవ్‌లో నటుడిని కొత్త కోణంలో ఈ చిత్రం ఆవిష్కరించింది. రగ్డ్ పర్సనాలిటీ, రస్టిక్ యాక్షన్ సన్నివేశాలలో సత్యదేవ్ ఆడియెన్స్ మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కోటిరూపాయల గ్రాస్ వసూళ్లను సాధించి 'కృష్ణమ్మ' తొలి రోజునే బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేసింది. అలాగే తొలి 5రోజుల్లో రూ.5.4కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించడంతో సత్యదేవ్ కెరీర్‌లోనే బెస్ట్ కలెక్షన్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. 'కృష్ణమ్మ' తొలి ఆట నుంచే ఇటు ప్రేక్షకులు, అటు విమర్శకుల నుంచి మంచి టాక్ సంపాదించుకున్న ఈ మూవీ విజయ యాత్రను కొనసాగించింది. యాక్షన్ మూవీగా 'కృష్ణమ్మ' మూవీ ఆడియెన్స్‌ను చక్కగా ఎంగేజ్ చేస్తూ థియేటర్స్‌లో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌పై కృష్ణ కొమ్మలపాటి ఈచిత్రాన్ని నిర్మించారు. సత్యదేవ్ హీరోగానటించిన ఈచిత్రంలో లక్ష్మణ్ మీసాల, రఘుకుంచె, అతీరా రాజ్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో అలరించారు. వి.వి. గోపాలకృష్ణ సినిమాను డైరెక్ట్ చేశారు. కాలభైరవ సినిమాకు సంగీతాన్ని, సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీని అందించారు.



# 'లగ్గం' డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభం!

సుభిషి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం. ఈ సినిమాకు రమేష్ చెప్పాల రచన- దర్శకత్వం వహిస్తున్నారు. పెళ్లిలో ఉండే సంబరాన్ని, విందుని, చిందుని, కన్నుల విందుగా చూపించబోతున్నారు. ఇది పెళ్లి కల్చర్ ఫ్యామిలీ డ్రామా. ప్రతి ఒక్కరూ ఈ చిత్రం చూసి మాట్లాడుకుంటారు. కొత్త ఎక్స్‌పీరియన్స్ కళ్లముందు ఉంచే ఈ చిత్రం కొన్ని తరాలు గుర్తుంచుకునే చిత్రమవుతుందని దర్శకుడు రమేష్ చెప్పాల తెలిపారు.
ఇటీవల షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డబ్బింగ్ కార్యక్రమాలు ప్రసాద్ ల్యాబ్‌లో ప్రారంభం అయ్యాయి. నటకిరీటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా స్టార్ట్ అయిన ఆ కార్యక్రమంలో సాయి రోనక్‌తో పాటు చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.
సీనియర్ ఆర్టిస్టులు రోహిణి, ఎల్.బి.శ్రీరామ్ తదితరులు నటించిన ఈ చిత్రానికి కథ **మాటలు స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:** రమేష్ చెప్పాల, **సంగీతం:** చరణ్ అర్జున్. **ఎడిటర్:** బొంతల నాగేశ్వర రెడ్డి. **కెమెరామెన్:** బాల్‌రెడ్డి, **ఆర్ట్:** కృష్ణ, **సాహిత్యం:** కాసర్ల శ్యామ్, సంజయ్ మహేశ్ వర్మ, **కొరియోగ్రఫీ:** అజయ్ శివశంకర్. **నటీనటులు:** సాయిరోనక్, ప్రగ్యా నగ్రా, రాజేంద్రప్రసాద్, రోహిణి, సప్తగిరి, ఎల్బి, శ్రీరామ్, కృష్ణుడు, రఘుబాబు, రచ్చరవి, కనుకవ్వ, వడ్లమని శ్రీనివాస్, కావేరి, చమ్మక్ చంద్ర, చిత్రం శ్రీను, సంధ్య గంధం, టి.సుగుణ, లక్ష్మణ్ మీసాల, ప్రభావతి, కంచరపాలెం రాజు, ప్రభాస్ శ్రీను, సత్తన్న తదితరులు.



# మే 24న 'రాజు యాదవ్' విడుదల

బుల్లితెర కమల్ హాసన్‌గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'రాజు యాదవ్'తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మాడ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై కె.ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్టును నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ ఏపీ, తెలంగాణలో విడుదల చేయబోతున్నారు. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ బ్యాంకింగ్‌తో రాజు యాదవ్ చాలా గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. మే 24న రాజు యాదవ్ విడుదల కానుంది. స్టార్ కంపోజర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి అద్భుతమైన ఆల్బమ్ అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలకు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. 'రాజు యాదవ్ లవ్, కామెడీతో పాటు హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలతో అలరించనుంది. సాయిరామ్ ఉదయ్ డీవోపీగా పనిచేస్తున్న ఈ చిత్రానికి బొంతల నాగేశ్వర రెడ్డి ఎడిటర్, **నటీనటులు:** గెటప్ శ్రీను, అంకిత ఖరత్, ఆనంద చక్రపాణి, రాకెట్ రాఘవ, మిర్చి హేమంత్, జబర్దస్‌నసన్నీ, సంతోష్ కల్వచెర్ల, శ్రీరామ్, కళ్యాణ్ భూషణ్, శ్రీమణి, పవన్ రమేష్, ఉత్తర ప్రశాంత్ తదితరులు. **సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం:** కె. కృష్ణమాచారి, **నిర్మాతలు:** ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి, ఏపీ, తెలంగాణ **రిలీజ్: బన్నీ వాస్, బ్యానర్లు:** సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్ టైన్‌మెంట్, **సంగీతం:** హర్షవర్ధన్ రామేశ్వర్, **డీవోపీ:** సాయిరామ్ ఉదయ్ డి.ఎఫ్.టిక్, **సాహిత్యం:** చంద్రబోస్, కాసర్ల శ్యామ్, **ఎడిటర్:** బొంతల నాగే శ్వరరెడ్డి, **ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:**విప్లవ్, **గాయకులు:**చంద్రబోస్, రామ్‌మిరియాల, రాహుల్‌సిప్లిగంజ్, మంగ్లీ, యసస్వి కొండేపూడి, **కొరియోగ్రఫీ:**జిత్తు మాస్టర్.



# లారీ చాప్టర్ -1 ఫస్ట్ లుక్ విడుదల

కింగ్ మేకర్ పిక్చర్స్ పతాకంపై శ్రీకాంత్ రెడ్డి అసం హీరోగా నటిస్తూ కథ, స్టంట్స్,సంగీతం, దర్శకత్వం వహించి నిర్మించిన చిత్రం 'లారీ చాప్టర్-1' చెన్నై లొయోలా కాలేజీలో డైరెక్షన్ కోర్స్ చేసి హైదరాబాద్ వచ్చి పలు చిత్రాల్లో వివిధ శాఖలలో పనిచేసి ప్రావీణ్యం పొందాడు. తర్వాత యూట్యూబ్‌లో తన వీడియోలతో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకుని మంచి పాపులారిటీ సంపాదించి ఇప్పుడు 'లారీ చాప్టర్-1' అనే చలనచిత్రంలో వెండితెరకు పరిచయం కాబోతున్నాడు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ఆసం మాట్లాడుతూ, యూట్యూబ్‌లో మంచి వీడియోలు చేశాను. చాలా వ్యూస్ వచ్చాయి. మంచి పాపులారిటీ వచ్చింది. అలాగే చాలా సినిమాలకు వివిధ శాఖలలో పని చేశాను. ఇప్పుడు 'లారీ చాప్టర్-1' అనే సినిమాతో మీ ముందుకు



వస్తున్నాను. నా చిత్రంలోని మొదటి పోస్టర్‌ను విడుదల చేస్తున్నాను. సినిమా ఫస్ట్‌కాపీసిద్ధంగా ఉంది. త్వరలో విడుదలచేస్తాను. నా మొదటి సినిమా అందరికీ నచ్చుతుంది' అని తెలిపారు. **చిత్రం పేరు:** లారీ చాప్టర్ -1, **నటీనటులు:** శ్రీకాంత్ రెడ్డి ఆసం, చంద్రశిక, రాఖీసింగ్ తదితరులు. **బ్యానర్:** కింగ్ మేకర్స్ పిక్చర్స్, **కెమెరామెన్:** తాడిపత్రి నాగార్జున, **పిఆర్ఓ:** పాల్ పవన్, **నిర్మాత:** ఆసం వెంకట లక్ష్మి, **కథ, స్టంట్స్, ఎడిటర్, సంగీతం, దర్శకత్వం:** శ్రీకాంత్ రెడ్డి ఆసం.

# 'వృషభ' ట్రైలర్ అండ్ లిరికల్ సాంగ్ లాంచ్!


వీకే మూవీస్ అండ్ శ్రీ జెపి ప్రొడక్షన్స్ పతాకాలపై జీవన్ రెడ్డి, అలేఖ్య జంటగా ఉమా శంకర్ రెడ్డి నిర్మాతగా మల్లికా రెడ్డికో - ప్రొడ్యూసర్‌గా, అశ్విన్ కామరాజ్ కొప్పాల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'వృషభ'. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్, లిరికల్ సాంగ్ లాంచ్ కార్యక్రమం దివంగత నటుడు జయప్రకాష్ రెడ్డిగారి జయంతి సందర్భంగా ప్రసాద్ లాబ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన సీనియర్ దర్శకుడు వి.సముద్ర మాట్లాడుతూ, ట్రైలర్‌తో పాటు ఒకపాట విన్నాం చాలా బాగున్నాయి. దర్శకుడికి ఈ చిత్రం పేరు తేవాలని కోరుకుంటూ నిర్మాతకు శుభాకాంక్షలు అన్నారు. దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ, ట్రైలర్ చూడగానే ఇది డిఫరెంట్ సబ్జెక్ట్ అనిపించింది. సీనియర్ నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, ట్రైలర్, విన్న పాట, టైటిల్ చాలా బావున్నాయి. కళ పట్ల అభిమానంతో ఈ టీమ్ సినిమా చేసినట్లు అర్థమవుతోంది. లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ, జయప్రకాష్ రెడ్డి గారి కూతురు ఈ సినిమాతో కో ప్రొడ్యూసర్‌గా పరిచయం అవుతున్నారు. ట్రైలర్, మ్యూజిక్ బాగుంది. గోమాత మీద సినిమా తీయడం ఇదే ప్రథమం. ఈ సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నా' అన్నారు. నటుడు అజయ్ ఘోష్ మాట్లాడుతూ, జేపీ గారి కుమార్తె మల్లికారెడ్డి కోసం ఈ ప్రోగ్రామ్‌కి వచ్చాను. ఇలాంటి కథలతో సినిమాలు మరెన్నో చేయాలని కోరుకుంటూ ఈ టీమ్ అందరికీ నా శుభాకాంక్షలు' అన్నారు. నటుడు శివారెడ్డి మాట్లాడుతూ, ట్రైలర్ చాలా అద్భుతంగా ఉంది. హీరో, హీరోయిన్స్ చాలా నేచురల్‌గా కనిపించారు. దర్శకుడు టాలెంట్ ఏంటో ట్రైలర్ చూస్తే అర్థమైందన్నారు. విశ్వకార్తికేయ మాట్లాడుతూ, వృషభ ట్రైలర్ చాలా కొత్తగా అనిపించింది అన్నారు. శబరి నిర్మాత మహేంద్ర మాట్లాడుతూ, నిర్మాతలు ఒక ప్యాషన్‌తో ఈ సినిమా చేశారు. ట్రైలర్,సాంగ్ చాలా బావుంది అన్నారు. చిత్ర నిర్మాత ఉమాశంకర్ రెడ్డి మాట్లాడుతూ, నాలుగేళ్ల పాటు ఈ స్టోరీ



రాసుకున్నాం. ఎన్నో రాత్రులు ఈ సినిమా కోసం శ్రమించాం. 85శాతం సినిమా పూర్త యింది. దర్శకుడు ఎక్కడా రాజీ పడకుండా సినిమా చేశారు. టీమ్ అంతా ఎంతో సపోర్ట్ చేశారు. సినిమా కోసం ఎందాకైనా వెళ్తే వ్యక్తి మా హీరో, అలాగే మా హీరోయిన్ కూడా ఎంతో కష్టపడ్డారు అన్నారు.


# విష్ణు మంచు 'కన్నప్ప'లో కాజల్ అగర్వాల్

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి వస్తున్న ప్రతీ ఒక్క అప్డేట్ అంచనాలు పెంచేస్తోంది. రీసెంట్‌గా బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను ముగించేసుకోవడం, ఆ తరువాత డార్లింగ్ ప్రభాస్ సెట్‌లోకి రావడం.. ఇలా ప్రతీ ఒక్క అప్డేట్‌తో కన్నప్ప నేషనల్ వైడ్‌గా ట్రెండ్ అవుతూనే వస్తోంది. తాజాగా కన్నప్పకు సంబంధించిన మరో అప్డేట్ నెట్టింట్లో వైరల్ అయింది. కన్నప్ప చిత్రంలోని ఓ కీలక పాత్రలో కాజల్ అగర్వాల్ నటిస్తోంది. ఈ మేరకు నెట్టింట్లో ట్రెండ్ అవుతోంది. అల్రెడీ విష్ణు మంచు, కాజల్ కలిసి ఇదివరకు మోసగాళ్లు మూవీని చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇలా మంచు విష్ణు టైటిల్ రోల్‌లో చేస్తోన్న కన్నప్ప చిత్రంలో కాజల్ ఓ కీ రోల్‌ను పోషిస్తున్నారు.
కలెక్షన్ కింగ్ డా.మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ కన్నప్ప చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ ఎక్కువగా న్యూజిలాండ్‌లోని అందమైన ప్రదేశాల్లో చిత్రీకరించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. మే 20న కేన్స్‌లో జరిగే ఫిల్మ్ ఫెస్టివల్‌లో టీజర్‌ను లాంచ్ చేయబోతోన్న సంగతి తెలిసిందే.






# షాంపూ చేసే ముందు సహజ చికిత్స



వాతావరణ కాలుష్యం మన కురులపై చూపే దుష్ప్రభావమెంతో ! దానితోడు రసాయనాలు ఎక్కువ. ఉండే షాంపూలను వాడితే జుట్టు మరింత పాడవుతుంది. మరేం చేద్దామంటారా? తలస్నానానికి ముందు ఈ చికిత్సలు ప్రయత్నిస్తే సరి.

✦ కప్పు నీటిలో కొన్ని వేపాకులు, 10-15 తులసి ఆకులు వేసి మరిగించాలి. గోరువెచ్చగా అయ్యాక నీటిని వడకట్టి పక్కన ఉంచాలి. ఆకులను మిక్సీ పట్టి, ఆ మిశ్రమంతోపాటు 3 స్పూన్ల కలబంద గుజ్జును ఆ నీటికి కలపాలి. ఆపై మాడు నుంచి కురుల వరకు దీన్ని పట్టించి, పావుగంటయ్యాక తలస్నానం చేస్తే సరి. ఇది తలపై ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంతోపాటు కురులు చిట్లడాన్నీ నివారిస్తాయి.

✦ శీకాయ, ఉసిరి ప్యాక్ కూడా కురులకు దివ్యౌషధం. అయితే దీని తయారీకి రెండు రోజులు కేటాయించాలి మరి. ఒక ఇనుప కడాయి తీసుకొని సమపాళ్లలో రెండు పొడులనూ తీసుకొని నీటిలో నానబెట్టాలి. రెండోరోజు మాడు, కురులకు పట్టించి, మృదువుగా రుద్దాలి. పావుగంట అయ్యాక గోరువెచ్చని నీటితో తలస్నానం చేసి చూడండి. మెరిసే కురులు సొంతమవుతాయి. ఇవి చుండ్రునీ నివారిస్తాయి.

✦ ముల్తానీ మట్టి మోముకి చేసే మేలెంతో మనకు తెలుసు. మాడునీ ఆరోగ్యంగా ఉంచుతుందని తెలుసా? రెండు స్పూన్ల ముల్తానీ మట్టికి మజ్జిగను కలిపి మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. అయిదు నిమిషాలు పక్కన పెట్టి, తర్వాత తలకు రాసుకోవాలి. ఆరాక చల్లని నీటితో తలస్నానం చేయాలి. జుట్టు బరకగా, పొడిబారుతున్నట్లు కనిపిస్తోంటే దీన్ని ప్రయత్నించండి. వాటికి తేమను అందించి మృదువుగా చేయడమే కాదు.. చెమట కారణంగా ఏర్పడే దురద, దద్దుర్లనూ తగ్గిస్తుంది. □

# పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే..

**ఆటోఇమ్యూన్ డిసీజెస్.. మనల్ని రక్షించాల్సిన వ్యాధినిరోధక కణాలే మనపై దాడిచేస్తే వచ్చే వ్యాధులివి. వాటిపై సామాన్యులకు అవగాహన తెస్తూ వైద్యురాలిగా శెభాష్ అనిపించుకుంటున్నారు వేంపల్లెకు చెందిన డాక్టర్ ఎన్ఆర్ స్వాతి సాయి.**



మాది కడప, నాన్న వైద్యశాఖలో ప్రభుత్వోద్యోగిగా పనిచేసేవారు. వైద్యవృత్తిపై మమకారంతో.. కుటుంబంలో ఒక్కరినైనా వైద్యులుగా చూడాలని తపించేవారాయన. నేనే ఆ కల నెరవేర్చాలని, మెడిసిన్ చదివా, కర్నూలు మెడికల్ కళాశాలలో శిక్షణ తీసుకుంటున్న సమయంలో ఆటోఇమ్యూన్ వ్యాధి బారిన పడిన కొన్ని కేసులు చేశా. చాలామంది వ్యాధి ముదిరిన తరవాత రావడం చూసి బాధనిపించింది. అవగాహన ఉంటే ఇలా కాదుగా అనుకున్నా. ఎందుకంటే ఈ వ్యాధులు వైరస్‌వల్లో, బ్యాక్టీరియా వల్లో వచ్చేవి కావు. మనలోని వ్యాధినిరోధక కణాలే మనపై దాడిచేసి ఈ వ్యాధులు రావడానికి కారణమవుతాయి. వేంపల్లె మండలం తాళ్లపల్లె పిహెచ్‌సిలో డాక్టర్‌గా విధులకు హాజరవుతూనే.. వీటికి సంబంధించిన లోతైన సమాచారంకోసం వెతికాను. అంతర్జాలంలోనూ అరకొర సమాచారమే ఉంది. దాంతో పుస్తకాలు చదివీ, సీనియర్ల అనుభవాలను అడిగి తెలుసుకునీ సొంతంగా సమాచారం సేకరించా. తీరిక సమయంలో ఇందుకు సంబంధించి నోట్స్ రాసుకున్నా. సామాన్యులకు కూడా అర్థమవ్వాలని నా పేరుతో ఒక యూట్యూబ్ ఛానెల్‌ని ప్రారంభించి.. రెండు వారాల్లో 62 ఆటోఇమ్యూన్ వ్యాధుల గురించిన వీడియోలు పంచుకున్నా. వీటి ప్రాధాన్యం గుర్తించిన 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్', ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థలు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందించాయి. ఎంబిబిఎస్ చదువుతున్నప్పుడే గ్రామస్తులకు సొరియాసిస్, కీళ్లనొప్పులు, రక్తహీనత, థైరాయిడ్ వంటివాటిపై అవగాహన కల్పించేదాన్ని. అప్పటి అనుభవం ఈ వీడియోలు చేసేటప్పుడు బాగా ఉపయోగపడింది. ప్రజల నుంచీ చక్కటి స్పందన వస్తోంది. మహిళాదినోత్సవం రోజున డిఎంహెచ్‌వో చేతుల మీదుగా ఉత్తమ వైద్యాధికారిణిగా అవార్డు తీసుకోవడం గర్వంగా అనిపించింది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కట్టించి పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నా. □




# అందమైన చిరుత ఫ్యాషన్





ఫ్యాషన్ ప్రపంచమంతా ఒక వృత్తంలో తిరుగుతుంది. అలనాటి అందాలే కొత్త రూపుదాల్చుకుని తిరిగొస్తాయి అన్నా అందరి మాట. అది ఏ విషయంలోనైనా సరే కానీ.. లెపర్‌నడ ప్రింట్ విషయంలో మాత్రం కాదు అంటారు ఫ్యాషనిస్టులు. అదెప్పుడూ ట్రెండ్‌లో భాగమే.. కాస్త కనుమరుగైనా తిరిగి అంతే అందంగా దూసుకొస్తుంది అంటారు వాళ్లు. అవును మరి.. ఈనాటిదా ఈ ఫ్యాషన్. చిరుత పులి చర్మాన్ని పోలినట్టుండే ఈ ఫ్యాషన్ **1940**ల్లో తొలిసారి హాలీవుడ్ తెరమీదకి వచ్చింది. అక్కడి నుంచి ప్రపంచమంతా ప్రయాణించింది. డేరింగ్ స్టైల్ అంటూ ఇప్పటికీ ఈ ట్రెండ్‌పై మనసు పారేసుకుంటున్నారంతా. అంతెందుకు, మొన్నటికి మొన్న హాలీవుడ్ తారలు అలా రెడ్ కార్పెట్ మీద మెరిపించారో లేదో.. మన డిజైనర్ల చేతికీ పని వచ్చింది. అందుకే ఫ్యాషన్ వీక్‌ల్లో తెగ సందడి చేస్తోంది. లావు, సన్నం, మధ్యస్థం..శరీరాకృతి ఏదైనా నప్పేయడం ఈ ప్రింట్ ప్రత్యేకం. కాబట్టే మన తారలూ పార్టీలైనా, హాలిడే టూర్లైనా 'లేడీ చిరుత'ల్లా సిద్ధమై అందరి దృష్టీ ఆకర్షించేస్తున్నారు. అలా **2024** ప్రపంచవ్యాప్త ట్రెండింగ్ దుస్తుల్లో లెపర్‌నడ ప్రింట్ సింహ భాగాన్ని ఆక్రమించేసింది. అంతలా అలరిస్తున్న ఫ్యాషన్..అమ్మాయిల దృష్టిని ఎలా దాటిపోతుంది చెప్పండి? అందుకే వారికి తగ్గట్టుగా స్కర్ట్స్, జాకెట్స్, ఫ్రాక్స్, టాప్స్, చీరలు.. అన్ని రకాల్లోనూ ఫ్యాషన్ డిజైనర్లు ఈ ప్రింట్‌ని తీసుకొచ్చారు.









# పాలతో అందం ఆరోగ్యం !

**పాలు పోషకాలతో** నిండి ఉంటాయి చిన్నా, పెద్దా.. అందరూ క్రమం తప్పకుండా తీసుకుంటే అనారోగ్యం బారిన పడకుండా ఉంటాం. పాలలోని పోషకాలు మనకు శక్తితోపాటు రక్షణనూ ఇస్తాయి. మరి ఈ పాలలో ఉండే మరిన్ని సుగుణాలేంటో చూద్దామా..

✦ పాలలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఫాస్పరస్ పాంథోనిక్ యాసిడ్, సెలీనియమ్, నియాసిన్ లాంటి మూలకాలు, విటమిన్-ఎ, డి, బి6 లాంటి పోషకాలుంటాయి. వీటిలోని క్యాల్షియం దంతాలు, ఎముకలు దృఢంగా ఉండటానికి తోడ్పడుతుంది. ఆస్టియోపోరోసిస్ నుంచి కాపాడుతుంది.



✦. మాంసకృత్తులు కండరాలు బలపడటానికి దోహదపడతాయి. రోజూ రాత్రిపూట గ్లాసు పాలు తాగితే చక్కగా నిద్రపడుతుంది. కండరాలన్నీ సాంత్వన చెందుతాయి కూడా.

✦. బరువు తగ్గాలనుకునేవారికిపాలు చక్కటి ఎంపిక. గోరువెచ్చని పాలలో కాస్తంత పసుపు వేసుకుని తాగితే గొంతునొప్పి, జలుబు దూరమవుతాయి.

✦. పోషకాలుండే పాలను రోజూ రెండు పూటలా తాగితే చర్మం కాంతిమంతంగా తయారవుతుంది.

✦. పాలలోని విటమిన్లు, మినరల్స్ ఒత్తిడిని తగ్గిస్తాయి. ✦. బడలికగా, అలసటగా అనిపించినప్పుడు ఓ గ్లాసు పాలు తాగి చూడండి. నిస్సత్తువ వెంటనే పోతుంది.

✦. క్రమం తప్పకుండా తాగుతూ ఉంటే శరీరం డీ హైడ్రేట్ అవదు. □

# ఆకలి లేకపోవడం-2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

...తగ్గించాలి. కారణాన్ని బట్టి చికిత్స తీసుకోవడం, ఇన్ఫెక్షన్ తీవ్రత తగ్గించడం చేయాలి. నడక, యోగా, ధ్యానం, ఆరోమాథెరపీ, సైక్లింగ్, వంటి ఎక్సర్‌సైజ్‌లు చేయడం అని విధాలా మంచిది.

**జాగ్రత్తలు-హోమియో చికిత్స :** సహజంగా ఆకలిని పెంచే విధంగా ఆహారంలో మార్పులు చేసుకోవాలి. తరుచుగా కొద్ది కద్దిగా 6-8 సార్లు ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని టైమ్ ప్రకారం తీసుకోవాలి. సోంపు మెంతుల టీ, అల్లం టీ, తులసి టీ, పిప్పరమెంట్ టీ తీసుకోవచ్చు. దాల్చిన చెక్క, నల్ల మిరియాలు, ధనియాలు, పుదీనా వాడడం వల్ల పొట్ట ఉబ్బరం తగ్గి ఆకలి పెరుగుతుంది. కొత్తిమీర రసం గ్యాస్ట్రిక్ ఎంజైమ్స్‌ని ప్రేరేపించి ఆకలిని పెంచుతుంది. వాము, జిలకర్ర, ఆవాలు, నల్లఉప్పు, నెయ్యి, కొబ్బరి నీళ్ళువల్ల లాలాజలం, జీర్ణ రసాలు ఎక్కువై ఆకలిని కల్గిస్తోంది. పిషి ఆయిల్, సప్లిమెంట్స్, మజ్జిగ, ఇంగువ, బి కాంప్లెక్స్ విటమిన్లు, తాజాపండ్లు, నానపెట్టిన గింజలు, కొబ్బరి, నువ్వులు, చిక్కీలు తీసుకోవచ్చు. భోజనానికి అరగంట ముందు నీళ్ళు త్రాగడం, 4-5 ఖర్జూరాలు, 2-3 యాలకులు నమిలి మ్రింగాలి. పెరుగులో తిరిమిన పిచ్చ ముల్లంగిని తినాలి. వెల్లుల్లి, పచ్చి తెల్ల ఉల్లిపాయలు, దోసకాయ, ఉసిరి, టమోటాలు, ఉసిరి, వెజటబుల్ సూప్స్, పాల ఉత్పత్తులు, బంగాళాదుంపలు, చింతపండు, ఖర్జురాలు, ఓట్స్, మిల్లెట్స్ జీర్ణక్రియని పెంపొందించి ఆకలిని పెంచుతాయి. ద్రాక్ష, ఆపిల్, బ్లాక్ బెర్రీ, బొప్పాయి, దానిమ్మ, గూస్బెర్రీ వంటి ఆకలిని పెంచే పండ్లని తీసుకోవచ్చు. ఆకలి లేనపుడు తినమని బలవంతం చేయకూడదు. కలిసి భోజనం చేయాలి. డీ హైడ్రేషన్ లేకుండా గోరువెచ్చని నీళ్ళలో నిమ్మరసం, తేనె వేసుకొని త్రాగడం మంచిది. ఎక్కువగా స్వీట్స్, ఉప్పు ఉన్న జంక్ ఫుడ్ తినరాదు. రిలాక్స్‌గా నమిలి ఆహారాన్ని తీసుకోవాలి. మందుల్ని

**హోమియో చికిత్స :** ఆల్ఫాల్ఫా: ఆకలి ఉండదు. బరువు తగ్గుతారు. కృశించిపోతారు. నీరసం, అలసట ఉన్నప్పుడు దీన్ని వాడితే మానసికంగా శారీరకంగా మేలు కలుగుతుంది.
**చైనా :** గ్యాస్ ట్రబుల్ వల్ల పొట్ట ఉబ్బరించి ఆకలి ఉండదు దీర్ఘకాలిక వ్యాధులతో (మలేరియా, హెపటైటిస్, గాల్‌స్టోన్స్) ఆకలి తగ్గిన వారికిది మంచి మందు.



**సోరినం :** తరుణ వ్యాధుల అనంతరం ఆకలి తగ్గి, నీళ్ల దప్పిక, నీరసం ఉన్న వారికిది మంచి మందు.
**ఇగ్నేషియా :** డిప్రెషన్, విచారం, దిగులు, వత్తిడితో ఆకలి తగ్గి ఎవ్వరితో కలవక, శారీరక, మానసిక నిస్సత్తువతో బాధపడేవారికిది మంచి మందు.
**సెపియా :** హార్మోన్ల ఇంబాలెన్స్, బహిష్టు లోపాల వల్ల ఆకలి లేక బాధపడే వారికిది మంచి మంది. ఇవేగాక కోల్చికం, అలునచమినా, పిక్రిక్ ఆసిడ్, మెగ్నీషియాకార్బ్సల్ఫర్, లైకో మందుల్ని లక్షణాల్ని బట్టి వాడుకోవాలి. □

# నురగ స్నానం మంచిదేనా?



**వేసవి ఉష్ణోగ్రతల** నుంచి సేదతీరేందుకు షవర్‌బాత్‌లూ టబ్‌బాత్‌లూ చేస్తుంటారు. కొందరు వీటివల్ల మహిళలకు యూటీల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉందంటున్నాయి అధ్యయనాలు. నురగ ఎకునకవ రావడనికి ఉపయోగించే రసాయానలు జననేంనరదియాలో మంట, దురదను కలిగిస్తాయి. సహజంగా యోని పిహెచ్ ఆమ్లత్వాన్ని కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకర బ్యాక్టీరియాను కాపాడటంలో సాయపడుతుంది. బబుల్‌బాత్ లిక్విడ్‌లో ఉండే హానికారక రసాయనాలు. జననేంద్రియాల్లో ఉండే సహజ నూనెలను తొలగించడంతో ఆ ప్రదేశం పొడిగా మారే అవకాశం ఉంది. అలా కాకూడదంటే మీ చర్మతత్వాన్ని బటింట సల్ఫేట్లు లేని బాత్‌సోప్ లిక్విడ్లు మాత్రమే ఎంచ ుకోవాలి. పావుగంటకు మించకుండా స్నానం చేయాలి. స్నానానంతరం జననేంనరదియాలను తడి లేకుండా తుడవాలి. □

# పరమాత్మే సత్యం

**గీతలో శ్రీకృష్ణుడు** చెప్పినా మరెవరు ఏ గ్రంథంలో చెప్పినా ఒకటే మాట.. సత్యమే శాశ్వతం, ఆత్మే పరమాత్మ అని. అంటే మన మనోఫలకం మీద నిలిచేదే పరమాత్మ అనీ, ఎప్పటికీ అదే సత్యమనీ, ఆ సత్యమే శాశ్వతమనీ, దీనికి ఉదాహరణ చెప్పాలంటే, ఎవ్వనిచే జనించు. అంటూ ఆ గజేంద్రుడు అందుకోగానే, వైకుంఠవాసుడు సిరికిన్ చెప్పకనే బయల్దేరాడు కదా! అంటే సంసారం అనే సాగరంలో కోరికలనే మొసలికి చిక్కి పోరాడే సమయంలో అంతూదరీ లేని పయనంతో సలిపే నొప్పికి ముగింపు అందుకోవాలన్న తలపు రావాలేగానీ ఆ ముక్తిపథం వనకు అందినట్లే మనమున్న చోటే నిత్యమైన సత్యలోకం. ఇక్కడ సత్యలోకం అంటే దేవతలుండే స్థలం కాదు. అన్యం కానిదీ, శాశ్వతమైందీ అని. అదే ఆత్మ. అదే పరమాత్మ. ఆత్మను మోసే తనువే ఆలయమనుకుంటే, ఏ వికారాలూ ఉండవు. అయితే తెలుసుకోవటంతోనే ఆగి పోకూడదు. అనునిత్యం స్మరణలో ఉండాలి. మధ్యలో విడిచి పెట్టకూడదు. ఆ పయనం చావుపట్టుకల మధ్య వచ్చేదో, జన్మజన్మల మధ్య సాగేదో కాదు. అజ్ఞానం నుంచి జ్ఞానంవైపు వెళ్లేది. అందుకే పదేపదే మననం చేసుకుంటూ పయనం సాగించాలి. సాధనమున పనులు సమకూరు ధరలోన అన్నారంటే భావం అదే కదా ! □



ఆధ్యాత్మికం

# మనపై మన ప్రేమ

**ముస్తాబు పూర్తయ్యాక అద్దంలో** చూసుకుంటే 'అరె భలే అందంగా ఉన్నానే' అని ఎప్పుడైనా అనిపించిందా? ఆ క్షణం తెలియకుండానే ముఖంలో చిరునవ్వు విరియడమే కాదు, ఒత్తిడి స్థాయీ తగ్గుతుందట. మనపై మనం చూపించే ప్రేమ మహత్తే అది. కొనసాగాలా.. 'ఎవ్రీథింగ్ షవర్'ని ప్రయత్నించండి. ఇప్పుడిదో ట్రెండ్ కూడా! అసలేమిటిది అంటే.. సాధారణంగా వేడుకలు, పండగలు ఉన్నప్పుడు ఆడవాళ్లు స్వీయశ్రద్ధ పెట్టడం మామూలే మిగతారోజుల్లో సమయం లేదని తాము పట్టించుకోరు. దాంతో శారీరకంగానే కాదు, మానసికంగానూ సమస్యలు కొనితెచ్చుకంటారు. వారికి సెల్ఫ్‌కేర్‌ని అలవాటు చేసే క్రమంలో రూపుదిద్దుకుందే.. ఈ ఎవ్రీథింగ్ షవర్! దీనికిగానూ.. వారంలో ఒకరోజు కేటాయించాలి ఆరోజు..



✪ గబగబా స్నానం ముగించేద్దామన్న తొందరొద్దు. స్నానాల గదిలో సెంటెడ్ క్యాండిల్స్ లేదా నచ్చిన పరిమళాన్ని చల్లుకోవాలి. ఈ సువాసనలు మనసును తేలికపరుస్తాయి. ఆపై మరీ చల్లగా, వేడిగా కాకుండా గోరువెచ్చని నీటిని సిద్ధం చేసుకోండి. దానిలో ఎసెన్షియల్ అయిల్ లేదా బాతింగ్ సాల్ట్ వేసుకోండి.

✪. ఇప్పుడు నచ్చిన బాడీవాష్ లేదా సబ్బుతో నింపాదిగా స్నానం చేయండి. శరీరానికి తాజాదనం అందడమే కాదు, మనసులోని ప్రతికూల భావనలూ తొలగిపోతాయి అంటున్నారు నిపుణులు. ఇప్పుడు బాడీస్క్రబ్ కాదంటే సున్నిపిండి లేదా బియ్యప్పిండితో శరీరమంతా మృదువుగా రుద్దేయండి. మృతకణాలుంటే తొలగి, మృదువైన చర్మం సొంతమవుతుంది. మందమైన చర్మముండే మోకాళ్లు, మోచేతులు, పాదాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి మరి. అవాంచిత రోమాలను తొలగించుకోవాల్సింది కూడా ఇప్పుడే.

✪. **ఇక కురులు..** ఎప్పటిలా ఆదరాబాదరాగా కాకుండా మృదువుగా మసాజ్ చేస్తూ షాంపూను పట్టించాలి. వలయాకారంలో తలంతా రుద్దడం అయ్యాక నీటితో కడిగేయాలి. ఎంత విశ్రాంతిగా అనిపిస్తుందో? అయితే కండిషనర్ పెట్టడం మాత్రం మర్చిపోవద్దు. చివర్లో ఓ మగ్గు చల్లటి నీళ్లు తలమీదుగా పోసుకోండి హాయితోపాటు కుదుళ్లకీ మేలు చేకూరుతుంది.

✪ **ఇక చివరగా..** తడి లేకుండా తుడచి, మాయిశ్చరైజర్ లేదా బాడీ ఆయిల్ రాయాలి. తేమ అందడమే కాదు, మేనికి మెరుపూ వస్తుంది. ఈ మొత్తం ప్రక్రియకు మహా అయితే 20-30 నిమిషాలు పడుతుంది. కానీ.. శరీరమూ, మనసూ తేలికపడతాయి. అందుకే ఇది ట్రెండ్‌గా మారి యువతను ఆకర్షిస్తోంది మీరూ ప్రయత్నించి చూడండి మరి. □

# బాదం పేడా



**కావలసినవి :** బాదంపప్పు-రెండు కప్పులు, పంచదార-కప్పు, పాలపొడి, నెయ్యి- అరకప్పు చొప్పున, కుంకుమ పువ్వు- కొద్దిగా,

**తయారీ :** బాదంపప్పు రెండు నిమిషాలు ఉడికించాలి. పొట్టు తీసి మిక్సీ జార్‌లో వేసి, అరకప్పు పంచదార, రెండు చెంచాల నీళ్లు, కుంకుమ పువ్వు జతచేసి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో వేసి అరకప్పు పాల పొడి, చెంచా నెయ్యి వేసికలియతిప్పుతూ దగనగరపడేలా చేయాలి. చల్లారా, చిన్న ఉండులుగా తీసుకుని పేడాల్లా చేయాలి. వాటి మధ్యలో బాదంపప్పు అలంకరిస్తే సరి. మధురమైన బాదం పేడా రెడీ. □

# ఐపిఎల్ ఆఖరి పోరుకై హైటెన్షన్



### ప్లే ఆఫ్స్‌పై స్పష్టత వస్తున్న టీమ్‌లు
### ఇప్పటికే మూడు జట్లు కన్ఫర్మ్
### లక్ష్యానికి చేరువలో మరొకటి

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజను మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దీంతో ఆఖరు పోరుకు ఎవరు చేరుకుంటారనేదానిపై అటు జట్లులో, ఇటు క్రికెట్ అభిమానుల్లో హై టెన్షన్ కలిగిస్తోంది. ఇందులో భాగంగా ప్లే ఆఫ్స్‌కు ఎన్ని టీమ్‌లు చేరుకుంటాయనేదానిపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో గురువారం నాటి మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో అనూహ్యంగా సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లే ఆఫ్స్‌లో స్థానాన్ని సంపాదించుకోవడం గమనార్హం, లక్ష్యానికి చేరువలో ఉండటంతో మరో జట్టు చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు చేరుకునేందుకు పట్టుదలతో ఉంది. దీంతో చివరి బెర్త్ కోసం గట్టి పోటీ నెలకొంది. ఆ ప్లేస్‌ను ఎవరు దక్కించుకుంటారారా అన్న ఉత్కంఠ అభిమానుల్లో ప్రారంభమైంది. ప్రస్తుతం 14 పాయింట్లతో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు గట్టిగా పోరాడాల్సి ఉంటుంది. చెన్నై సూపర్ కింగ్స్‌పై భారీ తేడాతో గెలిస్తేనే రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటుంది. ఒక వేళ వర్షం కారణంగా ఆ మ్యాచ్ రద్దయితే చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది.

ఈ నెల 18వ తేదీన జరిగే మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తప్పక గెలవాల్సి ఉంటుంది. దీంతో పాటు ఈ నెల 19వ తేదీన పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ ఓడిపోవాల్సి ఉంటుంది. అంతే కాకుండా రాజస్థాన్ రాయల్స్‌పై కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు విజయం సాధించాలి. ఇదంతా జరిగితే అప్పుడు రాజస్థాన్ రాయల్స్ 16 పాయింట్లు, సన్ రైజర్స్ హైదరాబాద్ 15 పాయింట్లతో ముందంజలో ఉంటాయి.

ఇక చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై గెలుపుతో 16 పాయింట్లు సాధిస్తుంది. మెరుగైన నెట్ రన్ రేట్‌తో రాజస్థాన్ రాయల్స్‌ను అధిగమించి సెంకడ్ ప్లేస్‌కు చేరుకుంటుంది. కాగా సన్ రైజర్స్ హైదారాబాద్ తమ చివరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో పోటీ పడనుంది. ఈ మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు గెలిస్తే టేబుల్‌లో రెండో స్థానంలో నిలవడానికి ఛాన్స్ ఉంటుంది. అలాగ జరగాలంటే కోల్‌కత్తా నైట్ రైడర్స్‌తో జరిగే తమ చివరి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓడాల్సి ఉంటుంది. అప్పుడు రాజస్థాన్ రాయల్స్ 16 పాయింట్లతో టాప్‌లో ఉంటుండగా, సన్ రైజర్స్ హైదరాబాద్ 17 పాయింట్లతో రెండో స్థానానికి వెళుతుంది. మరోపక్క సన్ రైజర్స్ హైదరాబాద్-పంజాబ్ కింగ్స్ మధ్య, చెన్నై సూపర్ కింగ్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు మధ్య జరిగే మ్యాచ్‌ల సమయంలో వర్షం ముప్పు పొంచి ఉందని సమాచారం.

ఒక వేళ ఈ రెండు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయితే అప్పుడు సన్ రైజర్స్ హైదరాబాద్ 16 పాయింట్లు, చెన్నై సూపర్ కింగ్స్ 15 పాయింట్లతో లీగ్ దశను ముగిస్తాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఇంటికి చేరుకుంటుందగా, చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు చేరుతుంది.



### అంతర్జాతీయ బాక్సింగ్‌లో ఫైనల్స్‌కు
# నిఖత్ జరీన్
### సెమీ ఫైనల్స్‌లో 5-0తో కజకిస్థాన్‌కు చెందిన తొమిరిస్ మిర్జాకుల్‌పై ఘన విజయం

**న్యూఢిల్లీ:** ఎలోర్డా కప్ అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారత్ స్టార్, బాక్సింగ్ రింగ్ క్వీన్ నిఖత్ జరీన్ 52 కిలోల విభాగంలో ఫైనల్లోకి దూసుకెళ్లింది. కజకిస్తాన్‌లోని అస్తానా నగరంలో జరుగుతున్న ఈ టోర్నీ సెమీ ఫైనల్స్‌లో ప్రపంచ ఛాంపియన్ నిఖత్ 5-0తో కజకిస్థాన్‌కు చెందిన తొమిరిస్ మిర్జాకుల్‌పై ఘన విజయం సాధించింది. 48 కేజీల విభాగంలో భారత్‌కే చెందిన మీనాక్షి. 50 కేజీల విభాగంలో అనామిక, 60 కేజీల విభాగంలో మనీషా కూడా ఫైనల్లోకి ప్రవేశించారు. సెమీ ఫైనల్స్‌లో మీనాక్షి 5-0తో కజకిస్థాన్‌కు చెందిన గుల్నాజ్ బురిబయేవాపై, మనీషా 5-0తో కజకిస్థాన్‌కే చెందిన టాంగటార్ అసెమ్‌పై గెలిచారు. మరోవైపు 63 కేజీల విభాగంలో సోనూ, 66 కేజీల విభాగంలో మంజు బంబోరియా సెమీ ఫైనల్లో నిష్క్రమించి కాంస్య పతకాలతో సరిపెట్టుకున్నారు. ఇక పురుషుల విభాగంలో 48 కేజీలకు సంబంధించి భారత్ బాక్సర్లు సొయిబమ్ సింగ్, 67 కేజీల్లో అభిషేక్ యాదవ్, 86 కేజీలోలన విశాల్, 92 ప్లస్ కేజీల విభాగంలో గౌరవ్ చౌహాన్ సెమీ ఫైనల్స్‌లో పోటీ పడనున్నారు.

### టీమిండియా హెడ్ కోచ్‌కు
# టాలీవుడ్ హీరో అప్లై
### ఏ అర్హత లేని రాహుల్ రవీంద్రన్



**న్యూఢిల్లీ:** టీమిండియా హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్న రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం వచ్చే నెలలో జరగనున్న టీ 20 వరల్డ్ కప్ టోర్నీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో భారత్ జట్టుకు కొత్త కోచ్ కావాలని ఇటీవలే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ధరఖాస్తులు చేసేందుకు వీలుగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో దరఖాస్తు చేసుకునేందుకు కావాల్సిన అర్హతలను స్పష్టంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో అర్హులైన వారి నుండి క్రికెట్ బోర్డు దరఖాస్తులను స్వీకరిస్తోంది. ఇందుకోసం అవసరమైన అప్లికేషన్‌ను గూగుల్ ఫార్మ్‌లో అందుబాటులో ఉంది. దీంతో చాలా మంది మాజీ క్రికెటర్లు భారత్ జట్టు హెడ్ కోచ్ పదవి కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇదే సమయంలో అప్లికేషన్‌ను గూగుల్ ఫార్మ్‌లో ఉంచడంతో క్రికెట్ కంట్రోల్ బోర్డుకు కొత్త తలనొప్పి వచ్చిపడింది. చాలా మంది సరదాగా కోచ్ పదవి కోసం దరఖాస్తులు పంపిస్తున్నారు. అటువంటి వారిలో టాలీవుడ్ హీరో కమ్ దర్శకుడు కూడా అప్లై చేయడంతో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఖంగుతింది.

సింగర్ చిన్మయి భర్త, టాలీవుడ్ హీరో, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ టీమిండియా జట్టు హెడ్ కోచ్ పదవికి దరఖాస్తు చేయడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఎవరు హెడ్ కోచ్ పదవికి అర్హులో అనే మార్గదర్శకాలను నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నా, అసలు క్రికెట్‌లో ఆసలు అనుభవం లేని వారు ఇలా దరఖాస్తు చేయడం పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. బాధ్యత కలిగిన రవీంద్రన్ లాంటి వ్యక్తులు ఈ విధంగా వ్యవహరించడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎవరు పడితే వారు అప్లై చేసి దరఖాస్తులను వృధా చేయడం, అసలే పని వత్తిడితో సతమతమవుతున్న క్రికెట్ బోర్డు సమయాన్ని వృధా చేయడం విమర్శలకు దారితీస్తోంది.



# లెజెండ్స్ లీగ్‌లో మ్యాచ్ ఫిక్సింగ్..
### లంక పోలీసుల అదుపులో ఇద్దరు ఇండియన్స్

**న్యూఢిల్లీ:** లెజెండ్స్ క్రికెట్ లీగ్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం రేపింది. కొలంబో లెజెండ్స్ క్రికెట్ లీగ్‌సందర్భంగా మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలపై ఇద్దరు భారతీయులైన యోని పటేల్, పి ఆకాష్‌లను శ్రీలంక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతేకాకుండా వారి పాస్ పోర్టులను జప్తుచేయాలని శ్రీలంక కోర్టు ఆదేశించింది. ప్రస్తుతం ఇద్దరూ బెయిల్‌పై బయటికి వచ్చారు. అయితే ఈ కేసు విచారణ ముగిసేంత వరకూ దేశం వదలి వెళ్లకుండా వారి పాస్‌పోర్టులను సీజ్ చేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. లెజెండ్స్ క్రికెట్ లీగ్‌లో ఒక జట్టు యజమాని, ఇండియాకు చెందిన యోని పటేల్, ఆకాష్‌తో కలసి మ్యాచ్ ఫిక్సింగ్ పాల్పడ్డారని తెలిపింది కాగా మార్చి 8 నుండి 19 తేదీ వరకూ క్యాండీలోని పల్లెకెలె స్టేడియంలో జరిగిన లీగ్‌లో మ్యాచ్‌లను ఫిక్స్ చేయడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇక లెజెండ్స్ లీగ్ క్రికెట్-2024 టోర్నీ ఫైనల్లో రాజస్థాన్ కింగ్స్, న్యూయార్క్ సూపర్ స్ట్రైకర్స్ జట్లు తలపడ్డాయి. ఫైనల్‌లో న్యూయార్క్ సూపర్ స్ట్రైకర్స్‌పై రాజస్థాన్ కింగ్స్ విజయం సాధించింది. కాగా పటేల్ క్యాండీ స్వాంప్ ఆర్మీ జట్టుకు చెందిన యాజమాని. లెజెండ్స్ క్రికెట్ లీగ్‌లో పేలవమైన ప్రదర్శన కారణంగా మ్యాచ్‌లను ఫిక్స్ చేయడానికి తమను సంప్రదించినట్లు శ్రీలంక మాజీ వన్డే కెప్టెన్, జాతీయ సెలక్షన్ కమిటీ ప్రస్తుత ఛైర్మన్ ఉపుల్ తరంగ, మాజీ న్యూజిలాండ్ క్రికెటర్ నీల్ బ్రూమ్ శ్రీలంక క్రీడా మంత్రిత్వశాఖ ప్రత్యేక దర్యాప్తు విభాగానికి ఫిర్యాదుచేయడంతో మ్యాచ్ ఫిక్సింగ్‌వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో విచారణ పూర్తయ్యేంత వరకూ పటేల్, ఆకాష్‌లు దేశం విడి వెళ్లకుండా కోర్టు నిషేధం విధించింది.

# వరల్డ్ 'సూపర్-రిచ్' జాబితాలో అదానీ, అంబానీ

**న్యూఢిల్లీ, మే 17:** ప్రపంచంలో 100 బిలియన్ డాలర్లకుపైగా సంపద కలిగిన 'సూపర్-రిచ్' క్లబ్‌లో 15 మంది చేరారు. ఈ జాబితాలోకి ఇంత మంది చేరడం ఇదే తొలిసారి. వీరిలో భారత్ నుంచి గౌతమ్‌అదానీ, ముఖేష్‌అంబానీ కూడా ఉండడం విశేషం. కృత్రిమ మేధ, విలాసవంత వస్తువులకు గిరాకీ, భౌగోళిక రాజకీయాల్లో మార్పుల కారణంగానే వీరందరి సంపద పెరిగింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచి ప్రకారం, 'సూపర్-రిచ్' జాబితాలోకి 15 మంది సంపద ఈ యేడాది 13శాతం పెరిగి 2.2 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. ద్రవ్యోల్బణం, స్టాక్ మార్కెట్ రాబడులను అధిగమించి వీరి సంపద వృద్ధి చెందింది. ప్రపంచంలోని తొలి 500 మంది సంపన్నుల సంపదలో పావు వంతు ఈ 15మంది వద్దే ఉండడం విశేషం. ఈ జాబితాలో ఉన్నవారి సంపద గతంలోనే 100 బిలియన్ డాలర్లు దాటింది. అయితే ఒకేసారి వారంతా ఈ మైలురాయికి ఎగువన నిలవడం మాత్రం ఇదే తొలిసారి. లోరియల్ ఎస్ఎ వారసురాలు ఫ్రాంకోయిస్ బెటెన్‌కోర్ట్ మేయర్స్, డెల్ టెక్ వ్యవస్థాపకుడు మైకేల్ డెల్, మెక్సికన్ బిలియనీర్ కార్లోస్ స్లిమ్ వీరంతా గత ఐదు నెలల వ్యవధిలోనే 100 బిలియన్ డాలర్ల మైలురాయిని అందుకున్నారు. గతంలో ఈ క్లబ్‌లో ఉన్న గౌతమ్ అదానీ తిరిగి స్థానం సంపాదించుకున్నారు. హిండెన్‌బర్గ్ నివేదిక అనంతరం ఆయన సంపద భారీగా కుంగిన విషయం విదితమే. దిద్దుబాటు చర్యల కారణంగా అదానీ కంపెనీల షేర్లు పుంజుకున్నాయి. అదే సమయంలో భారత్‌లో విదేశీ పెట్టుబడులు పెరగడం కూడా కలిసొచ్చింది. 100 బిలియన్ డాలర్ల మైలురాయిని అందుకున్న తొలి మహిళగా ఫ్రాంకోయిస్ బెటెన్ కోర్ట్ నిలిచారు. విలాసవంత సౌందర్య ఉత్పత్తుల కంపెనీ లోరియల్ షేర్లు రాణించడం అందుకు దోహదం చేసింది. 101 బిలియన్ డాలర్లతో ఆమె 14వ స్థానంలో ఉన్నారు. ఏఐ ఆధారిత పరికరాలకు డిమాండ్ పుంజుకోవడంతో మైకేల్ డెల్ సంపద 113 బిలియన్ డాలర్లు దాటింది. ఆయన 11వ స్థానంలో నిలిచారు. లాటిన్ అమెరికాలో అత్యంత ధనవంతుడైన కార్లోస్ స్లిమ్ సంపద 2023లో 28 బిలియన్ డాలర్లు పెరిగింది. 106 బిలియన్ డాలర్లతో 13వ స్థానంలో ఉన్నారు. 222 బిలియన్ డాలర్లతో ఎల్‌వి ఎంహెచ్ వ్యవస్థాపకుడు బెర్నార్డ్ ఆర్నాల్ట్ ఈ జాబితాలో తొలిస్థానంలో ఉన్నారు. అమెరికా ఫౌండర్ జెఫ్‌బెజోస్ 208బిలియన్ డాలర్లు, టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ 187 బిలియన్ డాలర్లు తర్వాత స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ యేడాది టెస్లా షేర్ల పతనం కారణంగా 40 బిలియన్ డాలర్లు కుంగడం విశేషం.



# ఫండ్స్‌లో పెట్టుబడుల వెల్లువ

**ముంబై, మే 17:** మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్ నెల నెలా పెరుగుతూనే ఉంది. రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడి భారీగా పెరుగుతోంది. వ్యక్తిగత పెట్టుబడిదారుల ఆస్తుల విలువ ఒక సంవత్సరంలో 44 శాతం పెరిగింది. ఏప్రిల్ 2023లో రూ.23.92 లక్షల కోట్ల నుంచి ఏప్రిల్ 2024లో రూ.34.52 లక్షల కోట్లకు పెరిగింది. వ్యక్తిగత పెట్టుబడిదారులు ఇప్పుడు పరిశ్రమలోని మొత్తం ఆస్తులలో అధిక వాటాను కలిగి ఉన్నారు. అంటే ఏప్రిల్ 2024లో 60.5 శాతం, యేడాది క్రితం 57.6 శాతం కంటే దాదాపు మూడు శాతం పెరిగింది. అదే సమయంలో సంస్థాగత పెట్టుబడిదారులు 39.5 శాతం ఆస్తులను కలిగి ఉన్నారు. అందులో కార్పొరేటర్లు 95శాతం మంది ఉన్నారు. మొత్తం మీరు మ్యూచువల్ ఫండ్‌ల నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు ఒక సంవత్సరంలో 37.29శాతం పెరిగి, ఏప్రిల్ 2024 నాటికి రూ.57.01 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఆసక్తికరమైన విషయం ఏంటంటే, వ్యక్తిగత పెట్టుబడిదారులు మ్యూచువల్ ఫండ్స్‌లో ఎక్కువ పెట్టుబడి పెట్టడమే కాకుంఠ వారు ఈక్విటీ పథకాలను ఎంచుకుంటున్నారు. 85శాతం వ్యక్తిగత పెట్టుబడిదారుల ఆస్తులు ఈక్విటీ ఆధారిత పథకాల్లోనే ఉన్నాయని ఎఎంఎఫ్ఐ డేటా పేర్కొంది. అదే సమయంలో 53శాతం సంస్థాగత ఆస్తులు లిక్విడ్, మనీ స్కీమ్‌లు, డెట్-ఆధారిత పథకాలలో ఉన్నాయి. ఈక్విటీ-ఆధారిత పథకాలు వారి ఆస్తులలో 88శాతం వ్యక్తిగత పెట్టుబడిదారుల నుంచి పొందుతాయి. మరోవైపు సంస్థాగత పెట్టుబడిదారులు లిక్విడ్, మనీ మార్కెట్ పథకాలు, డెట్ ఆధారిత పథకాలు, ఇటిఎఫ్‌లు ఎఫ్ఒఎఫ్‌లు ఆధిపత్యం చెలాయిస్తున్నారు.




# అనంత్ అంబానీపై క్రిప్టో ముఠా ఫేక్ న్యూస్

**ముంబై, మే 17:** రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ తనయుడు, రిలయన్స్ సంస్థల్లో డైరెక్టర్‌గా ఉన్న అనంత్ అంబానీపై క్రిప్టో ముఠా సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తోంది. క్రిప్టో కరెన్సీనసతో అధిక లాభాలు వస్తాయని అనంత్ అంబానీ అంగీకరించినట్లు అమాయకులను మోసగిస్తూ ఆయన పేరును వాడుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఒక ఇంటర్వ్యూలో అనంత్ అంబానీ క్రిప్టో కరెన్సీ ఏజెన్సీలను ప్రోత్సహిస్తూ వ్యాఖ్యలు చేసినట్లుగా, ఆయనపై బ్యాంక్ ఆఫ్ ఇండియా కేసు వేసినట్లుగా బిబిసి పేరుతో క్లిక్‌బైట్ హెడింగ్‌లతో క్రిప్టో ముఠా రూపొందించిన తప్పుడు కథనాలు ఇటీవల సోషల్ మీడియాలో విస్తృతంగా చక్కర్లు కొడుతున్నాయి. అంబానీ తన సహాయకుడు 1ఎక్స్ అలెక్స్ ప్లాట్‌ఫారమ్‌ని ఉపయోగించి డబ్బు సంపాదించాడని చెప్పినట్లుగా ఓ కథనం వెల్లడైంది. ఇంటర్వ్యూ చేసిన వ్యక్తితో కూడా అంబానీ ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేయించారని, అతను వెంటనే లాభం పొందాడని పేర్కొంది. ఇవన్నీ కథనాలే అని ఆయా సంస్థలు ధృవీకరించాయి.



# వాణిజ్యం

# భారత్‌కు పెరిగిన విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మే 17:** భారత్ గణనీయమైన ఆర్థికవృద్ధిని చూస్తోందని ఐక్యరాజ్య సమితికి చెందిన నిపుణుడు పేర్కొన్నారు. చైనాకు విదేశీ పెట్టుబడులు చాలా తక్కువగా నమోదవుతున్నాయని, దీంతో అనేక పాశ్చాత్య దేశాల సంస్థల పెట్టుబడులకు భారత్ ప్రత్యామ్నాయ గమ్యస్థానంగా మారిందన్నారు. 2024 దేశ వృద్ధిరేటు అంచనాలను సవరించిన నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి నిపుణుడు ఈ విధంగా మాట్లాడారు. 'పాశ్చాత్య దేశాలతో పాటు విదేశాల నుంచి చైనాకు పెట్టుబడులు చాలా వరకు తగ్గాయి. ఈ క్రమంలో విదేశీ పెట్టుబడుల ప్రవాహంతో భారత్ ఎంతో లబ్ధి చెందుతోంది. పశ్చిమదేశాల కంపెనీలకు వనరులు లేదా ప్రత్యామ్నాయ పెట్టుబడుల గమ్యస్థానంగా మారింది. ఇది భారత్‌కు లబ్ధి చేకూరుస్తోంది అని ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగానికి చెందిన హమీద్ రషీద్ పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితి, అంచనాలు 2024కు సంబంధించి తాజా సవరణలను వెల్లడించిన ఆయన, దేశ ఆర్థికవృద్ధి రేటు 7శాతానికి చేరువలో నమోదవుతుందని అంచనా వేశారు. భారత్ వృద్ధిరేటు 2024లో 6.9శాతం, 2025లో 6.6శాతంగా నమోదుచేసుకుంటుందని అంచనా. ప్రభుత్వ పెట్టుబడులు, ప్రైవేట్ వినియోగ సామర్థ్యం స్థిరంగా కొనసాగతుండడం ఇదుకు దోహదం చేస్తుంది. ఔషధ, రసాయనాల ఎగుమతులు మరింత బలంగా విస్తరిస్తాయి. ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గింది. ఇతర దేశాల మాదిరిగా ఆర్థిక స్థితి కృత్రిమంగా కనిపించడం లేదు. స్థిర వృద్ధికి అన్నివైపులా మద్దతు లభిస్తోంది. నిజానికి గతేడాది నుంచే ఊపందుకున్న ఈ వృద్ధి, క్రమంగా కొనసాగుతోంది' అని హమీద్ రషీద్ వివరించారు. ముడి చమురు ధర విషయంతో పాటు దిగుమతుల కోసం రష్యాతో చేసుకున్న ఏర్పాట్లు కూడా భారత్‌కు ఎంతో దోహదం చేస్తున్నాయని ఐక్యరాజ్యసమితి ప్రతినిధి పేర్కొన్నారు. భారత్‌తో పాటు బ్రెజిల్‌లోనూ బలమైన వృద్ధి రేటు చూశామన్నారు. చైనా వృద్ధి రేటును ఈ జనవరిలో 4.7శాతంగా అంచనా వేయగా, తాజాగా అది స్వల్పంగా పెరిగి 4.8శాతంగా ఉండనుందన్నారు.





# వృద్ధిరేటు అంచనాలను పెంచిన ఐరాస

**న్యూఢిల్లీ, మే 17:** భారత ఆర్థికవృద్ధిరేటు అంచనాలను ఐక్యరాజ్య సమితి సవరించింది. దాదాపు 7 శాతానికి పెంచింది. ప్రభుత్వ పెట్టుబడులు, ప్రైవేట్ వినిమయం పెరగడమే అందుకు కారణమని తెలిపింది. 2024లో భారత్ 6.9శాతం, 2025లో 6.6 శాతం వృద్ధిరేటునునమోదు చేస్తుందని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. బహిర్గత డిమాండ్ తక్కువగా ఉంటుందని, దీనివల్ల సరకుల ఎగుమతిలో వృద్ధి దెబ్బతింటుందని తెలిపింది. అదే సమయంలో ఔషధ, రసాయన ఎగుమతులు బలంగా పుంజుకుంటాయని పేర్కొంది. జనవరిలో 2024 భారత వృద్ధిరేటును ఐక్యరాజ్యసమితి 6.2శాతంగా పేర్కొంది. దాన్ని ఇప్పుడు ఏకంగా 0.7శాతం పెంచడం విశేషం. 2025 అంచనాలను మాత్రం సవరించలేదు. భారత్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 2023 నాటి 5.6శాతం నుంచి 2024లో 4.5శాతానికి దిగొస్తుందని ఐక్యరాజ్యసమితి నివేదిక అంచనా వేసింది. దక్షిణాసియా ప్రాంతవ్యాప్తంగా ఇదే ధోరణి ఉంటుందని తెలిపింది. ద్రవ్యోల్బణం గరిష్టంగా ఇరాన్‌లో 33.6శాతం, మాల్దీవుల్లో అత్యల్పంగా 2.2శాతంగా నమోదవుతుందని అంచనా వేసింది. బంగ్లాదేశ్, భారత్‌లో ఆహార పదార్థాల ధరలు కొంత తగ్గినప్పటికీ, ఇంకా అధికాస్థాయుల్లోనే ఉన్నాయని తెలిపింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 2024లో 2.7 శాతం, 2025లో 2.8శాతం వృద్ధిరేటును నమోదు చేస్తుందని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. 2024 అంచనాలను 0.3శాతం పెంచడం విశేషం. అమెరికా సహా బ్రెజిల్, భారత్, రష్యా వంటి వర్ధమాన దేశాల్లో బలమైన వృద్ధే అంచనాలను పెంచడానికి దోహదం చేసిందని తెలిపింది. అధిక ద్రవ్యోల్బణంతో ఆఫ్రికా, లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాలు తక్కువ వృద్ధిరేటుకు పరిమితం కానున్నాయని వెల్లడించింది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలతో శుక్రవారం ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కీలక రంగాల్లో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మద్దతు ఇవ్వడంతో కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 253 పాయింట్లు పెరిగి 73,917 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 62 పాయింట్లు పెరిగి 22,466 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, ఐటిసి, టాటా స్టీల్, టైటాన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఎన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్ గ్రిడన్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్ బజాజ్ ఫిన్ సర్వ్, విప్రో, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ నష్టాల్లో ముగిసాయి. బ్యాంకు నిఫ్టీ 138.60 పాయింట్లు పెరిగి 48,115.65 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ మిడ్ క్యాప్ 100 0.88శాతం పెరిగి 51,604.90 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా షేర్ ధర శుక్రవారం ప్రారంభంలో 7శాతానికిపైగా పెరిగింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.